శ్రీరస్తు.

శ్రీసీతారామచంద్ర పరబ్రహ్మణేనమః.

వాసిష్ఠరామాయణము.

అనుష్టుగ్గ్రంథము వేదాంతవిజ్ఞానమగు

దూర్వాసుల,

సూర్యనారాయణసోమయాజులు

వారిచే సుబోధకం బగునటుల

వచనరూపంబుగ వ్రాయఁబడి

కడప మునిసిపల్ హైస్కూలు

ఛందాంధ్రోపాధ్యాయులగు

జనమంచి, బాలసరస్వతి

శేషాద్రిశర్మగారివలన

సవరింపఁబడి

గ్రంథకర్తగారి ద్వితీయపుత్రులగు

శంకరయ్యగారిచే

ఏడునూతుల ముత్తయ్యగారి

శైవసిద్ధాంతముద్రాక్షరశాలయందు, ముద్రింపఁబడినది.

1908 - సం॥ జనవరి. తిరువత్తియూరు, చెన్నపురము

రిజిష్టరు కాపీరైటు క్రయము రూ. ౨-౦-౦

విలాసము: దూర్వాసుల పార్థసారథి శర్మ

శుద్ధాశుద్ధపత్రిక.

కృష్ణప్రకరణము, మొదటిసర్గ, ౬వ పుట, ౫వ పంక్తిలో

[illegible] పాదతలము తప్పు. పాణితలము ఒప్పు.

వంశానుక్రమవర్ణన 3వ పుటలో

[illegible] కృతిసర్పణము తప్పు. కృతిసమర్పణము ఒప్పు.

విషయానుక్రమణిక.

వైరాగ్య ప్రకరణము.

మొదటిసర్గ.

ముముక్షు ప్రకరణము.

నాలవసర్గ.

ఉత్పత్తిప్రకరణము

స్థితిప్రకరణము.

పదునాల్గవసర్గ.

ఉపశమప్రకరణము.

ఇరువదితొమ్మిదవసర్గ

నిర్వాణ ప్రకరణము.

భుశుండోపాఖ్యానము.

౧. సర్వశక్తిసంయుతుండును, సర్వాధారుండును, సర్వేశ్వరుండునునగు విరాట్పురుషునియమోఘేచ్ఛవలననుత్పన్నంబు లయిన యనేకకోటిబ్రహ్మాండములనిచతుర్ముఖపరిపాలితంబగు బ్రహ్మాండమునందేకదేశమగునీమర్త్యలోకంబునందు సప్తద్వీపములయందొక్కటియు, మేరుపర్వతదక్షిణభాగంబునవొప్పుసకలసజ్జనమహితంబునగు జంబూద్వీపంబునభరతఖండమనునీఖండమలరుచున్నది. ఈఖండమునందంగవంగకళింగాంధ్రాదిదేశంబులనేకనామంబులనొప్పుచున్నవి. ఆయాదేశములకు వేఱువేఱుభాషలుకల్పింపఁబడియున్నవి. ఇట్టిదేశభాషలయందెల్ల నీయాంధ్రభాషసుందరంబనివర్ణింపఁబడుచున్నది. సంస్కృతభాషయందసదృశపాండిత్యముగలిగి కన్నడములోనగు దేశభాషలయందుఁబరిపూర్ణపాండిత్యముంగాంచియాంధ్రభోజుండనుఖ్యాతివడసి కర్ణాటకసింహాసనాధీశ్వరుండగు కృష్ణదేవరాయఁడు "దేశభాషలయందుఁదెనుఁగులెస్స" యనిచెప్పియున్నాఁడు. మాతృభాషయగుసంస్కృతమునుండివికృతినొందిన యీయాంధ్రభాష దేశభాషలయందెల్ల నత్యంతసుందరంబనియనేకభాషలతెఱంగెఱింగిన విద్వాంసులువాకొనుచున్నారు. ... ...

౨. కొంతకాలముక్రిందట నియ్యాంధ్రభాషానియమములు తాఱుమాఱైయున్నందున శబ్దానుశాసనబిరుదాంచితుండగు నన్నయభట్టారకుండాంధ్రశబ్దచింతామణియను వ్యాకరణమునువ్రాసియీభాషనుజక్కఁగసంస్కరించెను. ఈమాటనీక్రిందనుదహరింపఁబడిన వసుచరిత్రమునందలి పద్యముసిద్ధాంతముచేయుచున్నది :—

"మహిమున్వాగనుశాసనుండుసృజియింపంగుండలీంద్రుండుత
న్మహనీయస్థితిమూలమైనిలువశ్రీనాథుండుప్రోవన్మహా
మహులైసోముఁడుభాస్కరుండువెలయింపన్సొంపువాటించునీ
బహుళాంధ్రోక్తిమయప్రపంచమునఁదత్ప్రాగల్భ్యమూహించెదన్ ॥

కాలక్రమమునమఱికొన్నిసంస్కారముల నాయాకాలపుమహాకవులొనరించినట్లు పైపద్యమేచాటుచున్నది. ... ...

౩. సంస్కృతభాషనుండి నన్నయభట్టారకతిక్కన సోమయాజిశంభుదాసశ్రీనాథపోతనపెద్దనార్యాది మహాకవులితిహాసపురాణకావ్యములను నవరసభరితంబులుగనియ్యాంధ్రభాషలోనికి మార్చియున్నారు. నూతనపద్ధతినవలంబించి మూలగ్రంథంబునలేనికథను స్వేచ్ఛగాఁగల్పించి శృంగారరసపూరంబుగాఁ గావ్యమును మొదటవ్రాసినవాఁడల్ల సానిపెద్దనార్యుఁడు. ఈతనికినాంధ్రకవితాపితామహుండనుబిరుదముకలదు. ఈతనికవితాచమత్కృతినిబట్టిచూడనదిసార్థకమనియేయొప్పుకొనకతప్పదు. శృంగారరసప్రధానమనియవినీతినించుకంతయును బోధింపక యనేకవిధములనీతిని బోధించునట్టి మహాకవిసమయము మొదవినప్పుడెల్లను బద్యములనల్లిపాఠకులయుల్లములలరఁజేసియున్నాఁడు. కవితాధోరణియందీమహాకవికి సమానులులేరనిమనుచరిత్రమువలనఁ దెలియవచ్చుచున్నది. కాఁబట్టియేయాంధ్రభోజుండని ఖ్యాతిఁగాంచిమహాకవియైన కృష్ణదేవరాయనిసంస్థానమునందు సకలకవిశ్రేష్ఠుండననీతఁడుప్రఖ్యాతినొందెను. ... ...

౪. కవిపండితులలోఁగవులేమృతజీవులగుటచే నధికులనుటసుప్రసిద్ధము. సకలశాస్త్రప్రవీణులగువిద్వాంసులెందఱో గతించియున్నారు. వారినామములుచిరకాలముననే నశించిపోయినవిగదా! వందలకొలఁదిసంవత్సరములక్రిందట ; గతించినకవులనామములింతవరకు మిక్కిలిప్రసిద్ధినొంది

తరువాతికవులచే వినుతింపఁబడుచున్నవి. వంశములమాటయటుండ సంస్కృతకవుల లక్షణముగా గ్రహింపఁబడెను. కాళిదాసాదిమహాకవుల కావ్యములనాలోచింపఁ గవిపండితులు తారతమ్యము తెలియఁగలరు. ఇట్లనుటచేఁ బండితులుహీనులని నాభావముగాదు. కవిత్వముమిన్నయనియు, శాశ్వతముగనుండునని యుఁ జెప్పుటకింతదూరము వ్రాయవలసివచ్చెను.

౫. పెద్దనార్యాదులమార్గమునవలంబించి శృంగారప్రబంధములను దరువాతికవులు కొందఱు రచించియున్నారు. అందుఁగొన్ని యవినీతిని బోధించుచు సజ్జనసమాదృతములు కాకున్నవి. తారాశశాంకాదులట్టివానిలో ముఖ్యతమములుగదా?

౬. కాలముమారుచున్న కొలఁదిని గవిత్వము శైలియును మారుచుండును. ప్రాచీనకవులు పురాణేతిహాసకావ్యములను వ్రాయుచుండిరి. ఇంచుమించుగా రెండువందల సంవత్సరములనుండి కవులు వచనకావ్యములను వ్రాయఁబూనిరి. తరువాతికవులు సంస్కృతనాటకాదులను దెనుఁగుభాషలోనికి మార్చనారంభించిరి. ప్రస్తుతకాలపుకవులు నూతన నాటకములను గూడ వ్రాయుచున్నారు.

౭. గంభీరశైలిగలపురాణేతిహాసాదులను జదివి వానియందలిపారస్యమును గ్రహించుట జనులకుఁ గష్టసాధ్యమని తోఁచినప్పటినుండి కవులు తదనుగుణ్యముగ వచనరూపముగాఁ బురాణాదులను వ్రాయుట సంభవించెను. ఇట్లు వచన రూపముగాఁ బురాణాదులను హితమగు రీతిని దెనుఁగున వ్రాయుట ప్రారంభమైనకొలఁదిదినములకే కల్పితగాధలను జనులకు సులభముగఁ దెలియునట్లు కొందఱు వ్రాయనారంభించిరి. అర్థబాహుళ్యముగలిగినవరసభరితములగు పురాణాదులను జదివి దానిసారస్యమును దెలియఁజాలినంతవారు పూర్వకాలమునఁ దఱుచుగనుండిరి. కాలక్రమమునవంతగా శ్రమించి చదివి సారస్యమును గ్రహించుట జనులకుఁ గష్టముగా నెప్పుడుతోఁచెనో యప్పటినుండి వచనకావ్యములారంభములయ్యెను. అవియును రానురాను సులభశైలితో వ్రాసిన నేతప్ప జనులుచదివి యర్థమును గ్రహించుట సంభవింపనందునఁ దదనుగుణ్యముగ నిప్పటికాలపు మహాకవులు వచనరూపముగ సులభశైలితో గ్రంథములను వ్రాయుచున్నారు. అట్టివారిలోఁ జెన్నపురమునందు క్రిస్టియన్ కాలేజీయందు సంస్కృతప్రధానపండితులును, సంస్కృతాంధ్రద్రావిడ భాషాకవితాధురంధరులునగు, బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయశాస్త్రిగారును, బ్ర॥ రా॥ వీరేశలింగముపంతులుగారును ప్రధానులు. వచనరచనయందే కాక పద్యకావ్యరచనయందును వీరిపాండిత్యమసదృశము. కొందఱయినను ప్రాచీనపద్ధతినవలంబించువారుండకుందురాయని కొందఱు పురాణములనిప్పుడుకూడ నాంధ్రీకరణము గావించుచున్నారు. ప్రస్తుతకాలమునమనదేశమున నాంగ్లేయభాషప్రబలదశకువచ్చినప్పటినుండి తత్పాఠకులయందుఁ గొందఱు శాస్త్రములగుమనపూర్వగ్రంథములయందసూయగలవారలై ప్రాచీనకవులసందర్భముగానతిశయోక్త్యాద్యలంకారములను గ్రంథములయందు వ్రాసిరనుచున్నారు. పద్యముచదివినతోడనే యర్థమంతయును స్ఫురించవలయుననియు, నట్టిగ్రంథములే పఠనార్హములనియుఁగూడ నుడువుచున్నారు. వారిమతమునను సరించి వ్రాసినపుస్తకములనే శ్లాఘించుచున్నారు. ఇట్లనుటచేఁ బూర్వగ్రంథములగౌరవస్థితిలో నున్నవని నాభావముకాదు. ప్రాచీనగ్రంథములకన్న నవీనగ్రంథములే శ్లాఘాపాత్రములగుచున్నవని చెప్పుటకింతదూరము వ్రాయవలసివచ్చెను. ఐన నాంగ్లేయప్రభువులాయాపరీక్షలకుదగినట్లు ప్రాచీనగ్రంథములనుగూడఁ బఠనీయములుగా నేర్పఱచినందున నాగ్రంథములింతవరకునింకను నామైకశేషములు కాకున్నవని మనము సంతోషించవలసియున్నది.

౮. గ్రంథావలోకనము చేయుట కాలక్షేపమునకుమాత్రముకాక సకలధర్మముల నెఱుంగుట

శుమంచిమార్గమనిరెంచి ప్రాచీనులు సంస్కృతగ్రంథములఁజదివి యర్థమును గ్రహింప నేరనివారల యుపయోగమునకై దేశభాషలలోనికి మార్చిరి. ప్రాచీనగ్రంథములలో నేవివిజదివిన నేమి రామాయణ భారత భాగవతములు నీతి తెలియఁబడకపోదు. భారతభాగవతరామాయణాదు లీవిషయమునమిన్నలనిసన్నుతింగాంచుచున్నవికదా!

౯. మిక్కిలి కష్టించి పతనహేతువను జ్ఞానమార్జించినందుకు ఫలము జ్ఞానమువార్జించుటయే కదా? జన్మములలో నరజన్మము దుర్లభమని యందఱికిఁ దెలిసిన విషయమే. ఇట్టి నరజన్మము కలిగినందుకు ఫలము జ్ఞానమును లవరచుకొని ముక్తినొందుటయే గాని వేఱొకటి కాదుకదా? " జ్ఞానవిహీనస్సర్వమతేన ముక్తిం నభజతి జన్మశతేన " అనువారోక్తి జ్ఞానమే ప్రధానమని యుద్ఘోషించుచున్నది. అందుకుగా నుపనిషత్తులు మొదలగునవి నియమింపఁబడియున్నవి. జనవాని నెల్లఁ బఠించి జ్ఞానము లవరచుకొనుట జనులకు దుష్కరమని యెంచి తదర్థము నుపపాదించుచుఁ బ్రాచీనమునులు పురాణములను రచించియున్నారు. అందు జ్ఞానవాసిష్ఠము ప్రధానమైయున్నది.

ఈ వాసిష్ఠరామాయణము బృహద్యోగవాసిష్ఠాదినామములనొప్పుచున్నది. జ్ఞానవాసిష్ఠమనునది వేదాంతసారమై యతివిస్తరము గాక యున్నది.

౧౦. ఆటి జ్ఞానవాసిష్ఠమును సులభశైలితో వచనకావ్యముగ నీమహాకవి వ్రాసియున్నాఁడు. స్త్రీబాలవృద్ధులకుఁ గూడ సుబోధకము గావలయునని యెంచి యచ్చటచ్చట గ్రామ్యభాషనుగూడ నిందుపయోగించియున్నాఁడు. సర్వజనులకు సులభముగ హృదయంగమము కావలయునని వీరిభావమైన ట్లుకనుపట్టు. విశాఖపట్టణమండలమునందలి నోడవరమను గ్రామము మిక్కిలి విజన్మస్థలము. ౧ అధ్యాత్మ రామాయణము. ౨ భగవద్గీతలు ౩ వేదాంతపంచదశి. యనునవి గూడ వచనరూపముగ నీకవివరునిచే రచింపఁబడినవి. వ్రాతయందే కాక ప్రవృత్తియందును గూడ నీకవివరుండు సమంజసమార్గము నవలంబించి కాలముగడిపెను. చిన్నతనమున యక్షగానరూపమున వ్రాసియున్న గౌరీశ్వరవిలాసమునందును సాపరిణయమునందుఁ గూడఁ నవసరమును గల్పించి వేదాంతమును వెదజల్లియున్నాఁడు. కొందఱు వేదాంతులమని సంచరించుచుఁ బరధనపరనారీలోలురగుచు రాధములి క్కాలంబున బయలుదేరి పరులమవంచించుచున్నారు. స్వానుభవజ్ఞానముగలిగియుండుట వేదాంతిలక్షణము ... ...

౧౧. ఇఁక వీరి భాషాంతరీకరణప్రకారము తెలుపఁబూని వాసిష్ఠరామాయణమునందలి శ్లోకములనుదహరించి వచనభాగమును వ్రాయుచున్నాను. ... ...

శ్లో ॥ ఇతశ్చేతశ్చ సువ్యగ్రం వ్యర్థమేవాసుధావతి ।
దూరాద్దూరతరంయాతి గ్రామకౌలేయకోయథా॥
నప్రాప్నోతి క్వచిత్కించిత్ప్రాప్తైరపిమహాధనైః ।
అంతస్సంపూర్ణతాంచేతః కరండక ఇవాంబుభిః ॥ వైరాగ్యప్ర ॥ ౨ సర్గ.

" గ్రామమందున్న కుక్కమువలె నిచ్చటనుండి యచ్చటికి నచ్చటనుండి యిచ్చటికిని వ్యర్థముగ బహుదూరమును దిరుగుచున్నది. ఇట్లెంత తిరిగినను నొకచోటనైనఁ గొంచెమైనను ఫలమునొందదు. ఒక వేళ నధికమయిన ధనాదులనొందినప్పటికిని బుట్టలబుట్టరెంత నీరుపోసిననిండనట్టుల నర్థనాదులచేఁ దృప్తినొందదు. అనఁగాఁ బ్రాప్తమయినదానిని విడుచుచు నప్రాప్తమయినదానిని గోరుచుండుటచేఁ దృప్తిఁ బొందదని తాత్పర్యము. " ... ...

శ్లో ॥ వదత్వేవం మహాబాహావివృత్తకరంపదః ।

ట్టిపట్టెల్లఫలవంతమగునట్లు గాపించు నేతల్లి గాఢభక్తి ।

ఉ చెప్పినదాని పృష్టిక్షాంతయుగ నొప్ప శాసించు నే నాథ్వసాంతరీతి ।
కరుణ వెలయంగ నఘటనఘటనశక్తి । బూని శిష్టులఁ బాలించి భూరిగర్వ ।
యుతులఁ దనుజులమూర్ఖులను ఖండించి । చెలఁగు శ్రీవాణిపార్వతులలితరీతి ॥ ౬

మ॥ జనయిత్రీయంకముఁ జేరి చన్గుడుచుచుఁ జుంబించుచెత్స్వ తుండంబునన్ ।
జనకోత్తుంగభుజంగభూషణములన్ సాధించుచున్ తేఱంట్రుఁడై ।
మనసున్ భ్రాంతి మృణాళశంకఁ గొనఁగాఁ గాకోదరంబుల్ గుఱ్ఱం ।
కనగంబోత్రిది హసించుఁ జంద్రిఁ గనునవ్విఘ్నేశ్వరుం గొల్చెదన్ ॥ ౭॥

కం॥ కుమతములఁ ద్రెంచి ధర్మైక । సుమతంబులఁ బాదుకొల్పి సురుచిర మహిమన్
విమలయశుండగు దేశిక । మమశంకర శంకరుని సర్వమాన్యుఁ గొలుతున్ ॥ ౮

వ॥ అనియిట్లభీష్టదేవతాప్రార్థనంబు గావించి, జీర్ణాద్వైతమతస్థాపనాచార్యుండగు శ్రీశంకరభగవత్పాదుం గొనియాడి, భూలోకంబునకుఁ గవితాకన్యను గొనివచ్చిన వల్మీకసంభవునకుఁ గేల్మోడ్చి, వేదరాసుల విభజించి యష్టాదశపురాణేతిహాసంబులం గల్పించిన మహాముని శ్రీమద్వేదవ్యాసమునీశ్వరుం బ్రస్తుతించి, కవిశ్రేష్ఠనామంబున వెలయు వట్టి శ్రీకాళిదాసుం గీర్తించి, భవభూత్యాది మహాకవుల బహూకరించి, సకలాంధ్రభాషా ప్రపంచ నిర్మాణ వర్యున్న పార్యుం గొనియాడి, యుభయభాషాకవితావిరాజితిక్కనసోమయాజి సన్నుతించి, భగవద్భక్తాగ్రేసరు నిస్సమానసరసకవితావిలాసుఁ డగు బోతనకవీశునకు వందనంబుఁ గావించి, మృదుమధురగభీరాంధ్రకవితానాథు శ్రీనాథు సంస్తుతించి, కుకవితమోహరభాస్కరుఁ బ్రశంసించి, సుకవితాధామ సర్వజ్ఞసోము బహూకరించి, యాంధ్రకవితాపితామహాబిరుదాంచిత సముంచితసూక్తి పేశలకావ్యకరణధురీణు మశిఁ బెద్దనామాత్యసుమతిం గొనియాడి, లలితపదశ్లేషవిశేషకల్పనాచతురు రామభూషణకవివరు సన్మానించి, మఱియు నితరాంధ్రకవివరులం బేర్కొని నిరంతర పరనిందాపరాయణులు నాస్తికశిరోమణులునైన కుకవులు లోకవిధంబునఁ బ్రశంసింపఁ దగినవారగుట నట్టివారిఁ దగినవిధంబున సత్కరించి, ముముక్షుజనామోదకరంబును, సకలాజ్ఞానవిమోచనచణంబును నగు యోగవాసిష్ఠరామాయణంబును సకలజనులకుసులభంబుగఁ దెలియఁగలందులకు వచనరూపంబున నాంధ్రీకరించి శ్రీరామచంద్రున కంకితంబు సేయఁ బూనితిసింక మద్వంశానుక్రమంబెట్టిదనిన ॥ ౯॥

చ॥ సులలితసాధుమార్గ్యముఁ శోభిత చోడవరంబు నాఁగని ।

స్తులమహీమోహన్నకిందనరి ఘోణీసిరిగి క్రీనహించుపత్తవం।
బలరు తెనుంగు దేశమునసంనుపిద్వ్భజులంచు డెన్గరా।
డులనురుకీర్తిఁ గాంచిసుపటుకృతి పాఠమునం బ్రసిద్ధులై। ౧౦॥

తే॥ వారిలోపల దూర్వాస, వంశవార్ధి
శీతకిరణోపమానులై, శ్రీపతిపద,
పంకజాసక్తవిమలహృ, ద్భ్రమరులునయి।
కొండఅల శిరిశ్రీవత్స, గోత్రులగుదు॥ ౧౧॥

వ॥ వారిలోన॥ ౧౨॥

సీ॥ ఇంద్రియనిగ్రహంబే సదావ్రతముగఁ బరమునతోల్యక్తియే ప్రతిభగాఁగ,
నలరాముశస్వాంద్రుఁడై జగన్నాథచయనపండితుండు దీనావనైక।
నిరతుండు వేదాంత నిత్యగోష్ఠిరతుండ తనికిఁ బుత్త్రిండు యజనయాజ।
నాధ్యయనాధ్యాపకాదిషట్కర్మనిరతుఁడు సూనృతవాక్యరతుఁడునగుచు।
గీ॥ సూర్యనారాయణాఖ్యుండు శుభచరిత్రుఁ। డతనికలరెను బత్నియై హరిచరిత।
విమలగుణమణిహారశోభినియునంగఁ। బ్రతిభఁ గాంచిన కామాంబ భవ్యచరిత॥ ౧౩

వ॥ వారితనూజులయందు॥ ౧౪।

కం॥ ఘనమతి వేంకటరామా। య శాస్త్రి శ్రీ యార్యమహిమానల రేధఁ త్రిణ।
వినయముఖసుగుణమణిశో। భినిలక్ష్మ దేవిత పరఁబ్రియభామినిగాఁ॥ ౧౫॥

సీ॥ ఆదంపతులకున గాత్రిన్మజుండను యజుర్వేదపాఠకుఁ డశ్రీవిభుపదంబు।
జాయత్తచిత్తాళినఖిలవిద్వన్మాన్య సుందరరామాఖ్యసూరిశిష్య।
తముఁడనద్వైతమతప్రబోధనలసన్మానసుండనై ద్యముక్మవిదుఁడ।
శ్రీరామకృతిగాఁగఁజేసితివాసిష్ఠ రామాయణంబునాంధ్రమునవచన।
సరణి మెఱయంగసుమతులు సంస్తుతింప। సులభశైలినిదగశిశువులకునైనఁ।
దెలియఁగలదంచుఁ బూన్కిమైలలితభంగి। సూర్యనారాయణాహ్వయసోమయాజి। ౧౬

కృతిసమర్పణము.

కం॥ ఓంకారరూపునకుదుర। హంకారమహామహీరుహచ్ఛేదనికిధను।
ష్టంకారవిజితరిపునకుఁ। బంకజభవముఖ్యవినుతపదకంజునకున్॥ ౧॥

కం॥ ధరణిసుతాముఖసారస। హరిదశ్వునకఖిలకుమతహారణసకుదయా।
కరునకు సత్యశుభస్ఫుర। చరితునకును యాచకాళిసురనగమునకున్॥ ౨॥

కం॥ మునిజనమానసపంకజ । ఘనవనరవికిం జనుభావిజితఘనఘనునకున్ ।
జనబృందశరణ్యునకును । వనధిగభీరునకు సర్వపర్ణ్యగుణునకున్ ॥ 3 ॥

కం॥ ఖండనరిపుజనదోస్సల । ఖండనచణచండబాణకలితమహితకో ।
దండవిరాజద్భుజుదో । ర్దండునకును దీనమనుజతతిపాలునకున్ ॥ ౪ ॥

కం॥ యజ్ఞస్వరూపునకు । యజ్ఞానావనదమహితతనుధరణునకున్ ।
యజ్ఞాంతకవినుతునకున్ । యజ్ఞేశునకఖిలపాపహరనామునకున్ ॥ ౫ ॥

కం॥ శుద్ధజ్ఞానవిలాసున । కుద్ధత ప్రగర్వహారునకును వారిధిసం ।
రుద్ధునకనిరుద్ధలస । త్సద్ధితదరునకును దీనపరహృదయునకున్ ॥ ౬ ॥

కం॥ అంచితసద్గుణునకుని । శ్చంచలకమలావిలాససదనునకురసో ।
దంచితవాక్చతురునకు । న్యంచితసన్మార్గనిరతహార్దాత్మునకున్ ॥ ౭ ॥

కం॥ చింతితఫలదాతృనకుని । రంతరసంతోషమతికిలక్ష్మణహృదయో ।
దంతానుసారునకుశ్రీ । కాంతానాయకునకమలకార్యరతునకున్ ॥ ౮ ॥

కం॥ హనుమత్సేవితునకును । ర్జవమార్గవిభేగునకును జయలక్ష్మినా ।
తనభూషితునకు ఖేదిత । ఘనసుగ్రీవాగ్రజన్మకాయాస్త్రునకున్ ॥ ౯

కం॥ దరహాసజితశారద । హరిణాంకునకధికదీప్తిహారిగరుణా ।
శరధికిదాశరథికిభూ । వరమకుటవిరాజమానపదనఖరునకున్ ॥ ౧౦ ॥

కం॥ భద్రాద్రికమానసునకును । విద్రావితదానవాధిపీనునకునుసం ।
భద్రప్రదునకులయిత । క్షుద్రునకాన్మాయవీదిత శుభమహిమునకున్ ॥ ౧౧ ॥

కం॥ ధీరునకనుపమ్యుధదో । స్సారునకు సురేశకంఠసహాయునకును ।
ర్వారునకఖిలాండలస । ద్వీరునకు రాఘవపూజ్యవిమలపదునకున్ ॥ ౧౨ ॥

కం॥ దానవనిర్మూలనకును । మానవనియతప్రవృత్తిమార్గగతునకున్ ।
జ్ఞానవనదహనసమునకు । మానినివినుతకులోకమండలపతికిన్ ॥ ౧౩ ॥

కం॥ వరునకు సంతతకృపగా । దరునకుమహితప్రతాపధరునకు రిపుభీ ।
కరునకు భక్తాపన్నుల । హరునకు వినమింత మహేంద్రహారధారునకున్ ॥ ౧౪

కం॥ శ్రీరామచంద్రునకును । స్మేరాస్యునకమరసంఘసేవ్యునకుమహా ।
దారునకుభూమితనయా । దారునకు సమస్తతిరతత్త్వజ్ఞునకున్ ॥ ౧౫

వ॥ సమర్పితంబు సేసిన్నా యొనర్పంబూనిన యోగవాసిష్ఠరామాయణం
బునకుఁ గథాక్రమం బెట్టిదనిన॥



శుభమస్తు.   అవిఘ్నమస్తు.

శ్రీ భ్రోమముకుందకేశ్వరాయ నమః

———:o:———

శ్రీమద్వాసిష్ఠ రామాయణము.

———:o:———

కథా ప్రారంభము.

ఈలోకంబున సకలభువనైక కారణుండును, భగవంతుండును, సచ్చిదానంద మయుండును నగు శ్రీమదాదిపురుషుండు, సత్త్వరజస్తమోగుణస్వరూపిణియగు స్వకీయమాయ నవలంబించి, స్వమూర్తి భేదంబులును, రాజసంబులుననగు చతుర్ముఖ ప్రముఖావతారంబులచే విచిత్రింబగు భూతభౌతిక ప్రపంచంబునుజ్జీవింపం జేసి, దానియోగక్షేమంబులకొఱకు, సకలలోకపుణ్యపుంజ స్వరూపంబులగు మత్స్యకూర్మాది సాత్వికావతార భేదంబులందాల్చి, యందుజగత్త్రియ పవిత్రింబులగు గొన్నియవతారంబుల, నాయా కార్యంబులుగావించి కాంతంబులైన యనంతరంబున, రావణాదిరాక్షసులచే విక్షోభితంబులగు జగంబుల నభిరక్షించుటకై, యాభగవంతుఁడు, సకలకళ్యాణగుణాభిరాముండగు శ్రీరాముండను నామంబున నుద్భవించె. ఆశ్రీరామచంద్రుఁడు, స్వాంశముగా, నిరవద్యనిఖిల విద్యారహస్యంబులం దెలిసియుండినను, లోకోపదేశంబుకొఱకు గురుకులవాసంబొనరించి, గురుముఖంబువలన నఖిలవిద్యల నభ్యసించి, సత్వరంబుగా విరక్తుండై, నివృత్తిమార్గంబునుజెంది ప్రవృత్తిమార్గంబునంగా, ఫలాపేక్షచేఁ గర్మలయందుఁ బ్రవర్తింపుచున్న, మహామోహమయంబగు సంసారసాగరంబున మునిఁగి మునిఁగి శోకింపుచున్న లోకంబు నవలోకించి పరమదయాళుండగుటచే నాలోకంబు నుద్ధరింపఁగరుణించి, స్వముఖగురుముఖంబులవలనఁ బ్రశ్నోత్తరంబులుగా మోక్షమార్గంబు నుపదేశించె. ఆ ట్టిదీనింగవికులగురుండగు వాల్మీకిమునివరుఁడు, లోకానుగ్రహార్థంబై, సత్కావ్యంబుగా రచియించె.

అదివసిష్ఠముని శ్రేష్ఠుండు శ్రీరామచంద్రున కుపదేశించుటవలన వాసిష్ఠ రామాయణంబనంబడు. ఇం దు వైరాగ్య ప్రకరణంబనియు, ముముక్షుప్రకరణంబనియు, నుత్పత్తిప్రకరణంబనియు, స్థితిప్రకరణం బనియు, నుపశమప్రకరణంబనియు, నిర్వాణప్రకరణంబనియు, నాఱుప్రకరణంబులుగలవు. తత్క్రమం బెట్లనిన ముందుగా దృష్టశ్రుతంబులైన సకలభోగంబులయందును, దోషంబులుదోఁచుటచే వైరాగ్యం బును, బిమ్మట మోక్షమందిచ్ఛగల్గుటయుఁదదనంతరంబున నధికారియగుచుఁ దత్త్వముం దెలుసుకొన ని చ్ఛగలవానికి జగదుత్పత్తి స్థిత్యుపశమంబులచేఁ దత్త్వజ్ఞానోపదేశంబును, దానివలన నిర్వాణంబును గల్గుచుండుటచే నీక్రమంబునఁ జెప్పఁబడియె. ఈగ్రంథకర్తయగు వాల్మీకి మహాముని తానుచేయం బూనిన గ్రంథంబవిఘ్నంబుగఁ బరిసమాప్తింబొందుటకును, గురుశిష్య పారంపర్యోపదేశంబుగా నభివృ ద్ధింబొందుటకును, శిష్టాచారప్రాప్తంబగు నిష్టదేవతా ప్రణామ లక్షణంబైన మంగళం బాచరించుచు న్నాఁడు.

—:o వాల్మీకికృతేష్టదేవతాప్రణామము. o:—

శ్లో॥ దివి భూమౌ తథాకాశే బహిరంతశ్చ మే విభుః।
యో విభాత్యవభాసాత్మా। తస్మై సర్వాత్మనే నమః॥

చక్షురాద్యుపాధిరహితమైనట్టియు, నాద్యంతములు లేనిజ్ఞానమే దేవుఁ డని చెప్పఁ బడునట్లుగాజ్ఞా న స్వరూపుఁ డైనపరమాత్ముఁ డనెడిదేవుఁ డునాలోననుండి సకలశరీరేంద్రియాదులం బ్రకాశింపఁ జే యుచునాదేహము, నామనస్సు, నాబుద్ధి, యిత్యాదిప్రతీతివలననీదేహేంద్రియమనోబుద్ధ్యాదులకం టె వేరుగానుండి నేనను చైతన్యాత్మకంబుగా స్వయముగానే ప్రకాశించుచున్నట్టు స్వర్గలోకంబున ను, భూలోకంబునను, అంతరిక్షలోకంబునను, నిఖిలలోకంబులలోపల వెలుపలనంతటను వెలితిలేకుం డఁ బరిపూర్ణుం డైయుండి యీలోకంబులం బ్రకాశింపఁ జేయుచుఁ దనకుఁ దానే స్వయముగాఁ బ్రకా శించుచు నుండెనో, చూడఁబడెడి దృశ్యస్వరూపంబునను, చూచెడి దృక్స్వరూపంబునను, సక లజగత్స్వరూపుఁ డైనట్టియు, సకలమును బ్రకాశింపఁ జేయుచున్న సూర్యచంద్రాదులనుగూడఁ బ్ర కాశింపఁ జేయుచున్నట్టియు, నాకుఁబ్రభువైనట్టియు, సచ్చిదానంద స్వరూపుఁ డైన యాపరమాత్ముఁ డనెడి యిష్టదేవతనుగుఱించి నమస్కరించెదను.

—:o మోక్షశాస్త్రాధికారి నిరూపణము. o:—

ఇందుగపిక్క చిక్కనిబురద కుపయోగించనట్లు, బంధమోక్షముల తెరువెఱుంగని కేవలమూ ర్ఖునకే మోక్షశాస్త్రం బుపయోగించనందునను, సిద్ధమైనపిండి తిరుగ నూరవక్కరలేనట్టు శుద్ధతత్త్వ జ్ఞానికి మోక్షశాస్త్రాపేక్ష లేనందునను, కేవలాజ్ఞానికిని, జ్ఞానికి నీమోక్షశాస్త్రమునం దధికారములే దు. నేనుబద్ధుఁడనైతి నింకముక్తుఁడ నెట్లయ్యెదనని తీవ్రమైనమోక్షేచ్ఛ యెవనికిఁ గల్గుచున్నదో వా నికిమాత్రమే యీమోక్షశాస్త్రమునం దధికారముకలదని నిశ్చయించి వాల్మీకిమహాముని యీమోక్షశా స్త్రము నారంభించుచున్నాఁడు.

—:o భరద్వాజమునిప్రశ్న o:—

ఒకానొకప్పు డేకాంత స్థలమందుఁ గూర్చున్నట్టియు, సకలార్థములను గరతలామలకముగాఁ జూచుచున్నట్టియు, గురువైన వాల్మీకి మహామునికి భరద్వాజమహాముని వినయమున సాష్టాంగదండప్రణామంబు లాచరించి, దోసిలియొగ్గి భగవంతుండవును, సకలోదీర్ణగుణవంతుండవును, శిష్యమనఃకుముదపూర్ణసోముండవునగు నోగురుస్వామీ! సకలసద్గుణధాముండగు శ్రీరామభద్రుండు సుఖదుఃఖపరంపరల కాధారంబగు నీసంసారంబున నేరీతిగా సంచరించెనో, యావృత్తాంతంబంతయు విన వేడుక పొడముచున్నది. కావునఁ గరుణించి యానతీయవలయునని ప్రార్థింపఁగా నతనికి వాల్మీకిముని యిట్లనియె.

—:o వాల్మీకిమహాముని యుపదేశించుట. o:—

సాధువైన యోవత్సా! భరద్వాజా! నీవీసాధుప్రశ్నను జేయుటచే భాగ్యుఁడవైతివి. పవిత్రమైన యేశ్రీరామ చారిత్రంబును వినినమాత్రముననే నీవజ్ఞానమల్లము నతిదూరంబుగా విడువఁగలవో యట్టిశ్రీరామచరిత్రమును నీకుపదేశించుచున్నాను. సావధానంబుగా నాకర్ణింపుము. ఓవత్సా! నీలవర్ణంబాకాశంబున లేశమైనను లేనప్పటికి నిజముగానున్నట్టుగాఁ జూపట్టునట్లు జగత్సంబంధమైన భ్రమయును భ్రాంతిగా లేనిదైనను మాయచేఁ గల్పింపంబడి యతిదృఢంబుగా బ్రకాశించుచున్నది. కావున నీజగద్భ్రమను తిరుగ స్మరణకు రాకుండ నుండునట్లు మఱచిపోవుటయే బహుమంచిదని తలంచెదను. ఎట్లనిన సంకల్పంబువలననే యిజ్జగంబు గల్గుచున్నది. కావున సుషుప్తియందువలె నాసంకల్పంబు నాశమొందు నపుడీజగంబును నాశమందుచున్నది. అట్టిసంకల్పంబునకుమనంబే మూలంబుగాన నామనంబును భేదించి సుఖంబుగా నుండుము. అనఁగా మనస్సంకల్పంబున కభావంబుచేఁ దజ్జన్యజగంబునకు నభావంబు సిద్ధంబగుటవలన దృశ్యసంబంధరహితంబగు నాత్మయే నీవుగా భావించుచు సుఖముగా నుండుమని తాత్పర్యము. ఓయీ! ప్రతిక్షణంబును, జూడఁబడుచున్న యిజ్జగంబును, మఱచుట యెట్లంటివేని వినుము. ఓభరద్వాజా! నిర్మలరవితేజా! ఉపాదానకారణమైన సువర్ణముకంటె దానికార్యమైన కటకకుండలాదికము వేరుగానట్టుగా, నాత్మవలన నాకాశము బుట్టినదన్న శ్రుతిచేఁ జెప్పఁబడినరీతిగాఁ జూచెడి దృక్స్వరూపమయిన పరమాత్మవలనఁ జూడఁబడెడి దృశ్యస్వరూపమైన యాకాశాది ప్రపంచము పుట్టినందున నాపరమాత్మకంటె నీప్రపంచము వేరుగాదు. అట్లుగాక భేదమే నిజమైననో సువర్ణమునకును దానివలనఁ బుట్టిన వస్తువులకును భేదమే యుండవలెను. అట్లున్న యెడల సువర్ణముయొక్క తూనికె పరిమాణము, వస్తువులతోఁ గూడ ద్విగుణమగుచున్నందున, సువర్ణకారునకు, మిక్కిలి యుపకారమగునను నీ మొదలైన యుక్తులచే భేదవాదమును బరిహరించి నామరూపములచే ననేకవిధంబులుగా నున్న కటకకుండలాది వస్తువులన్నియు సువర్ణమయములేగాని దానికంటె వేరుగానట్లు నామరూపమాత్రముచే, బహుభేదంబుగాఁ దోఁచబడుచున్న యాదృశ్యప్రపంచమునందంతట నాత్మయున్నందున, నీప్రపంచంబంతయుఁ నాత్మమయమేగాని, యాత్మకంటె వేరుగాదన్న జ్ఞానముచే, నెప్పుడెప్పుడీ ప్రపంచము మనస్సుచేఁ దలఁచబడుచున్నదో, అప్పుడప్పుడీ ప్రపంచమునందంతట వ్యాపించియున్న పరమాత్మనే దలంచుచు, నీదృశ్యంబును దలంపక మనస్సు

కేడపక్షణంబున, దృశ్యమనేకశంకు లేశమైననుండకుండఁ బ్రతిక్షణము తుడిచివేయుచుంటివేని దృశ్యమెంతమాత్రము స్ఫురణకురాకుండ, దృక్స్వరూపమైన పరమాత్మయే స్మరింపఁబడుచుండును. అందువలననప్పుడే, సర్వోత్కృష్టమైన మోక్షసుఖముసిద్ధించుచున్నది. ఇదియే జీవన్ముక్తియనఁబడుచున్నది. కావున, నిట్టుగాకున్న ముక్తియేగలుగదు. ఇట్టిదృశ్యమునుమఱచిపోక, ఖేదకరమైనభేదజ్ఞానముతోఁగూడిన శాస్త్రములనెడి గోతులలోఁబొరలుచు మాటిమాటికినీదృశ్యమునే స్మరించుచు, నిత్యసిద్ధమైయున్నట్టి నిరుపాధికజ్ఞానస్వరూపమైన పరమాత్మయే నేనన్నభావనలేని యజ్ఞానులకుఁ గోటిబ్రహ్మకల్పములకైనను మోక్షసుఖముగలుగ నేరదు. ఓయీ! దృశ్యమును మఱచుటచే, మోక్షమెట్లుగలుగుచున్నదంటివేనివినుము. మాటిమాటికనతిప్రీతిచేఁ దలంచుటయే వాసనయనంబడుచున్నది. కావున సకలమైనదేహవాసనలును శాస్త్రవాసనలును, లోకవాసనలును, క్షీణించుపర్యంతను, దృశ్యమునుమఱచుట సంభవింపదు. కావున, నిశ్శేషంబుగావాసనలనువిడుచుటయే, దృశ్యమును మఱచుట. ఇదియేమోక్షము. ఇదియేలయక్రమంబు. ఓయీ! వాసనలు, శుద్ధంబులనియు, మలినంబులనియు, రెండువిధములుగానుండును. అందుమలినవాసనలు తిరుగాజన్మంబునకుఁ గారణమగుచున్నది. శుద్ధవాసనలు తిరుగాజన్మమునొందించక మోక్షమునొందించుచున్నది. ఇంకవాసనాలక్షణమును జెప్పుచున్నాము.

—:O వాసనాలక్షణము O:

ఒకానొకవస్తువునెల్లప్పుడు సత్యాసక్తిచేభావించుటవలన బూర్వోత్తరములాలోచింపకుండ దానినిస్వీకరించఁదలంచుటయే వాసనయనఁబడుచున్నది. అందుమలినవాసనయెట్టిదనఁగా, తానుపరమాత్మస్వరూపుఁడని తెలియకపోవడమేయజ్ఞానము. దేహమేతానన్నయభిమానమెయహంకారము. ఇట్టియజ్ఞానాహంకారములతో దృఢంబుగాఁగూడియున్న వాసనయే మలినవాసనయనఁబడుచున్నది. ఇదిమరలజన్మమొందించుటకుఁగారణమగుచున్నది. ఇంకశుద్ధవాసనయెట్టిదనఁగా దానింజెప్పెదవినుము.

—:O శుద్ధవాసనాలక్షణము O:—

ఈసకలజగంబులును బరమాత్మస్వరూపంబులనియు నట్టిపరమాత్మయేతాననియు, నిరంతరాత్మతాదాత్మ్యభావనవలన, దేహాదిప్రపంచమంతయుఁబరమాత్మమయంబుగాఁదలంచుటచే, నధికముగోరక శరీరపోషణకుమాత్రముపయోగించునట్టుగాఁ బదార్థమునుగోరుటయే, శుద్ధవాసనయనఁబడుచున్నది. ఇట్టిశుద్ధవాసన, జ్ఞానమయంబగుటవలన వేచినగింజమొలవనట్లుగా జ్ఞానాగ్నిచేదహించఁబడినందున తిరుగాజన్మంబునొందింపఁజాలదు. కావుననీలోకంబుననిట్టిశుద్ధవాసనగలవారలెవరో యామహాత్ములే జన్మాంతరమనెడియనర్థమునుబొందనివారును, ఆమహనీయులే తెలియఁబడిన పరమాత్మతత్త్వముగలవారును, జీవన్ముక్తులనఁగుదురు.

—:O శ్రీరామవృత్తాంతము O:—

ఓభరద్వాజా! మహాత్ముఁడైనశ్రీరామచంద్రుండు, జీవన్ముక్తిపదంబునొందియే వ్యవహరించెను కావున నావృత్తాంతంబంతయు నీకుజరామరణాదులు లేకుండుటకై, యభివర్ణించెద నాకర్ణింపుము.

ణియా! యొక వైపునబహువిధచాపల్యంబగుబాల్యంబును, మఱియొక వైపునకళాభిలాషలనెడి దోషంబులకు శరణ్యమగుఁదారుణ్యంబును, సమీపమునసకలభూమండలాధిపత్యసంపత్సమృద్ధిచే మహాప్రభావుండగుఁదండ్రియు, నిట్లు సకలసౌఖ్యంబులకును, సమగ్రమైనసాధనసామగ్రియుండఁగా, నాశ్రీరామచంద్రునకు, వైరాగ్యయోగ్యతయెట్లనియు, నత్యంతమునధికారియగునారఘుశ్రేష్ఠునకు వసిష్ఠమహామునియుపదేశించుటయెట్లనియు, నాశ్రీరామచంద్రుఁడు జీవన్ముక్తిపదమునొందుటయెట్లనియుడిగెదవేనివినుము. ఆశ్రీరామచంద్రుఁడు సకలవిద్యావిశారదుఁడగుటచే నిత్యానిత్యవస్తువివేకంబును, తీర్థయాత్రావ్యగణ్యపుణ్యపుంజవశంబునఁబవిత్రచిత్తుఁడగుటచే నశేషభోగంబులయందును విశేషదోషదర్శనంబువలనవైరాగ్యంబును వసిష్ఠాదిమునిశ్రేష్ఠులకుశ్రూషాతిశయంబువలన శమాదిషట్కసంపత్తియు, ముముక్షుత్వమనఁగామోక్షమందిచ్ఛయుఁగల్గుటవలన నిట్టిసాధనచతుష్టయసంపన్నుఁడగుటచే నధికారియగు నాశ్రీరామచంద్రుఁడు గురూపదేశంబువలనను, దనప్రజ్ఞాబలంబువలనను, జీవన్ముక్తిపదంబునొందుటకేమియబ్బురము? కావున నామహాత్ముఁడుజీవన్ముక్తుఁడైనక్రమంబు నీకుఁగ్రమంబుగాఁజెప్పెదసావధానంబుగానవధరింపుము. రాజీవపత్త్రనేత్రుఁడగునద్దశరథపుత్త్రుఁడు గురువులవలనసకలవిద్యలనభ్యసించి పాఠశాలవిడిచి స్వకీయాంతఃపురంబుఁబ్రవేశించి విద్యాభ్యాసవశంబునఁగల్గుశ్రమనుశమమునొందించుటకుస్వేచ్ఛావిహారంబులవలనఁ గొన్నిదినంబులువెళ్లించి, యంతబాల్యంబతిక్రమించినపిమ్మటఁ బవిత్రములగుఁదీర్థయాత్రలను, బుణ్యంబులగుమన్యాశ్రమాదులను సేవించుటకువేడుకబొడమఁగా నాశ్రీరామచంద్రుఁడు తనతండ్రిసమీపంబునకరిగి రాజహంసపద్మంబులవ్వాలె నఖరంబులనెడికేసరంబులచేభాసురంబులగుఁ బిత్రుపదసారసంబులవ్వేగముగా స్వకీయకరసరోజంబులవలనసంగ్రహించి ఫాలభాగంబునందునిల్పిమిక్కిలిభక్తిచేమ్రొక్కి మృదుమధురవాక్యంబుల నోరఘువంశాబ్ధిచంద్రా! దయాసాంద్రా! పుణ్యంబులగునరణ్యంబులను, సమర్థితపురుషార్థంబులగు సకలతీర్థదివ్యక్షేత్రంబులనుఁజూడవేడుక నామనంబునఁబొడమెనుగాననోతండ్రీ! యీభూమండలంబున నిన్నుఁబ్రార్థించినయర్థిజనులెల్ల సఫలమనోరథులయినవారలేగాని వ్యర్థమనోరథులయినవారలెవ్వరునులేరు. కావుననీప్రథమప్రార్థన సఫలమగునటులనానతీయవలయునని ప్రార్థింపఁగా నద్దశరథమహారాజు, తనకయిష్టమైననుప్రథమప్రార్థన గావునఁ దనగురువయినవసిష్ఠమహామునియనుమతి నంగీకరించి, ముదమునబంపఁగా నాశ్రీరామభద్రుఁడు తమ్ములతోఁగూడశుభముహూర్తంబునఁ దనయంతఃపురమునుండి బయలువెడలి ప్రియమైనకోసలదేశంబు మొదలుకొని స్నానసంధ్యాజపధ్యానదానాదులాచరించుచుఁగ్రమంబుగాఁ బుణ్యారణ్యతీర్థనద్యాశ్రమదేవతాయతనాద్రిసముద్రంబులఁజూచుచు, నమరకిన్నరవిద్యాధరసిద్ధసాధ్యాప్సరోమనుష్యాదులచే జేగీయ్యమానుఁడగుచు, మహీమండలంబంతయుసంచరించి యీశ్వరుఁడు సకలదిగ్భాగంబులయందునవిహరించి శివలోకముఁబ్రవేశించుచందంబునఁదిరిగిఁదనపురంబుఁబ్రవేశించి పురస్త్రీలులాజలును, బురుషులుపుష్పాంజలులనుజల్లుచుండఁగా జయంతుఁడుస్వర్గంబునువలె స్వగృహంబుఁబ్రవేశించి, యిందిరామందిరంబగు నిజమందిరంబునసానందించుచు, నానాకారంబులగునచ్చటచ్చటిదేశాచారంబులువర్ణింపుచు సుఖంబుగానుండె. మఱియుఁబ్రతిదినంబును స్నానసంధ్యాదికృత్యంబులఁసల్పి సభామధ్యంబునసింద్రుఁడువలెభాసిల్లు తనతండ్రికినమస్కరించి తత్సన్నిధ్యంబునవసిష్ఠాదిమునిశ్రేష్ఠులవలన జ్ఞానగర్భంబులగుకథలనాకర్ణించుచు నామమాత్రంబు
[illegible]

వరాహమహిషాదిసదనంబగు వనంబునకేగి, మృగయావినోదంబుసల్పి మరలగృహంబునకేతెంచి మజ్జనభోజనాదులుగావించి పితృబంధుజ్ఞాతిసఖులంగూడి సుఖంబుగానిద్రించుచు నిర్విఘ్నంబుగా రాజాలకుసమ్మతంబగు నీతిశాస్త్రయుక్తవ్యవహారంబుచే మనోహరంబునుసజ్జనమనంబులకు వెన్నెలవలెశీతలంబును, సుధారసపేశలంబును నైయొప్పారు వ్యాపారంబుచే దినంబులుగడుపుచునుండె. అయ్యవసరంబునఁబదియాఱువత్సరంబులవయస్సుగల యాశ్రీరామచంద్రుండు శరత్కాలనదీచందంబునఁబ్రతిదినంబును గృశత్వంబునొందుచుండెను.

—:o వైరాగ్యవర్ణనము o:—

విశాలనేత్రంబులుగలముఖపద్మంబు తుమ్మెదలతోఁగూడిన తెల్లదమ్మివలెవెల్లనగుచుండె. మరియతఁడు నాగానుధుండుపద్మాసనంబుగాఁగూర్చుండి, తొడపైమోచేతినునిచి చెంపదలంబును జెక్కిటఁజేర్చియత్యంతచింతాపరవశుండై యేపనియును జేయక నెవరుపిలిచినంబలుకక ప్రతినిమిషంబునుగృశించుచునత్యంతముఖిన్నమానసుండై చిత్రలిఖితప్రతిమరీతిగనుండి మాటిమాటికిభృత్యులు ప్రార్థింపఁగాఁగొంతసేపటికిదంతధావనాదిదివసకృత్యంబులఁసలుపుచు ముఖవికాసాదిరహితుండై యుండఁగా నద్దశరథుండాగాంచితొడలపైఁగూర్చుండఁబెట్టుకొని యోపుత్త్రకా! నీకెందుకింతవిచారంబనిమాటిమాటికినతిప్రేమతోనడుగుచున్నను నాకెంతమాత్రమువిచారములేదనిమాత్రముబలికి మఱియేమియుఁబలుకక యూరకుండెను. ఈరీతిఁగొంతకాలముజరిగినపిమ్మట

—:o విశ్వామిత్రాగమనము o:—

విశ్వామిత్రమహాముని దశరథమహారాజునుజూడ వేడుకచేరఁగా నద్దశరథుండామునీంద్రునెదుర్కొని బహుభక్తియుక్తుండై సాష్టాంగదండప్రణామంబులాచరించి యనర్ఘ్యరత్నాకీర్ణంబగుస్వర్ణసింహాసనంబునంగూర్చుండఁజేసి యర్ఘ్యపాద్యాదిపూజలొసర్చి మరలసాష్టాంగనమస్కారంబులుగావించి కృతాంజలియగుచు నతిసంతుష్టమానసుండైయిట్లనివినుతించె. ఓమునీశ్వరా! తలఁచుకొనుటమీరిచ్చటికివచ్చినందున కోరకయేయుదయించిన సూర్యునిచేముకుళించిన పద్మంబులుగలపద్మాకరంబువలె సంసృతిబంధంబుచే ముకుళితహృత్పద్ముండనగునేను మీచేననుగ్రహింపఁబడితిని. అనఁగా మహాత్ములదర్శనమువలన స్వరూపప్రకాశముగలుగుటచే సంసారబంధముశిథిలమగుచున్నదన్నట్లు మీదర్శనమువలననుబద్మాకరంబువలె బంధమోక్షలక్షణమైన వికాసనుబొందితినని తాత్పర్యము. అట్లుస్వరూపప్రకాశముగలుగుటచే స్వరూపసుఖమున్ను ప్రాప్తమయినది. ఎట్లనినన్నో మునీంద్రచంద్రమా! నీదర్శనమువలన నైననే బ్రహ్మానందసుఖముగలదో అదిఆద్యంతములుగలవైషయికసుఖముకన్న నితరమైనదగుటచే నవాధికమైనదో మరియును సుషుప్తిసుఖంబనాదియైనప్పటికిని నందఱకుసులభమైన యీసుషుప్తిసుఖముకన్న నన్యమైనదగుటచే దుర్లభమైనదో మరియునీసమాధిసుఖమందఱకు దుర్లభమయినప్పటికిని బహువిఘ్నంబులుగలయాసమాధిసుఖముకన్న నన్యమైనదగుటచేనిరపాయమైనదో, అట్టిసర్వజగదానందకరమైన బ్రహ్మానందరూపసుఖమునీదర్శనమువలన నిప్పుడునాచేఁబొందఁబడినది. మఱియును దేవతలకమృతమబ్బినట్లును, శుష్కతటాకములకధికవర్షముకలిగినట్లును, జాత్యంధునకత్యంతనిర్మలదృష్టిగల్గినట్లును, మీరాక నాకట్లుసంతుష్టికరమైనది. అనఁగా నమృతపానముజేసినదేవతలవలె జరామరణరాహిత్యంబును, జల

పూరితములైనతటాకంబులవలెం బరిపూర్ణత్వంబును, నిర్మలవృష్టిగలగ్రుడ్డివానివలె సకలదిక్ప్రకాశత్వంబు
నునీరాకవలనం గ్రమంబుగాం బొందితినని తాత్పర్యము. మరియు నాకాశగమనంబువలనను మృతిం బొందిన
వాండు తిరుగ జీవించుటవలన నెట్టిసంతుష్టి గల్గునో నీరాకవలన నట్టిసంతుష్టిం బొందితిని. కావున నీద
ర్శనము శుభాగమము. మఱియు గంగాస్నానంబువలనవలె నీదర్శనంబువలనం గల్గినప్రీతి నాహృదయమును బవిత్ర
మైనదానింగాం జేయుచున్నది. మఱియు నీరాకవలన నేయేయిచ్ఛలు లేనివాండనై నిర్భయుండనై రాగ
ద్వేషరహితుండనై నిరామయుండనై యుంటిని గాని యిది యద్భుతము గాదు. ఓమునీంద్రచంద్రా! యే
యిచ్ఛలును లేనట్టియు, నిర్భయుండవైనట్టియు, రాగద్వేషరహితుండవైనట్టియు, నిరామయుండవునై
న నీవు నాదగ్గరకు రావడమే దిగలదో యది మిక్కిలి యద్భుతంబుగా నున్నది. కావున నిఖిలభువనమిత్ర!
యోగాధిపుత్రా! పరమధార్మికుండవును గురుండవును నయిన నీవు నాకత్యంతాప్తుండవైతివి. కావున నీక
న్నమిత్రులింక లేరు. కాంబట్టి నీవు కోరినయర్థంబు నొసంగుచున్నాండను. నీకిష్టమైన కార్యమెయ్యది
యో? ఇప్పుడు నేనేమి సేయవలయునో? అది తప్పక నిప్పుడే చేయుచున్నాండను, కావున నానతీయవ
లయును. ఓమహనీయా! నీవు నాకత్యంతము పూజ్యుండవు గావున నావలనం జేయంబడవలసిన కార్య
మిప్పుడు నాచేం జేయంబడినదిగా నేనిశ్చయింపుమని దశరథమహారాజు పలుకంగా, విశ్వామిత్రుండత్యం
తసంతుష్టాంతరంగుండగుచు నిట్లనుచుం బలుక నారంభించెను. ఓరాజశ్రేష్ఠా! యీవాక్యము మహా
వంశంబునం బుట్టినట్టియు, మహాచక్రవర్తివియు, వసిష్ఠమునివశవర్తివియు నైననీకే తగును. పురుషర్షభ!
నేను సిద్ధికొఱకవశ్యము జేయందగిన యజ్ఞము నెప్పుడెప్పుడారంభించుచున్నానో భయంకరులయిన రాక్ష
సులప్పుడప్పుడు విఘ్నము గావించుచున్నారు. కావున శరణార్థినై వచ్చిన నన్ను రక్షింపందగుదువు. ఏ
ట్లంటివేని శ్రీమంతుండును, మదించినవ్యాఘ్రంబుతో సరియైన పరాక్రమవంతుండును, దేవేంద్రునితో
సమానమైనవీర్యవంతుండును, దుష్టరాక్షసులనెల్ల నివారింపందగిన శౌర్యవంతుండును, సత్యపరాక్రమాది
గుణగరిష్ఠుండును, శూరవరిష్ఠుండును, గాకపక్షధరుండును నీజ్యేష్ఠకుమారుండును నగు శ్రీరామచంద్రు
ని నాకొసంగవలయును. ఆరామభద్రుండు నాచే సంరక్షింపంబడినవాండై యారాక్షసులనుక్కడంప
సమర్థుండగుచున్నాండు. కావున నిస్సంశయంబుగా నొసంగుము. మహాత్ములకు జగత్త్రయంబునందు నీ
యందగనిది లేదు. కావున నీవు పుత్రవాత్సల్యత నొందందగదు, నీపుత్రునిచే నారాక్షసులు విహతులై
నట్లుగా నే నిశ్చయింపుము. నేను ప్రతిజ్ఞ సేయుచున్నాను. కావున నీ యర్థమందు సంశయింపకుము.
ఓమహారాజా! మావంటి భూతభవిష్యద్వర్తమానజ్ఞులైన ప్రాజ్ఞులు సందిగ్ధార్థములయందుం బ్రవర్తింపరు.
రాజీవాక్షుండైన శ్రీరామచంద్రుని మహాత్మునిగా నే నెఱుంగుదును, మహాత్ముండగు వసిష్ఠమహామునియు
నెఱుంగును, మఱియుం ద్రికాలజ్ఞులైనవారలందఱు నెఱుంగుదురు. కావున నాయజ్ఞసంరక్షణవలననైన
ధర్మంబును, నాయనుగ్రహమువలన నీకును, నీకులంబునకును మహత్త్వంబును దుష్టరాక్షసవధవలననైన
కీర్తిని బొందవలెనన్న కోర్కె నీమనంబున నుండెనేని నాయజ్ఞప్రతి[illegible] నీకుమారుని [illegible] నొసంగందగుదువు.
అవిధర్మాత్ముండైన విశ్వామిత్రుండు ధర్మార్థసహితంబైనవాక్యంబు నిట్లు పల్కి యూరకుండంగా వ[illegible]
[illegible] వాక్యంబులాలించి [illegible] మునిశ్రేష్ఠుండైయుండి, [illegible]

మాన్యునితో బహుదైన్యంబుగాఁబల్కనారంభించెను. ఓమహాత్మా! రాజీవపత్త్రనేత్రుఁడైన యాశ్రీరామభద్రుఁడు కొంచెము తక్కువగఁబదియాఱు సంవత్సరంబులవయస్సుగలవాఁడు, కావున భయంకరులైనయాదుష్టరాక్షసులతో యుద్ధముసేయఁజాలఁడు. కావున నోదయాపూర్ణమానసా! పూర్ణమైనయీయక్షౌహిణీసేనతోఁగూడవచ్చి నేనారక్కసులతో మిక్కుటముగా యుద్ధము చేయుచున్నాను. మఱియు బాలుఁడగు నీశ్రీరాముఁడంతఃపురమునఁదక్కఁ దక్కిన యుద్ధభూమినెన్నఁడునుజూడనందున శత్రుసేనల బలాబలములు దెలియఁగఁజాలఁడు. ఇదియునుంగాక నాకఱువదివేలవత్సరంబులకు బహుకష్టముచేఁ బుత్త్రకామేష్టివలన నీనలువురుపుత్త్రులు నుద్భవించిరి. అందుఁ బుండరీకనయనుఁడగు నీశ్రీరాముఁడు ముఖ్యుఁడు. కావున నితనినెడబాసి తక్కినవముఖ్యులునొక్కనిముసంబయినను నిలువఁజాలరు. ఓమహాత్మా! యింకొకరహస్యమును విన్నవించుచున్నాను. ఇప్పుడు శ్రీరాముఁడు తప్పక మీచేఁదీసుకొనివెళ్లబడినట్లయితే యితని యెడబాసియున్న నన్ను నిప్పుడే మృతినొందినవానిగా నిశ్చయింపుము. ఇదియునుంగాక యారావణాసురుఁడే మీయజ్ఞంబునకు విఘ్నము సేయుచున్నట్లయితే యుద్ధమందాదురాత్మునియెదుట నిప్పుడు మేమెవ్వరము నిలువఁజాలము. ఎందువల్లనంటేని సృష్ట్యాదికాలములలో నొక్కొక్క కాలంబున నీభూతంబులయుండీశ్వరవిభూతులు కొన్ని బహువీర్యవంతంబులయి వృద్ధిఁబొందుచున్నవి. మఱియొక కాలంబునఁగొన్ని క్షీణించుచున్నవి. కావున నీసమయంబున రావణాదిరాక్షసులాయీశ్వరునిసంహారవిభూతులై యున్నవి. కావున వానియెదుట నిప్పుడు మేము నిలువఁజాలక పోవడము కాలనియతిగా నెఱుఁగుము. ఇప్పుడు దుర్జనులకు వృద్ధికాలమును, సుజనులకు క్షీణకాలమును గావున నోమునివరా! నేను రఘువంశోత్పన్నుఁడనైన ననఁగా రఘువంశపురాజులు సకలశత్రువులను జయించువారని తాత్పర్యము. ఇప్పుడు వార్ధకగ్రస్తుఁడనగుటచే వానియెదుట నిలువఁజాలను. అని ప్రేమయుక్తోక్తులనద్దశరథమహారాజు బలుకఁగా నవ్విశ్వామిత్రుఁడు కోపకంపితగాత్రుఁడై యిట్లనియె. ఓదశరథమహీపాలకా! నీవు నే జెప్పినపనిని దప్పకుండఁ జేసెదనని ప్రతిజ్ఞ సేసియు సమర్థుఁడవునయి పరాక్రమసింహుఁడవునయి యాప్రతిజ్ఞను భంగము నొందింపఁదలఁచి మృగత్వముఁబొందగోరితివి. కావున నాకోరిక చెల్లించుటకు సమర్థుఁడవైతివేని నేనువచ్చినట్టుగా పోయెద. నీవు ప్రతిజ్ఞాహీనుఁడవై బంధువులతోఁగూడి సుఖంబుగానుండుమని పలికియామునివర్యుఁడనివార్యకోపుఁడగుచుండఁగా భూమికంపించుచుండెను. దేవతలతిభీతినొందుచుండిరి. ఇంతటనతిధైర్యవంతుఁడును, ధీమంతుఁడును మునిశ్రేష్ఠుండునగు వసిష్ఠమునివరిష్ఠుఁడు జగన్మిత్రుఁడగు విశ్వామిత్రుఁడు విశ్వామిత్రుండై క్రోధాయత్తచిత్తుఁడగుటంగాంచి యోమహారాజా! నీవిక్ష్వాకువంశంబునఁ బుట్టియు దశదిక్కులయందును నిరర్గళమైన రథమార్గంబుగల్గియుండియు నీవు బల్కినమాట నీవే నిలుపకున్న నిఁక నెవరు నిలుపఁగలరు. నీచేఁ బాలింపఁబడుచున్న సకలజనులును మర్యాదదప్పకయుండఁగా నీవు మరియాదదప్పుటయొప్పుగాదు. ఇదియునుంగాక యగ్నివలన నమృతము రక్షింపఁబడుచున్నట్లుగా నీమునీంద్రునిచే రక్షింపఁబడుచున్న యాశ్రీరామచంద్రుఁడస్త్రశస్త్రంబుల నెఱుఁగకున్న నామహాత్ముని యుద్ధమునందారక్కసులు నిక్కంబుగా సహింపఁజాలరు. కావున నీవు సంశయింపవలదు. అని వసిష్ఠమహాముని బల్కుచుండఁగా శ్రీదశరథమహారాజు శ్రీరాముభృత్యులంగాంచి శ్రీరామచంద్రుఁ డెట్లుండెననియు నేమిసేయుచుండెనని యడుగఁగా వారుభృత్యులుబల్కుచున్నారు. ఓరాజేంద్రా! శ్రీరామచంద్రుఁడు తీర్థయాత్రలమండివచ్చినది మొదలుకొని చింతాక్రాంతచిత్తుఁడై బహుభంగుల నేమము పాలించుచుండఁగా స్నానసంధ్యాది కృత్యములొకప్పుడు సల్పుచు నొకప్పుడు సల్పకయే యున్నాఁడు. మఱియు వాఁడిముఖకాంతిగలవాఁడై సంపదలచే నేమి కార్యము? గృహములచే నేమి కార్యము? సకలేచ్ఛలచేత నేమి కార్యము?

ఈసకలంబునుసత్యంబనిబల్కియున్నారు. ఎల్లప్పుడునన్న పానాచ్ఛాదనాదులకొల్లక యతీశ్వరధర్మంబుననుసరించుచు లేశమైననభిమానమునొందరు. రాజధర్మంబులుగోరరు. సుఖదుఃఖంబులయెడలప్రియాప్రియంబులనొందరు. నిరాయాసకరంబగుజీవన్ముక్తిపదంబునొందించునట్టి చేష్టచే వ్యర్థంబుగానాయువుగతమాయెనని మధురమైనమాత్మధ్వనిచే మాటిమాటికినిబల్కుచు సకలాపదలకునుస్థానమైన ధనమునేలకో యిదవనితనమనంబును తానేబోధించుకొనుచు నఖిలధనంబులయాచకులకిచ్చివేయుచున్నారు. కావున నోనరాధిపా! ఇట్టిచిత్తవృత్తిగల యాశ్రీరామచంద్రునకిష్టమెద్దియో, అయిష్టమెద్దియో యేమియునెఱుంగనిమేమేమిసేయగలము. కావుననో దేవా! యీవిషయంబున నీవేగతియగుదువు. ఓమహాత్ముఁడా శ్రీరామచంద్రుని ప్రాకృతవ్యవహారంబునందుప్రవేశింపఁజేయఁగలఁడో యిట్టిజ్ఞానమహిమచేనుదారచిత్తుండైన యామహాత్ముఁడీభూతలంబున నెవ్వండుగలఁడో మేమెఱుంగమని శ్రీరామభృత్యులుపలుక విశ్వామిత్రమహాముని వినియిట్లనియె. అట్లయిననోభృత్యులారా! మహాప్రాజ్ఞుఁడైనయారామభద్రుని మంచిమాటలచేనాశ్వాసింపుచు మృగంబులుమృగంబునువలె శీఘ్రంబుగానిచ్చటికిఁదోడ్కొనిరావలయు. శ్రీరామచంద్రుని మోహంబునాపదలవలననైనదియు, ననురాగంబువలననైనదియునుగాదు. కావున నీమోహంబాత్మానాత్మవివేకంబువలనను, వైరాగ్యంబువలనను, నుద్భవించినజ్ఞానంబుచేఁబోఁగొట్టఁబడెనేని యారామచంద్రుండుత్తమమైన జీవన్ముక్తిపదంబునమేమువలె విశ్రాంతినొందఁగలఁడు. మఱియునీసకలంబునాత్మస్వరూపంబనియు, నట్టియాత్మయేతాననియు నిట్లునిరంతరాత్మతాదాత్మ్యభావనచేఁ బరిపూర్ణమైనమనస్సుగలవాఁడైయనిశము నట్టిమనసుచే స్వకీయరాజ్యపరిపాలనాది ప్రాకృతవ్యవహారంబునఖండంబుగాఁ జేయఁగలండని విశ్వామిత్రుండుపల్కుచుండఁగా పద్మపత్త్రవిశాలనేత్రుండగు నద్దశరథపుత్రుండు తనతండ్రికినమస్కరించుటకాసభకరుదెంచినందుగాఁదండ్రికిని దిమ్మటముని శ్రేష్ఠులగు విశ్వామిత్రవసిష్ఠులకును, దరువాతసకలమునులకును, బ్రాహ్మణులకును, భిత్యసమాబంధువులకును, బ్రాహ్మణేతరవిద్యాగురువులకును నమస్కరించి రాజసమూహంబుచేఁజేయఁబడిన ప్రణామంబులనువారివారితారతమ్యంబులననుసరించి, దృష్టివలనను గొంచెమాగావంచఁబడిన శిరస్సువలనను వాక్కులవలననుగ్రహించి తనతొడలపైనిగూర్చుండుమనితండ్రివల్కఁగానమ్మునిసమ్ముఖంబున నున్నతంబుగాఁగూర్చుండఁగూడదని తొడపైఁగూర్చుండకతనభృత్యులచేనుమపఁబడిన యాస్తరణముపైఁగూర్చుండియుండఁగా నద్దశరథుండుగాంచియో తండ్రీ! నీవువివేకవంతుఁడవయియుండియు, దుష్టమైనమనోవ్యథచేఁబ్రాప్తమైన దుఃఖంబులనుపశమింపంజేయుటకును, సకలమంగళంబులనుబొందుటకును, బాత్రమైననీమనంబును వెఱ్ఱివాఁడువలె స్వల్పబుద్ధిచేనిట్లుశోకమునొందింపకుము. మఱియువృద్ధబ్రాహ్మణులచేతను, గురువులచేతను, బల్కఁబడినరీతిననుసరించిసంచరించుచున్న టియు, మోహంబుననుసరించినట్టియు,నీవంటివానిచేఁబుణ్యపదముబొందఁబడుచున్నది. ఎంతవరకుమోహంబునకవకాశంబియ్యఁబడదో, అంతవరకునాపదలుదూరంబుగాఁదొలఁగిపోవుచున్నవి. శిథిలంబులునగుచున్నవి. అట్లుగాక మోహంబునకవకాశమియ్యఁబడునేని సకలాపదలును దుర్నివారంబులగుచున్నవి. అనిదశరథమహారాజుపల్కఁగా వసిష్ఠమహాముని శ్రీరామచంద్రునకిట్లనియె. మహాబాహుండవైనయోరాజపుత్త్రా! భేదింపశక్యముగానట్టియు, దుఃఖకరంబులైనకర్మారంభములుగల్గినట్టియు, భోగేచ్ఛలనెడుశత్రువులు నీచేజయింపఁబడినందున నీవుమహాశూరుండవైతివి. కావున నష్టంబునదగినట్టియు, విస్తారమైనతరంగములుగల్గినట్టియు, జడులచేనాప్పుచున్నట్టియు, నీమోహమను నాడిసముద్రంబులో నష్టనివలె నెందుకుమునుగుచున్నావు. అనినవిశ్వామిత్రమహాముని

రపల్కఁగా శ్రీరామచంద్రునితో విశ్వామిత్రుండిట్లనియె. ఓమహాత్మా! నీమనోవ్యథ లెందువిష యమైనవియో? యేమియో? ఎంతటివియో? ఏమికారణమువలననో? ఎలుకలుగృహమునుకొరికిచే సినట్టు నీమనంబునఁగొరుచున్న విధమేమో చెప్పవలయును. నీకిష్టమైన దదో తెలియఁజెప్పితి వేని దుష్ట మైనమనోవ్యథలు తిరుగనిన్ను బాధింపకుండనుండునట్టుగా నీవభీష్టమును బొందఁగలవని విశ్వామిత్రుం డుపల్కఁగా శ్రీరామచంద్రుండు తత్కాలోచితములయినట్టియు, విస్తారమైనయర్థముగర్భమందుగల్గి నట్టియు, విశ్వామిత్రునివాక్యంబులువిని వర్షాకాలమేఘముగర్జించుచుండఁగా ఫలించుటకుఁబుష్పిం చుచున్న యిష్టకార్యసిద్ధిగల నెమలివలె తనమనంబుననున్న ఖేదంబునువిడిచిపెట్టెనని భరద్వాజముని తో వాల్మీకిమహామునియిట్లనియె.

ఇదిశ్రీధూర్వాసాన్వయపారసమిత్ర శ్రీవేంకటనారాయణశాస్త్రిపుత్ర తత్సదృశశ్రీసుందర రామశాస్త్రిభ్రాత్ర సూర్యనారాయణసోమయాజినామధేయవిరచితంబగు సంసారతరణివితరణమ ను వాల్మీకీయవాసిష్ఠరామాయణవచనకావ్యంబునం గలవైరాగ్యప్రకరణంబున మొదటిసర్గము సంపూర్ణము. శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

—:ం శ్రీరామచంద్రుండు వైరాగ్యంబును బ్రకటించుట ం:—

ద్వితీయసర్గారంభము.

శ్రీవాల్మీకిముని పల్కుచున్నాఁడు. ఓభరద్వాజా! భానుసమతేజా! శ్రీరామచంద్రుఁడా విశ్వా మిత్రమహామునివలన నిట్లడుగంబడి నిట్టూరుపునిగుడించి మందరంబువలెసారము చేసుందరంబగు పరిపూ ర్ణార్థముగల మృదుమధురవాక్యమును బల్కనారంభించెను. ఓమునివర్యా! మహనీయసద్గుణైశ్వర్యా! సత్పురుషవాక్యంబు నెవ్వండును నతిక్రమింపజాలఁడు. కావున నేనజ్ఞుఁడనైనను నీచేనడుగంబడినవన్ని యును యథాక్రమంబుగ విన్నవించుచున్నాను. కరుణాపూర్ణమానసుండవై యాకర్ణింపుము. ఈనేను స్వకీయమైనపితృగేహంబునం బుట్టి క్రమంబుగా వృద్ధిఁబొందిసకలవిద్యలనభ్యసించి సుఖంబుగానుండి పిమ్మట సదాచారక్రమంబుగానిఖిలకార్యంబులు సల్పుచుఁ దీర్థయాత్రలకొఱకు చతుస్సముద్రపర్యం తంబగు భూమండలంబంతయుఁ దిరిగి మరలస్వగృహంబునకరుదెంచునంతలో జననమరణప్రవాహ రూపమైన యీసంసారంబునందాసక్తినిఁబోఁగొట్టుచు నిట్టివిచారము మదియందుదయించె. ఎట్లనినను మహాత్మా! ఏయీసంసారస్థితిగలదో దీనియందు సుఖమున్నదన్నమాటమాత్రమేగాని యేమిసుఖమున్న దో చిత్తగింపుము. సకలజనులును బుట్టుటగిట్టుటకేకదా! అగిట్టుటయు మరలఁబుట్టుటకేకదా! ఇట్టిచ రాచరప్రపంచముయొక్క జననమరణాదివ్యాపారములతోఁ గూడినట్టియు, సకలలోకాధిపతులయొ క్కయు, రాజ్యభోగాద్యైశ్వర్యములకు స్థానములైన, సకలపదార్థంబులు నాపదలకాస్పదంబులును, పాపంబులకుఁ బ్రాపకంబులు, నస్థిరంబులునుగదా! మఱియు నఖిలభావంబులును నూదుటావలెనొక దానితోనొకటికలియకుండనుండినను, మనస్సుచేఁగల్పింపంబడినట్టియు, నావియనెడియభిమానరూప మైనమమత్వభావనచేతమాత్రముకలిపియున్నవి. కావున నట్టికూటమియు వాస్తవంబుగాదు. మఱియు నేనెవఁడను? ఈశరీరంబెట్లుగావచ్చినది? రాజ్యంబుచేతఁ బుభోగంబులచేతను, నాకేమికార్యంబని యి ట్లువిమర్శింపఁగా నాత్మకన్న వేరుగాఁగనిపించుచున్న దృశ్యమంతయునసత్యమేయగుచున్నది. కావు న నెవరికిని విచారంబువలనబంధము లేదు. మోక్షము లేదు. ఓబ్రహ్మనిష్ఠ! దారిఁబోయెడివానికి నెం

దమావులయందుఁగల్గినజలభ్రాంతి విమర్శచేశాంతింపునపుడా యెండమావులయందుస్థలేనట్టుగానిట్లు విమర్శించుటచే సకలపదార్థంబులయందును నాకస్పృహయబుట్టినందున నీదుఃఖమెట్లుశాంతించునని చింతచేసెనెప్పుడును దొఱ్ఱలోనున్న గాఢాగ్ని చేయుఁడినవృక్షమువలెఁ బరితపింపఁబడుచున్నాను. మఱియుదుఃఖమయసంసారమనెడి పాషాణంబుచేదట్టమైనహృదయముకలవాఁడనైనప్పటికిని, సంసారంబునసంచరించుచున్న వారలదుఃఖముఁజూచికన్నీళ్లొలుకుచుండరోదనము జేయదగియుండియును, మంగళాచారసంపత్తిగలవాఁడయినను వీఁడువ్యర్థంబుగాని ట్లేందుకేడ్చుచున్నాఁడని జనులందఱునునిందించెదరన్న భీతిచేరోదనముమాత్రము చేయకయున్నాను.

మఱియునీసంసారంబునధనంబు, నాయువు, నహంకారంబు, నాశయు, శరీరంబును, బాల్యయౌవనంబులును, స్త్రీలును-ముదిమియుఁగాలంబునివిముఖ్యంబులు. వీనిలోధనంబుచేసాంసారికసకలకార్యసిద్ధియుఁగల్గుచున్నది. కావున ముందుగాధనవిచారంబును ధనముండఁగాబహుకాలముభోగించుటకుఁజిరకాలాయుర్దాయమునందిచ్చగల్గుచున్నది. కావునపిమ్మటనాయుర్విచారంబును, ధనాయువులుండఁగా నేనుకర్తను, భోక్తననెడిదురహంకారంబును, ఈశరీరము నేననెడిదురభిమానముండఁగా సకలభోగంబులననుభవించుదుమనెడిదురాశయుఁబిదప నాయాభోగంబులననుభవించుటకుఁదగినశరీరంబును, బిమ్మటఁదదీయంబగుబాల్యంబును, యౌవనంబును, యౌవనంబుచే, భోగింపందగినసకలభోగసముదాయరూపమైనస్త్రీయును, బిమ్మటభోగింపంజాలనదియుభోగంబులయందైనదురాశతోఁగూడునదియునగుముదిమియు, ననంతరంబున సకలోత్పత్తిస్థితిసంహారకారణంబగు కాలంబునునీక్రమంబుగానివియన్నియునుండఁగా నన్నిటికిని మూలమైనధనముయొక్క స్వరూపమునువిన్నవించెద నాకర్ణింపుము.

—:o ధనస్వరూపము. o:—

ఓమునిశార్దూలమా! ఆర్జించుటయందును, రక్షించుటయందును, వృద్ధిఁబొందించుటయందును, వ్యయమందును, గల్గెడిదుఃఖసంచయమునకు, మంచిస్థానమైనట్టియుఁ జిత్రమైనకళత్రములనుసంపాదించునట్టియు, ఘోరంబులగునాపదలనెడి కుటుంబవంతులకునికిపట్టైనధనంబులు, నాకెంతమాత్రంబునుసంతోషసాధనంబులుగావు. ఓమునీశ్వరా! సారమైతోఁచుసంసారంబునగొప్పదిగానున్నట్టియుభిక్కిలి దృఢముగానున్న యీసంపదయు, మఱిమఱిమోహకరంబగుచున్నది. కానిసుఖకరంబుగాదు. ఇదినిశ్చయము. మఱియుగుణవంతునిబొందవలసినదనియు, గుణహీనునిబొందఁగూడదనియు, నిట్టివివేకములేనందున మూఢురాలైనట్టియు, సాధారణముగాఁబొందశక్యముగానట్టియు, నీరాజ్యలక్ష్మిరాజ్యమునకుఁబ్రధానమైనరాజుయొక్క ప్రకృతిశబ్దముసామాన్యమైనరాజ్యాంగములనఁగా మంత్రిసుహృత్కోశరాష్ట్రదుర్గబలంబులను బొందినట్లు గుణాగుణములువిచారింపకనే పార్శ్వమందున్నవానినేఁబొందుచున్నది. అనఁగారాజునకును రాజ్యాంగములకును బ్రకృతియన్న పేరున్నందుననట్టిప్రకృతిశబ్దముత్తముఁడయినరాజుమసాధారణమైనరాజ్యాంగములను బొందినట్టుగారాజ్యలక్ష్మియుగుణవంతులను, గుణహీనులనుగూడఁబొందుచున్నదనితాత్పర్యము. అందువలననే యీలక్ష్మిశ్రీమన్నిక్షిప్తవ్యాపారములలోదేనివలననైనను విస్తారముగావృద్ధిఁబొందుచున్నది. ఓమహాత్మా! యేలక్ష్మివిస్తారమువలన సర్వవిషయకన్ననధికమయినరాగద్వేషాదిదోషములుగల లక్ష్మిమదాంధునకు విషదోషముచేవ్యాప్తమయినజిహ్వాగలవా

నికి పాలుచేడైనట్టుగానేపాలవలెమధురంబగు నాప్తవాక్యమున్న, విషమువలెనయిష్టమగుచున్నదో అట్టిలక్ష్మి కొంట్టుగా వేళాసంగుచున్నది. మఱియు జనుఁడు వాయుసమూహంబుచేమంచువలెశిరి చేఁగఠినచిత్తుఁడుగాకుండ నెంతవఱకుండునో అంతవఱకును జల్లనిమందవాయువువలె స్వజనమందును బరజనమందును, జల్లనైనమృదుస్వభావముగలవాఁడగుచున్నాఁడు. మఱియు నేజనులుప్రాజ్ఞులును, సరసులును, శూరులును, కృతజ్ఞులును, మృదుస్వభావముగలవారలునగుచున్నారో యాజనులందఱును ధూళిచేమణులువలె సిరిచేఁగఠినులుగాఁ జేయఁబడుచున్నారు. కావున సిరిగలవాఁడై జననిందనొందని వాఁడును, శూరుఁడై ప్రజ్ఞలువలుకనివాఁడును, ప్రభువైయుండియుఁను సమబుద్ధిగలవాఁడు నీమూర్వురుపురుషులును, దుర్లభులగుచున్నారు. మఱియునత్యంతమనోహరమైనట్టియు, సకలజనులచిత్తవృత్తులనాకర్షించునట్టియు, లోభిజనులకుసాధ్యమైనట్టియు, క్షణమాత్రములోనశించునట్టిసిరి యీలక్షణంబులన్నియుఁగలిగినట్టియు, సర్పములచేఁజుట్టుకొనఁబడి పాడునూతిలోఁబుట్టినపుష్పలతతీరున నే మిక్కిలి కష్టసాధ్యమగుచున్నదని తెల్పి శ్రీరామచంద్రుఁడాయుస్స్వరూపమును దెల్పుచున్నాఁడు.

—:o ఆయుస్స్వరూపము. o:—

ఓమునివర్యా! మహనీయతపశ్చర్యా! ఇఁక నాయుస్స్వరూపమునుజిత్తగింపుము. ఆయువుచలించుచున్న రావియాకుచివరనున్న జలబిందువువలె క్షణభంగురమైనది. వెఱ్ఱివానివలెనసమయంబు నవిడిచిపెట్టుచున్నది. మఱియు భోగంబులనెడిసర్పంబులయొక్క సంపర్కంబుచేశిథిలమైన మనస్సు గలిగినట్టియు, అనఁగానింద్రియములతోఁగూడి విషయంబులయందు సంచరించుచున్నమనస్సుజ్ఞానియొక్కప్రజ్ఞనువాయువునాశమువలె హరించుచున్నదనుగీతోక్తప్రకారముగా విషయసంబంధంబు వలననైనప్రజ్ఞాహానియేమనస్సుకుశిథిలత్వంబనితాత్పర్యము. దేహేంద్రియమనోబుద్ధ్యాదులకన్న నాత్మ వేరుగానున్నదన్నదృఢజ్ఞానములేనట్టియు, నసఁగా దేహేంద్రియాదులతోఁగూడియుండినను వానిధర్మంబులైనయవృత్తజనదుఃఖాములనొందక సత్యజ్ఞానానందస్వరూపుఁడైయున్న పరమాత్మయే తానన్న దృఢనిశ్చయములేనివారనితాత్పర్యము. అట్టిమనుష్యులకాయువాయాసకరముగాని సుఖకరముగాదు. ఓమునీంద్రా! దేహేంద్రియాదులయందు నేనన్న యభిమానమునువిడిచి పరిమితాకారముఁగా నపరిమితముగానుతటనుస్ఫురించుచున్నజ్ఞానమయాకారముగలపరిపూర్ణమైనపరమాత్మయే నేనన్న యభిమానముగలమేమస్థిరమైనదేహమనెడి మేఘమందుమెరుపువలె క్షణభంగురమగువాయువునందెంతమాత్రమునాసక్తిగలవారముగాము. ఓమహాత్మా! వాయువునైనంబట్టవచ్చును. ఆకాశమునైననఱకవచ్చును. తరంగంబులనైనంగ్రుచ్చవచ్చును. కానిదుష్టంబగువాయువునందాసక్తియుంచఁదగదు. మఱియుబహునాత్మమైనశరత్కాలమేఘంబువలెను, తైలరహితంబైనదీపంబువలెను, అతిచంచలమైనతరంగమువలెను, ఆయువునుబోయినదిగానేతలంచెదను. మఱియుమూఢత్వంబువలనదేహమేతానన్న నిశ్చయముగలవాఁడగుటచే దేహములకన్నఁబరమైనపరమాత్మయందు సుఖముగావిశ్రాంతినొందనిమనస్సుగలపురుషుఁడు మోక్షసాధనరహితమైన దీర్ఘాయువును వేఁడడము స్వనాశకరమైనగర్భమునువలెదుఃఖమునొందకోరుచున్నాఁడు. అనఁగా వేఁడడమునకుగర్భమేయంతముగావున దుఃఖకరమనితాత్పర్యము. మఱియొట్టియాయువుమంచిదనివినుము. ఏయాయువుచేఁబొందఁదగినపరమాత్మతత్త్వంబును బొందుచున్నారో, దేనిచేతదిరుగజన్మమొఖమునొందకుండ సంచరించుచున్నారో, యెందియుత్కృష్టమైనపర

మానందంబునకుస్థానమగుచున్నదో, అదియేయోగ్యంబగునాయువనిచెప్పఁబడుచున్నది. వృక్షంబులును, మృగపక్షులును, జీవించుచున్నవి. కాని యెవనిజీవనంబుతత్త్వవిచారంబుచేజీవనంబునుజరుపుచున్నదో అట్టినిరంతరాత్మతత్త్వవిచారపరమైనజీవనంబేసఫలమైనది. ఓమునీశ్వరా! యేమనుజులుతిరిగజన్మంబునొందనట్టుగామోక్షోపాయమును సంపాదించుచున్నారో వారలేసాధుజీవులును, జగంబువంబుట్టినవారలును. తక్కినవారలనమాటిమాటికిని భారమునువహించుటచేదుఃఖించుచున్న కఠినమైనగర్దభంబులవంటివారలేగదా. ఓమునిసత్తమా! శాస్త్రార్థసారము తెలియనియవివేకునకు శాస్త్రము చిత్తక్షోభమునకుమాత్రమే హేతువగుటచేభారమగుచున్నది. రాగద్వేషాదిదోషములచే దూషితమైనచిత్తముగలవానికి నధ్యాత్మశాస్త్రజ్ఞానమాదోషంబులను బోగొట్టఁజాలనిదైనట్టులైన బహుభారమగుచున్నది. అనఁగా రాగికిజ్ఞానమే భారమనితాత్పర్యము. మఱియు జ్ఞానశాస్త్రములయొక్క శ్రవణమననదిధ్యాసనములకు మనస్సంబంధమైనరాగద్వేషాదులునశించుటయేఫలంబు గావుననట్టిఫలములేనట్టులైనశ్రవణాదులకుసాధనమైనమనంబే భారమగుచున్నది. ఇట్లుపరమాత్మతానన్న జ్ఞానములేక దేహమేతానన్న జ్ఞానముగలవానికి దేహమేభారమగుచున్నది. ఓమహాత్మా! సౌందర్యమును, చిరకాలజీవిత్వంబును, సంకల్పవికల్పకాత్మకంబగుమనంబును, నిశ్చయాత్మికయగుబుద్ధియు, దేహమేతానన్న యభిమానముగలయహంకారంబును, కీర్తియు, మొదలైనయీసర్వంబును భారవాహకునకుమోయనలవిగానిబలువుపలెస్వస్వరూపజ్ఞానములేనందున దేహమేతానన్న విపరీతబుద్ధిగలవానికి దుఃఖకరమేయగుచున్నది. మఱియు యౌవనంబనెడిసౌందర్యమునకుఁగారణంబగునాయువుచేశరీరము దుర్జనుని సజ్జనుఁడువలెఁగొద్దిదినంబులలో నేయొతేఁగియుండియుననాదరముచే విడువంబడుచున్నది. మఱియు లోకమందు దేనికన్న సారహీనమైనవస్తువులేదో, అట్టినిస్సారమైనవస్తువువంటిదియు, నెల్లప్పుడును స్థిరత్వంబుచేతను, సుఖంబుచేతను, విడువఁబడినట్టిదియు (దప్పకమృతిఁబొందునట్టిదియునగునాయువుకన్న గుణహీనమైనవస్తువుమఱిలేదని నిశ్చయింపవలయును.

—:o అహంకారస్వరూపము o:—

ఓమహాత్మా! ఇంకనహంకారస్వరూపమునుచిత్తగింపుము. స్వస్వరూపమైనపరమాత్మయేతానని తెలుసుకోనందునవ్యర్థంబుగాఁబుట్టి యట్టిమోహంబువలననేవ్యర్థంబుగా వృద్ధిఁబొందుచున్నమిథ్యాభూతాహంకారమనెడిశత్రువుచే నేనుమిక్కిలిభయపెట్టఁబడుచున్నాను. ఎందువలననఁగా నేనే కర్తను, నేనేభోక్తననెడియభిమానమే సకలసంసారదుఃఖంబులకును మూలంబగుటవలన నట్టియహంకారవశమున నేసకలాపదలును దుఃఖకరములైనమనోవ్యథలును, సకలేచ్ఛలును, బుట్టిబాధించుచున్నవి. కావుననట్టియహంకారమునకన్న పరమైనశత్రువుమఱిలేదు. ఓమునివరా! చిరకాలమునుండివిరోధియైనయీపరమాహంకారంబుతోఁగూడి యన్నపానాదులనేయనుభవింపలేని నేను భోగంబులనెట్లనుభవింపగలను. ఓయీవిధింపఁబడిననిత్యనైమిత్తికకర్మంబులెట్లుమానెదవనినమున్న జ్ఞానదశయందేయేయహంకారంబుతోఁగూడియేయేకర్మంబులాచరించితినో, యిపుడాయహంకారంబును దన్మూలంబులైనయాయాకర్మంబులునసత్యంబులగుటవలన మోక్షసాధనంబులుగావనియు, నహంకారంబుచేవిడువంబడినదియేసత్యమనియు, మోక్షసాధనంబనియు, నిశ్చయించుకొనియు, మరలనహంకారయుక్తమైన ప్రవృత్తిమార్గమునెట్లనుసరింతును? ఓయీ నీకుసామ్రాజ్యభోగము సిద్ధమైయుండఁగా భోగేచ్ఛ లేకపోవుటయెట్టిదని యోమునిసత్తమా! చిత్తగింపుము. భోగములయందలి యాసక్తి

నహంకారయుక్తమైనది గావున నెంతవరకు నహంకారమను మేఘము దట్టముగా నుంటున్నదో అంతః కరణము భోగేచ్ఛయను విషపుష్పమంజరి వికాసము నొందుచున్నది. ఓయీ యహంకారము లేనందున భోగేచ్ఛయు లేకున్న లేనిదుఃఖంబున కేమి కారణంబని యంటివేని ఓ పరమకారుణికోత్తమా! నిరహంకారుండనైనప్పటికిని విశ్రాంతిపదమును నెఱుంగవిమూఢతచే దుఃఖింపుచున్న నాకు నేదియు పదేశింపఁదగినదో దానినుపదేశించియీదుఃఖంబునుండి గట్టెక్కింపవలయును. అట్లుపదేశింపఁదగినదేదనినో మునివర్యా! సాధుపరిచర్యా! సకలాపదలకును స్థానమైనట్టియు, ననిత్యమైనట్టియు, నంతరస్థమైనట్టియు, సత్త్వగుణంబుచే విడువంబడినట్టియు, నన్నిటియందును దుఃఖకరంబగు నీ యహంకారము దేహాదులయందుత్పన్నమగుచున్నదో అట్టియహంకారాస్పదంబైన యీదేహాదికముదుఃఖమయంబగుటచే దానినియత్నవిశేషంబుచే నాశ్మగా నాశ్రయించను. కావున బోధనిధిచంద్రా! దయాసాంద్రా! యెందువలననీవుమహానుభావుండవో అందువలననహంకారాస్పదంబైన దేహాదికముసకన్న వేఱైనదో, అట్టియహంకారాస్పదంబుగాని శుద్ధాత్మస్వరూపంబుచే నన్ను బోధింపవలయును.

చిత్తస్వరూపము

ఓమునిసత్తమా! యింక చిత్తస్వరూపమును జెప్పెదను. రాగద్వేషాదిదోషంబులవలన శిథిలమై చెదరిపోవుటవలనఁ బరిజ్ఞాహీనంబైనట్టియుఁ బెను గాలిలోనున్న నెమలిపింఛపుకేశంబువలెఁ జలించుచున్న చిత్తము మత్తజనులచేఁ జేయంబడు సత్కార్యంబునుజేయనోపక పరిమాదంబునొందుచున్నది. మఱియుఁగ్రామమందున్న శునకమువలె నిచ్చటినుండియచ్చటికి నచ్చటినుండియిచ్చటికిని వ్యర్థంబుగ బహుదూరమునదిరుగుచున్నది. ఇట్లెంతతిరిగినను ఎచ్చటనైనఁ గొంచెమైనను ఫలమునొందదు. ఒకప్పుడధికమైనధనాదులనొందినప్పటికిని బువ్వులబుట్ట యెంతనీరుపోసినను నిండనట్టుల నాధనాదులచేఁ దృప్తినొందదు. అనఁగా బాహ్యమయినదానిని విడుచుచు నప్రాప్తమైనదానినిగోరుచుండుటచేఁ దృప్తిఁబొందదనితాత్పర్యము. మఱియును క్రూరతరమైనట్టియుఁ, గార్యాకార్యవివేకములేనట్టియుఁ, దృష్ణయను నిడిశార్దూలమునకుఁదిరుగుచున్న చిత్తంబుచే నేమునేకంబుచేశవంబువలె దినఁబడుచుంటిని. మఱియునాకాశంబునందంతటను దిరుగుటకైనను మధ్యమునుండిక్రిందఁబడుటకైనను సుడిగాలిచేజీర్ణతృణంబువలెఁ జిత్తముచే నేనుమనోరథమార్గంబున బహుదూరంబుగాఁదీసుకొనిపోవఁబడుచున్నాను. మఱియుస్వయముగాఁగదలలేనట్టి వేఁతమును మనత్రాడుచేఁ గట్టఁబడి నూతిలోనుండి పైకిని పైనుండి నూతిలోనికి నీడువబడునట్లుగా నేనుచలించని పరమాత్మస్వరూపుఁడనైనప్పటికిని యుపాధియైనచిత్తంబుచే మాటిమాటికి నూర్ధ్వలోకంబునుండి యధోలోకంబునకు, నధోలోకంబునుండి యూర్ధ్వలోకంబునకు నీడువఁబడుచున్నాను. ఓమహాత్మా! భ్రాంతిగా లేనినావముని స్తారమైనరూపంబుమండినట్టియు, విమర్శించఁగా నెచ్చటనుగనుపించనట్టియును, గుప్తమైనచిత్తముచే నేనుపిల్లలనుభయపెట్టుటకు మాటమాత్రముచేఁగల్పింపఁబడినట్టియు నాలోచింపఁగా నెచ్చటనుగనుపించనట్టి భేతాళునిచేబాలుండువలె గ్రహింపఁబడుచున్నాను. ఓమహాత్మా! మిక్కిలి వేడిమిగలయగ్నిపంటుటకన్నను, ఎక్కనలవిగానిపర్వతంబు నెక్కుటకన్నను, మిక్కిలిదృఢమైనవజ్రాయుధంబుఁ బట్టుటకన్నను, సముద్రమును ద్రావుటకన్నను, మేరువునెత్తుటకన్నను, బడబాగ్నినిమింగుటకన్నను, మనోనిగ్రహము బహుదుష్కరము. మఱియు నుత్తమేశార్థంబులకెల్లఁ గారణంబుగావున చిత్తమందే నేనిమూడుగంబులున్నవి. చిత్తము క్షీణింపనిముల్లోకంబులును క్షీణించును. కావునఁజిత్తశమయంబున్ నీ ప్రయత్నంబుచే జయింపవలయును. ఓసర్వజ్ఞా! పర్వతంబునందనరణ్యంబునందు నెట్టులఁజిత్తంబునలనొకే సుఖదుఃఖకరంబులుద్భవించుచున్న

వి. కావున కావిల్లమువివేకంబువలన క్షీణించె నేవిసుఖదుఃఖాదులని యొనుసుఖంబుగా ధరించుచునని తలంచెదను.

తృష్ణాస్వరూపము.

ఓమునిశ్రేష్ఠా! యింకఁదృష్ణాస్వరూపమునువిత్తగింపుము. మోహమనెడియంధకారంబును వృద్ధిబొందించుటచేరాత్రియైనట్టియు దుఃఖమేఅంతమందుగలదుగాఁ నయనెడికారణంబుచే నిర్మలజ్ఞానమయంబగునాత్మయే స్వరూపంబుగాఁగలజీవచైతన్యమనెడి యాకసంబునమలినమైనపాపరూపంబులగుకోర్కులనెడుగుడ్లగూబలుదిరుగుచున్నవి. అనఁగానిర్లిప్తుఁడైనయాత్మకుఁదృష్ణావశంబున నేపాపరూపంబులగుకోర్కులుబొడముచున్నవనితాత్పర్యము. మఱియుమిక్కిలియాసక్తితోఁగూడి నూతనమైనయేయేగుణములనాశ్రయించెనో ఆయాగుణంబులనెల్ల వాయుశమూలుధారంబులనెలుకవలె భేదించుచున్నది. అనఁగాయాశావశంబునవివిధులనాశ్రయించుటచే నెన్నిసుగుణంబులున్నవియన్నియు నశించుచున్నవనితాత్పర్యము. మఱియుసుఖంబుగాపరిశ్రమించుటకుఁ గారణమైనకైవల్యమనెడిస్వకీయాత్మపదంబును బొందుటకసమర్థులమైనమేమువలలోనిపక్షులవలె వాశయనువలలోఁదగులుకొనిమోహంబునొందుచున్నాము. మఱియునాశయనెడియగ్నిజ్వాలచే దహింపంబడుచున్నందున నీతాపంబేయుపాయంబుచేఁజల్లారుచున్నదో, అయుపాయంబెన్నివత్సరశతంబులకైనఁదెలుసుకొనుటకసమర్థుడనైయున్నాను. మఱియునీతృష్ణకృష్ణపక్షపురాత్రివలె వెంటధీరులనైనభయపెట్టుచున్నది. దొడ్డదృష్టిగలవానినైనమగ్రుడ్డివానిగాఁజేయుచున్నది. ఏయిచ్ఛలునులేవందున మోదమందుచున్న మనస్సుగలవానినైనను ఖేదమొందించుచున్నది. వృద్ధవేశ్యాంగనపిన్నవయస్సుగలవానిమనస్సునుదనవశమందుంచుకొనఁ జాలనిదైనప్పటికినిధనాశచేనిఖిలవరోంవంతులను ననుసరించుచున్నట్లుగా నాశయనుసకలధనికులను ననుసరించియిరుగుచున్నది. మఱియునాయనసలిపాని సకలజనమనోహరంబుగా నృత్యాభినయాదులుసలుపఁజాలనిదైనను శక్తినిలేపనివిందించెదరన్న భీతిచేవిరానందకరముగను హాస్యాస్పదంబుగను, నృత్యాదులుచేయుచున్నట్లుగాఁ దృష్ణయునువకళక్యమైనపనులనైనంజేయుచుధనవంతులమనస్సంతుష్టిజేయఁజాలనిదైననునృత్యమునేయునట్లుఁదిరుగుచున్నది. అనఁగాయాశావశంబునొందినవాఁడు చేతిపనులునిరానందకరంబుగను హాస్యాస్పదంబుగనుమన్నవనితాత్పర్యము. మఱియునీతృష్ణచాపల్యంబుగలమర్కటివలెదాటశక్యము గానిచోటులకైనదాటఁగోరుచున్నది. తృప్తినొందినమమరఫలములంగోరుచున్నది. ఒకచోనయినందిరంబుగానుండదు. పద్మంబున నున్నయీమెస్మపవలెవ్యాప్తపద్మంబునమన్నతృష్ణయుతక్షణములో నూర్ధ్వంబునకుమతక్షణములో నధోభాగంబునకును క్షణంబులోనన్నిదిక్కులకునుదాటుచున్నది. మఱియునీతృష్ణయంతఃపురంబున సుఖంబుగానున్నవానింగూడఁ బరులరాజ్యాదులయందాశనుఖటించి వారలజయించుటకయిఘోరంబులగు యుద్ధాద్యుపద్రవంబులయందు నడిపించుచున్నదోయట్టితృష్ణయే సకలసంసారదుఃఖంబులకన్న నధికదుఃఖంబునొందించుచున్నది. కావున ధనాదులులేవన్నవిచారమే యీతృష్ణకుమూలమైనందున నీవిచారమునువిడుచునప్పుడే తృష్ణయునుపశమించుచున్నది. కాఁబట్టినిర్విచారముగానుండుటయే తృష్ణయనెడివిషూచికా రోగంబు నశింపఁజేయఁ దగినమహామంత్రము. మఱియు రోగపీడయును, గాంతయును, తృష్ణయునెట్టిగాంభీర్యవంతులైనను సూర్యకిరణంబులపద్మంబునువలెవెల్లనిబడఁ జేయుచున్నవి. అనఁగాహృదయంబునవెల్లడిగాఁ జలియఁజేయుచున్నవనితాత్పర్యము. మఱియునీతృష్ణాతీక్ష్ణగాంభీర్యాదిగుణంబులను ఖేదించిపరితాపమునొందించుటచేనల్లనితక్షణమగుచున్నదోవా

(డిగలకత్తిధారను వలెఁ) యున్నమును కాల్చఁబడినయినుమునుయొక్క జ్వాలలవలెఁ దీక్ష్ణమైనవి కావు; ఆనంగాఁ దృష్ణపరితాపమొందించినట్లివితపింపఁ జేయఁ జాలవని తాత్పర్యము. మఱియు, నీతృష్ణమేరువుతో సమానమైనవానిని, బహుప్రాజ్ఞుని, శూరుని, స్థిరచిత్తుని, పరశ్రేష్ఠుని. క్షణమాత్రంబున ధైర్యస్థైర్యశౌర్యాదులను భేదించి తృణముగాఁ జేయుచున్నది:—

—:o శరీరస్థితివిచారము o:—

ఓమునివరా! యింక శరీరస్థితిని వర్ణించెద నాకర్ణింపుము. తంత్రులవలె శ్వాసజేయుచున్న పచ్చివేగులచే వ్యాప్తమైనట్టియును, బుట్టుట, పెరుగుట, యుండుట, ప్రతిక్షణము మఱియొక విధమునఁ బరిణమించుట, చిక్కుట, చచ్చుట, యనెడు. షడ్భావవికారంబులును గలిగినట్టియు, ననేకాపాయంబులుగల శరీరము కేవలదుఃఖంబులకే యాకరమగుచున్నది. తత్కాలంబున స్వల్పమైనయన్నపానాదులచేత సంతృప్తినొందించుచున్నది. ఒకప్పుడవి దొరకనంతమాత్రముననే ఖేదమందుచున్నది. కావున నట్టి కృతఘ్నస్వభావముగల్గినట్టియు, దుఃఖస్వభావముగల్గినట్టియు, గుణహీనమైనవస్తువు మఱిలేదు. కావున నీ దేహాదులయందు నేననియు, నాదియనియు, నభిమానంబుగల్గినందున వీనిసంబంధమైన సుఖదుఃఖంబుల ననుభవించుచున్న యహంకారమనెడి గృహస్థునకు మహాగృహమైనది. కావున నీ దేహము స్థిరముగా నుండినను నుండకపోయినను, నితరులగృహమును గుఱించివలె నీదేహంబును గుఱించియు, విచారము చేసి నేమి కార్యము? ఓమహాత్మా! పరాధీనంబగుటచే పశ్వాదులుగాఁ గట్టఁబడిన సకలేంద్రియములనెడి పశుగణంబులుగల్గినట్టియు, సందడిగాఁ దిరుగుచున్న తృష్ణయనెడి గృహిణిగల్గినట్టియుఁ జిత్తమనెడి భృత్యునకు సంతోషకరమైనట్టియు, నహంకారమునకేని, జీవునకేని, గృహంబైనయీదేహము నాకెంత మాత్రమును నిష్టముగాదు. మఱియు జిహ్వయనెడిమర్కటిచే నాక్రమింపఁబడినముఖమనెడిద్వారముచే భయంకరంబైనట్టియు, దంతంబులనెడి యెముకముక్కలుగల్గినట్టియు, శ్మశానతుల్యంబైన యీదేహమనెడిగృహము నాకిష్టముగాదు. ఓమహాత్మా! సంపదలచేతనైనను, రాజ్యముచేతనైనను, శరీరముచేతనైనను, గార్యానుకూలంబైనయిచ్ఛచేతనైన నేమి కార్యముగలదు? కొద్దికాలములోనే కాలుండు వీనినన్నిటిని దుంచివేయుచున్నాఁడు కావున వీనినివిశ్వసింపఁదగదు. ఓమునీశ్వరా! బాహ్యాభ్యంతరములయందురక్తమాంసాదిమయంబైనట్టియు, నశించెడుస్వభావముగలయీదేహంబునకు సొగసేమియో చిత్తగింపుము. మఱియు మూఢిమికాలంబున మూఢిమియు, మృతికాలంబున మృతియుఁ బొందునట్టిశరీరము ధనవంతులకును దరిద్రులకును, సమానంబుగానేయున్నది కాని భోగంబులననుభవింపఁ దగినధనికులకుఁ జిరకాలముండ గూడదనియును భేదము నెఱుఁగదుగదా, కావున మెఱపులయందును, శరత్కాలమేఘంబులయందును నభఃప్రదేశంబున విచిత్రరూపంబులుగాఁ గనుపించుచున్న గంధర్వనగరంబులయందు నేమూఢులకవి స్థిరంబులుగానుండునన్న నమ్మకముగలుగుచున్నదో, వారలకీదేహంబునవిశ్వాసముగల్గుచున్నది.

—:o బాల్యస్వరూపము o:—

మునీశ్వరా! యీశరీరముయొక్క బాల్యావస్థను జిత్తగింపుము. మిగులనస్థిరంబైనట్టిదుర్గార్యంబులనెడితరంగములుగల్గినట్టి సంసారసముద్రంబునందీ బాల్యజన్మంబు కేవలము దుఃఖంబుకొఱకగుచున్నది. ఎట్లనిననీఁ గలుగు దోషములు మొదలైనవి బాధింపుచుండఁగావాని నిదోలుకొనుటకు శక్తిలేకపోవుటయు, రోగపీడలు మొదలైనయాపదలను, నధికంబైనతృష్ణ సాసలను దొలియఁ జేయలేకపోవుట.

యునిష్టానిష్టంబులను దెలుసుకొనఁజాలనిమూఢత్వంబును, జూచినవస్తువులనన్నిటినిగోరుటయు, దైన్యం
బును, జాపల్యంబును, మొదలైనసకలదుఃఖసాధనంబులును గల్గుటచేబాల్యంబుమిక్కిలిదుఃఖకరంబగు
చున్నది. ఓమహాత్మా! స్వభావంబుచేమనస్సుచంచలమైనది. బాల్యంబునుమిక్కిలిచంచలమైనది. ఈ
రెండునుగలసుకొనినయెడలనింతకన్నఁ జంచలమైనదియిఁక నేమియున్నది? మఱియులోకంబునందలి
చంచలంబులన్న ప్రసిద్ధినొందినస్త్రీనేత్రంబులును, మెఱపులును, దవాగ్నిజ్వాలలును, దరంగంబులును
బాల్యముతోఁ గూడినమనంబువలనఁ జాపల్యంబునభ్యసించినవనితలంచెదను. ఓమునివర్యా! బాలుండు
స్వల్పమైనయుపకారంబుచేత నేసంతసించును. స్వల్పమైనయపకారంబుచేత నేదుఃఖించును. మలమూ
త్రంబులయందునుబంకమందును, మిక్కిలిసంతోషంబుతోఁగూడియాడుచుండును. కావునశునకంబువ
లెఁదుచ్ఛస్వభావముబుగలవాఁడనితలంచెదను. మఱియు బాలుండే బాల్యసంబంధమైనమూర్ఖత్వంబుచేఁ
బరులసంబంధమైనవస్తువులనైననుగోరుచున్నాఁడో తనుపట్టుకొనుటకుశక్యముగానట్టియునాకాశమం
దున్నచంద్రుఁడు మొదలైనవానినిఁబట్టుకొనఁదలంచుచున్నాఁడో యట్టిమూర్ఖత్వముసుఖముకొఱకెట్ల
పయోగించుచున్నది? మఱియునీబాల్యముగురువులవలనను, దలిదండ్రులవలనను, జనులవలనను, దనకన్న
బెద్దవారలైనబాలురవలనను భయపడుటకుస్థానమైయున్నది. మున్ను చెప్పఁబడినట్టియశక్తిమొదలగుదో
షంబులచేఁగొట్టఁబడినమనస్సుగల్గినట్టియు, నవివేకంబునకును గోరికలకును స్థానమైనయీబాల్యంబెట్టి
వారికినిసంతుష్టికరముగాదు.

—:యౌవనస్వరూపము:—

ఓమునిసత్తమా! యింకయౌవనస్వరూపమునువినిర్ణయింపుము. పురుషుండీబాల్యంబనెడియవస్థనతిక్రమిం
చికొనసాగనిమనోరథంబులుగలవాఁడై సకలధర్మంబులహానికొఱకే తొందరపాటుతో యౌవనంబు
నొందుచున్నాఁడు. ఓమహాత్మా! అట్టియౌవనవంతుండు తనచిత్తమనెడిబిలములోనున్నట్టియు, నానా
విలాసంబులకును వికారంబులకును గారణమైనట్టియుఁ, గామమనెడిపిశాచంబుచే వివశుఁడైబలాత్కా
రంబుగాఁదిరస్కరింపఁబడుచున్నాఁడు. మఱియు వయోవంతునిబుద్ధి విద్యాభ్యాసంబుచేవృద్ధిఁబొంది
విశాలమైనప్పటికిని, గురుశుశ్రూషచేనిర్మలమైనప్పటికిని, బుణ్యకార్యంబులయందభిలాషగల్గుటచేఁబవి
త్రమైనప్పటికిని, గాముపశంబున వర్షాకాలపునదివలెఁగలుషమగుచున్నది. కాని నిర్మలముగానుండదు. మ
ఱియుఁ బరస్త్రీలశరీరంబులనెడి పాపకాయిష్టంబులగుచవిటిభూములయందుఁ గల్గినయౌవనంబనె
జలభ్రాంతినిగుఱించివివేకశూన్యులగు యౌవనవంతులమనంబులనెడి మృగంబులుపరుగెత్తుచు భోగ
బులనెడిగోతులలోఁబడిదుఃఖింపుచున్నవి. అనఁగా స్త్రీలయెడలఁ బురుషులువలెఁ బరపురుషలయెడ
స్త్రీలు నిట్లుమోసపోవుచున్నారనితాత్పర్యము. మఱియు నట్టియౌవనంబెప్పుడెప్పుడువృద్ధిఁబొందుచు
న్నదో అప్పుడప్పుడుపరితాపకరంబులగు మనోరథంబులునాశమొందుటకే మిక్కిలిప్రకాశించుచున్న
వి. కావుననోమహాత్మా! యౌవనమనెడిమహోపద్రవంబు నేపురుషులుసుఖంబుగాఁదరించుచున్నా
రో వారలేమహాత్ములు. వారలేధన్యులును. వారలేపురుషశ్రేష్ఠులును. ఓమహాత్మా! యిట్టియౌవనసే
జనులకుసకలపురుషార్థసాధనంబగుచున్నది. ఎట్లనినవినయంబే భూషణంబుగాఁగల్గినట్టియు, బెద్ద
చేనాదరింపఁబడుచున్నట్టియు గరుణారసంబుచేఁ బ్రకాశించుచున్నట్టియు, సద్గుణంబులచేనలంకరిం
పఁబడినట్టియునైయోగ్యమైనయౌవనంబీలోకంబున నంబరంబునవనంబువలె బహుదుర్లభంబగుచున్న

స్త్రీస్వరూపము.

ఓమహానుభావా! యింక స్త్రీస్వరూపమును విన్నవించెదనాకర్ణింపుము. చర్మము, మాంసము, రక్తము, మొదలైనవానిచే నిర్మింపఁబడినందున మాంసపుబొమ్మయైనట్టియు, నరంబులు, నస్థులు, మాంసగ్రంథులు, మొదలగువానిచే బ్రకాశించుచున్నట్టియు, యంత్రముచేఁ జలించుచున్నట్టియు, నపవిత్రంబులగు మలమూత్రశుక్లమేదో మజ్జాస్నాయ్వస్థులకును స్థానమైనట్టియు, స్త్రీశరీరంబనెడి పంజరమునందేమిసొగసున్నది? మఱియు మూఢులు స్త్రీలనేత్రంబులనుజూచి బహురమ్యంబులుగాఁదలంతురు గాని యానేత్రంబులయందున్న చర్మము, రక్తము, మాంసము, కన్నీరు, వేర్వేరుగా విభజించిచూడఁగా నిందులో నేదిరమ్యమైనదో విచారింపవలయును. ఇట్లువిమర్శింపక వ్యర్థంబుగా నెందుకు మోహమొందుచున్నారో! మహాత్మా! మఱియు, స్త్రీయొక్క వక్షస్స్థలమందున్న ముత్యాలహారము మేరుశిఖరంబువలెనున్న గంగాప్రవాహమువలెఁ బ్రకాశించుచున్నదని మహాకవులచే వర్ణింపఁబడునో, యట్టి యుక్షోజము కొద్దికాలముననే శ్మశానభూమియొక్క దిక్కులయందు శునకంబులచేనన్నపుముద్దవలెఁ దినఁబడునుగదా! ఇట్లుశునకములచే భక్షింపఁబడెడి వక్షోజంబులయందేమి రమ్యతగలదు? మఱియుఁ గాముకులు స్త్రీస్వరూపంబులచేఁబరితపింపఁ జేయఁబడుచున్నమ్మట్టుగాఁబాపరూపాగ్నియొక్క జ్వాలాస్వరూపలైనట్టియు, నందువలననే స్పర్శమాత్రముచేతనే దహించునట్టుగా సంతాపంబునొందించునట్టియు, ధూమరేఖాస్వరూపంబులైన కేశంబులును, గాటుకయు మొదలగువానిచేఁ బ్రకాశించుచున్నట్టియును గాంతలు తమనేత్రకాంతులనెడి యగ్నిజ్వాలలచే, నరులనెడితృణంబులను దహించుచున్నారు. అనఁగాదృష్టిప్రసారమాత్రముచేఁ బరితపింపఁజేయుచున్నారని తాత్పర్యము. మఱియు రసధాతువులతోఁగూడినందున సరసలయ్యును, నిర్దయలగుటచే నీరసలుగానుండెడి స్త్రీలు బహుదూరంబుగా నుండుచున్న నరకంబులనెడి యగ్నులకు, మనోహరములగుటచే, సుందరమైనట్టియు, భయంకరములగుటచే దారుణమైన సమిధలవంటివారుగదా? అనఁగా నరకాగ్నులను వృద్ధిపొందించువారలని తాత్పర్యము. మఱియుఁ దరుణులు, మూఢతరులగు నరులనెడిపక్షులను బట్టుటకై మన్మథుండనెడి, వేఁటగానిచేఁబన్నఁబడిన యురులవంటివారుగదా? మఱియుఁ జిత్తమనెడి బురదలోఁదిరుగుచున్నట్టియు, సంసారమనెడి సరస్సునందున్న పురుషులనెడి మత్స్యంబులను బట్టుటకు, దుస్సంకల్పంబులనెడి, త్రాడుచేఁగట్టఁబడినగాలము మొల్లునందున్న మాంసఖండమువంటి వారలుగావున నోమునీంద్రా! సకలదోషంబులనెడి రత్నంబులకు పెట్టెలైనట్టియు, నిఖిలదుఃఖంబులను వదలిపోకుండ బంధించుటకు సంకెలలుగానున్న స్త్రీలయొక్క సంసర్గము నెప్పుడు నంగీకరించను. మహాత్మా! యీదురంతమైన స్త్రీవాంఛయెట్లుశాంతించుననిన నిచ్చటమాంసమనియు, నిచ్చటరక్తంబనియు, నిచ్చటనెముకలనియు, సల్లమునందెల్లప్పుడు విమర్శింపఁగా స్వల్పకాలంబుననే స్త్రీచింతశిథిలమగుచున్నది. అనఁగాఁదిరుగమోహముగలుగదనితాత్పర్యము. ఓమునివర్యా! యెవనికి, స్త్రీసంపర్కము గల్గుచున్నదో వానికి భోగేచ్ఛగల్గుచున్నది. కాని స్త్రీసంపర్కము లేనివానికి, భోగేచ్ఛయెట్లుగల్గుచున్నది? కావునస్త్రీని విడిచినవానిచేఁ జగమున్న విడువఁబడుచున్నది. జగమునువిడిచినప్పుడే, సుఖముగలవాఁడగుచున్నాఁడు, ఓమునీంద్రా! మంచిచెడ్డలాలోచించకుండనున్న ప్రథమదృష్టియే, ఆపాతమ్మఁబడుచున్నది. ఈయాపాతమున్నంతవరకును, మనోహరంబులైనట్టియు, దుఃఖమేయంతమందు గల్గినట్టియు, తుమ్మెదరెక్కలవలె వతించుచలమై

నట్టియు, దోషయుక్తంబులగు భోగంబులయందు జరామరణాదిభీతిచే నేనాసక్తి నొందను. కావున శాంతినొంది కేవలపదంబును బ్రయత్నముచేఁ బొందఁ గోరుచున్నాను.

జరాస్వరూపము.

ఓమునీశ్వరా! యింక జరాస్వరూపము విచారింపుము. బాలక్రీడలయెడలఁ దృప్తి నొందకుండఁగా బాల్యంబును, బలాత్కారంబుగా, యౌవనము మ్రింగివేయుచున్నది. అట్టి యౌవనమందును, భోగంబులయందుఁ దృప్తినొందకుండనే ఆయౌవనంబును ముదిమి మ్రింగివేయుచున్నది. కావున నీ బాల్యాదివయస్సులలో నేవయస్సును దృప్తినొందింపఁజాలదు. కాఁబట్టి యీవయస్సుల యస్థిరత్వము చిత్తగింపుము. ఓమహాత్మా! జనుఁడు శ్రమాయాసములచే వ్యాప్తమైనముదిమిచే నాక్రమింపఁబడుచుండఁగా నొకపురుషున కిద్దరుభార్యలుండు నపుడందుఁ జిన్నభార్యతనపెనిమిటితోఁ గూడియుండఁగా దానినిఁ దొందరగా వెదుకడపుక్రమచేతఁ బీడితురాలై పెద్దభార్య కోపించుచుండఁగాఁ జిన్నభార్యభయంపడి పారిపోయిదాగున్నట్టుగా ముసలివాని పెద్దభార్యయైన ముదిమిచేఁ బీడింపఁబడి చిన్నభార్యయగు ప్రజ్ఞ లీనమగుచున్నది. అనఁగా ముదిమియనే పెద్దభార్యరాఁగానే బుద్ధియనే చిన్నభార్య పారిపోవుచున్నదని తాత్పర్యము. మఱియుఁ బుత్త్రమిత్త్రకళత్త్రబంధుభృత్యాదులందఱును వెఱ్ఱివానిఁ జూచినట్లు ముదిమిచే వణకుచున్న ముసలివానినిఁ జూచి నవ్వుచుందురు. కావున నిట్టిహాస్యాస్పదమైన ముదిమినియెట్లు సహింపగలరు? మఱియు సకలసంపదలు గల్గినప్పటికి నేమియులేనట్టుగాఁ జూచినవానినన్నిటిని గోరుటయే దైన్యమనఁబడుచున్నది. అట్టిదైన్యదోషముచే హృదయంబునఁ బరితాపమును బుట్టించి వృద్ధినిఁ బొందించుచున్నట్టియుఁ గోరఁబడు పదార్థముల నేరీతిగనైనను సంపాదించుటకును వానిననుభవించుటకును శక్తిలేనందుచే నందువిషయమైన కోరికమాత్రము క్షీణుండును, గుణహీనుండును, బలహీనుండును, జూడరాని గాయమువలెఁ గనులఁ జూచుటకసహ్యుఁడు నగు ముసలివానిని గ్రద్దగుజ్జుమాకునాశ్రయించునట్లుగా దుఃఖముకొఱకే ఆశ్రయించుచున్నది. అనఁగా ముసలివానికి నేపదార్థంబులను సంపాదించుటకు ననుభవించుటకును శక్తిలేనప్పటికిని వానియందు మిక్కిలి కోరికయుండుననియు, నదిదుఃఖముకొఱకేయగుచున్నదనియును దాత్పర్యము. మఱియు ముసలివానికిఁ గొద్దికాలములోనె మరణము రాకమానదని ముదిమి సూచనజేయుచున్నందున మరల మఱియొక జన్మము రాఁగలదనియు, నాజన్మంబు బహుదుఃఖంబులకాలయంబగుచున్నదనియుఁ దలంచుచు నందుల దుఃఖంబులెట్టివో తెలియనందునఁ బ్రతిక్రియ జేయుట కశక్యంబగుటచే నాముదిమి మదియందు మిక్కిలి భీతిని వృద్ధిఁబొందించుచున్నది. మఱియు మిక్కుటమైన వేడ్కచే సకలవస్తువులయందును గ్రహించుపమనెడియాశ బుట్టుచున్నందున వానిననుభవించుట కశక్తి చాలనందునను, హృదయము దహింపఁబడుచున్నది. నిశ్చయము. మఱియు సర్వేశ్వరుండైన కాలుండు ముసలివాని శిరస్సనెడి బూడిదగుమ్మడికాయను వార్ధకమనెడి బూడిద రెస్సగాఁ బూసినందునఁ బండినదిగాఁ దెలిసి భక్షించుచున్నాఁడు. మఱియు మరణమనెడి స్వతంత్రుఁడైన మహారాజు వచ్చుచుండఁగా ముదిమియనెడి తెల్లనివింజామరలతోఁ గూడ నాధివ్యాధులనెడి సేనలు ముందుగా వచ్చుచున్నవి. మఱియు ముదిమియనెడి వెల్లరాచినందునఁ దెల్లగాఁ బ్రకాశించుచున్న శరీరమనెడి యంతఃపురమందున శక్తియు, నధిక పీడయు, భయంబునెడి యంతఃపురస్త్రీలు సంతసింపుచు సుఖంబుగానున్నారు. మఱియు నీలోకంబున ముదిమి నెవరికిని జయింపశక్యముగాదు. కావున నాముదిమివల్లనైన దుఃఖము నిఖిలదుఃఖంబులకంటె మిక్కుటముగానున్నదిగదా? జనుఁడట్టి సకలదుఃఖప్రదమైన ముదిమి నొందియుండియు నింక నెందుకొఱకో జీవించుచున్న దుర్భాగ్యుఁడు గలిగేయున్నాఁడు.

కాలస్వరూపము

ఓమహాత్మా! సకలదుఃఖంబులకును బుట్టినిల్లైనట్టి సంసారంబునం దొకప్పుడైనను స్వల్పమైనసుఖలేశంబు న్నయొకవేళవచ్చిన వెన్న నెలుక త్రుంచివేసినట్లుగాఁ గాలుఁడాసుఖలేశంబును నిశ్శేషంబుగాఁ ద్రుంచివేయుచున్నాఁడు. మఱియు సర్వభక్షకుండగు కాలుండు నద్యాదులవలనవచ్చిన సకలసముద్రోదకంబును బడబాగ్ని మ్రింగివేసినట్లుగా సకలజగజ్జాలంబును మ్రింగివేయుచున్నాఁడు. అనఁగాఁ గాలునిచే మ్రింగఁబడనిది యొకండైనను లేదనితాత్పర్యము. అట్లగావున నిఖిలబ్రహ్మాండంబులు ననిత్యంబులేగాని నిత్యంబులుగావని యెఱుంగవలయును. మఱియు నట్లు కబళింపఁబడిన సకలవిశ్వంబులుంగల కాలుండీశ్వరుండే కావున పరమాయువుయొక్క పరిమాణంబతిక్రమించిన పిమ్మట నెంతవానిని క్షణమాత్రమైనను జీవించనియ్యఁడు. కాఁబట్టి యేవి మిక్కిలి రమ్యంబులైనవో, యేవి శుభములైనవో, యేవి మేరువుభంగి భారంబులైనవో, యవి యన్నియు నుగ్రగరుత్మంతునిచే సర్పంబులవలెఁ గాలునిచే మ్రింగఁబడునట్టివే గదా! మఱియును గాలుండెన్ని మ్రింగినగాని కడుపునిండని కుక్షింభరుండు గావున నిందుని మేరువు మొదలగు సర్వాఖర్వపర్వతంబులను, జతుస్సముద్రముద్రితంబగు భూమండలంబును, వనంబులను, తృణపర్ణాదులను, మ్రింగుచును మహాభూతంబులనెడి దోమలయొక్క ఘుంఘుమధ్వనులతోఁ గూడినట్టియు, నెప్పుడైనను బండిపడిపోయెడిస్వభావముగల బ్రహ్మాండంబులనెడి మేడిపండ్లయొక్క పుట్టుటకును, బెరుఁగుటకును, నశించుటకును, స్థానమైన మేడిచెట్టువలె స్థిరంబుగానున్నాఁడు. అనఁగా సకలభూతంబులయొక్క సృష్టిస్థితిలయకర్తలగు హరిహరబ్రహ్మలందఱును గాలవశంబును బొందుచున్నారు గాని కాలుండు మఱియొకరివశంబునొందఁడనితాత్పర్యము. మఱియు నీకాలుండు లోకపాలురనెడి పండ్లను, అహోరాత్రంబులు నిమేషోన్మేషంబులుగాఁ గలసూర్యుఁడనెడి నేత్రంబుచేఁ బండినవిగాఁ జూచి జగంబులనెడి పురాతనవనంబులనుండి తెచ్చి ప్రతిక్షణంబును భక్షించుచున్నాఁడు. మఱియు నిజ్జగంబులనెడి పాడుగృహంబులలోఁ బడియున్నట్టియు, గుణవంతులైనజనులనెడి మణులను భయంకరమైనముఖగహ్వరంబు గల్గుటవలన నుగ్రంబైన గర్భకోటరముగల మృత్యువనెడిసంపుటంబులోఁ బడవైచుచున్నాఁడు. మఱియుఁ బ్రశస్తమైన గుణంబులుగల సజ్జనులనెడి రత్నమయహారాదులను దనతనువునందుఁ బుష్పమాలికలువలె నలంకరించుకొని నిర్మాల్యంబునువలెఁ దిరుగ వానిని ద్రుంచిపాఱవైచుచున్నాఁడు. మఱియు నీకాలుండు పురాతనభువనంబను నిర్జలారణ్యప్రదేశంబున దీనలగు ముగ్ధభూతంబులనే మృగసమూహంబుచే వేఁటాడి యాశ్రమనివారణకొఱకు బడబాగ్నియే పద్మవనంబుగాఁ గలప్రళయకాలమహార్ణవంబనెడి క్రీడాపుష్కరిణియందు స్నానమునల్పుచున్నాఁడు. మఱియు నోమహాత్మా! కటుతిక్తామ్లలవణాదిరసంబులుగలజంతువులతోడియు, షడ్రసంబులుగల దధిక్షీరార్ణవాదిసప్తసముద్రంబులతోడియుఁ గూడినపురాతనంబులగు జగంబులు కాలునికి నుపదంశకములతోఁ (ఊరఁగాయలతో) గూడినదద్దిభోజనమగుచున్నదిగదా!

—:చండికాస్వరూపము:—

ఓమహానుభావా! యింకఁ జండికాస్వరూపమును జిత్తగింపుము. సకలమాతృగణంబులతోఁ గూడునట్టియు, జంచలమైనసంచారముగల చండికయనెడిసంహారశక్తి సంసారంబనెడివనంబున నున్న వ్యాఘ్రంబువలె సకలభూతసంఘంబులను సంహరించుచున్నది.

—:కాళరాత్రిస్వరూపము:—

ఈచండికయే కాళరాత్రియై నృత్యమునల్పుచున్నది. కావున నిందుకుఁ దగినవేషమును జెప్పెదనాకర్ణిం

ప్రము. నదులును, సముద్రంబులును, గట్టుతిక్తాదిరసంబులుగాఁగల్గినట్టియు, లోకసమూహంబులనె
నీకలువలంపు, పద్మంబులు మొదలగువానిచేఁ బరిమళింపఁజేయఁబడుచున్న భూమిని విస్తారమైనపాన
పాత్రనుగాహస్తంబునఁబూనియు, మిక్కిలిభయంకరంబుగా నట్టహాసమునుజేయుచు, భుజంబుల
నుప్పొంగించుకొనుచు, జటలచేభయంకరమైన భుజశిరస్సులుగల నృసింహమూర్తినియొక్క భుజంబునఁజీలు
కగాధరియించియు, నిరంతరంబునుటంకారధ్వనినిజేయుచు, దుఃఖంబులనెడిబాణమ్ములను జిమ్ము
చున్నయభావంబనెడిధనుస్సునుధరించినట్టియు, నాకాశమువంటినీలకాంతిగల్గినట్టియు, కులదే
వతలకునధిపతియైనమహాకాళుని రెండవభుజంబునందానపకాయతోఁగూడిన వీణవలె మధురధ్వనిగ
లలీలాకోకిలముగఁదాల్చియు, దేవతలకుస్థానమైన స్వర్గాదిలోకపఙ్క్తులను హారకేయూరాద్యలంకా
రంబులుగాఁబూనియు, నధికబాధలచేమొఱలిడుచున్న సకలజీవులునుగల నరకంబులనుపాతంబులనె
డినూత్రంబులచేఁగుచ్చి పాతాళంబనెడిపాదంబులయందు పాదాలంకారముగాఁదాల్చియుఁగాళరా
త్రిస్వేచ్ఛగానృత్యముసేయుచు నిష్టవస్తువినాశాదిదుఃఖపరంపరలనొందించుచున్నది. కావుననిట్లు
చెప్పఁబడినది. హిమవంతునియొకకర్ణంబునఁజిత్రముగా రచియింపఁబడినదీర్ఘంబగు వజ్రముద్రికగాను
మేరుగిరివరంబును మఱియొకకర్ణంబునఁగాంతంబగుకాంచనకమలకర్ణికగాధరించియు, వచ్చుటనేసూ
ర్యచంద్రులను గండభాగమండితంబులగు కుండలంబులుగాఁదాల్చియు, భూమిచుట్టును వలయాకా
రంబుగానున్న లోకాలోకపర్వతంబును గటిభాగంబునగంటలయొడ్డాణముగాధరించియుఁ దాండ
వము సేయుసమయంబునఁ గుమారస్వామికివాహనమైన నెమలియొక్కపింఛమును పిరుదలందువేలుచు
న్న కేశపాశముగాధరించియుఁ దినేత్రములయొక్కరంధ్రంబులయందును వాయువుపూరించుట
చే ధ్వనినిచేయుచున్నట్టియు, వేలుచున్నజడలును శిరోభూషణమైనచంద్రులునుగల హారునీశిరం
బులను కటితటఘటితంబులగుగంటలుగాధరించియు, మందారపుష్పమాలికలచేరాజిల్లుచున్న గౌరీశ
రోరుహంబులను వింజామరులుగాఁదాల్చియుఁ, బర్వతాకారంబులైతూగులాడుచున్న మహాభైరవోద
రంబులను వీణాదండంబునందానపకాయతుంబలుగాఁదాల్చియు, సహస్రనేత్రంబులయొక్క రం
ధ్రంబులతోఁగూడినయింద్రశిరస్సునుఅన్నంబక్లిన్నంబుగానుండుట కునఁగా కొత్తబడకుండనుండు
టకురంధ్రంబులుగల భిక్షాకపాలంబుగాఁదాల్చియు, కుమ్మదండాంగ్రంబులయందుఁబేగులచే కూ
ర్చికలుగాఁగుచ్చఁబడిన నరశిరస్కకపాలంబులుఖట్వాంగములనఁబడుచున్నవి. అట్టిఖట్వాంగరచనలచే
నంతరిక్షంబంతయువ్యాపింపఁబడునట్లుగాఁజేయుచు, విశ్వరూపుండైనపుండరీకాక్షునిశిరస్సముహం
బులనుగంఠంబునఁగమలమాలికలుగాఁదాల్చియు, నిట్టిసర్వసంహారంబుచేభయపెట్టుట కిరుకలవలను
లేనందునఁదన్నుతానేభయపెట్టుకొనుచు మహాప్రళయకాలంబునఁగాళరాత్రిస్వేచ్ఛగాఁ దాండవము
సేయుచుఁబ్రకాశించుచున్నది. కావుననోమహాత్మా! యీప్రకారంబుగాసర్వసంహారులగు కా
లాదులసంహారంబుతో సంబంధించియున్నయీసంసారంబున మావంటివారలకేమినమ్మకముగల్గుచు
న్నది? మఱియు నేయింద్రియములు తనయంతరంగంబులని నమ్మదగినవోయాయింద్రియములేతనకు ప
తనహేతువులగుటవలనశత్రువులగుచున్నవి. సత్యమైనతాననేయాత్మవస్తువసత్యమైనతానుగాని దే
హాదిరూపత్వమునొందుచున్నది. అనఁగాఁబరమాత్మయే తానన్నవస్తువైయుండఁగా పాపమాత్మయే
తాననితలంచఁబడక దేహాదులేతానుగాఁదలంపఁబడుచున్నవని తాత్పర్యము. మనస్సులనకుతానేశత్రు
వైతనచేఁజేయఁబడినపాపముచేత నేతాను ఖేదమొందుచున్నది. ఎట్లనఁగా నీపాపంబువలనఁదనకు నర
కాదిబాధలనుభవించుచున్నవన్నభీతిచేనైనను పర్వులనుహింసింపఁగూడదన్నదయచేనైనను పాపము

చేయుటకుసంశయించుచుండఁగా గామక్రోధాదివేగంబులు సహింపఁజాలక యాసంశయమునుబలా త్కారంబుగాసదలించి పాపములఁజేయుటచే నరకాదిబాధలుకలుగుటవలన మనస్సునవమలా నేశతుత్రిప గుచున్నది. మఱియువస్తువు అవస్తువుగాఁ దెలియఁబడుచున్నది. అనఁగా త్రిపరిమాణంబుచేసిద్ధ మైనపరమాత్మవస్తువు దేహాదులకంటె వేఱుగానున్నదన్న క్షిత్యాదిపరిమాణములేనందున లేదనేనిశ్చ యింపఁబడుచున్నదని తాత్పర్యము. చిత్తము అహంకారమందుమునుఁగుచున్నది. అనఁగాఁజిత్త సంబంధమైనతెలివి దేహమేతానన్నయభిమానరూపమైన యహంకారమే తానని తెలుసుకొనుచున్నది. జ్ఞానిదేహాదులకంటె వేఱుగానున్నట్టియు, నాయన్నోబుద్ధ్యాదులకు సాక్షిగానున్నట్టియు సచ్చిదానంద స్వరూపమైనపరమాత్మయే తానని తెలుసుకొనఁజాలదని తాత్పర్యము. సకలపదార్థంబులునభావంబుచే వ్యాప్తమగుచున్నవి. అనఁగానశించుచున్నవని తాత్పర్యము. ఆటులయినసంసారమున్న స్వయము గాశేవరించుచున్నదనిన నీసంసారాంతమెప్పటికినిజాడఁబడదు. మఱియు చిత్తంబనురాగమనెడి రోగంబుచేవ్యాకులపడుచున్న యంతరంగముగలదై నిరర్థకంబుగాఁబరితపించుచున్నది. లోకంబునం దనురాగవంతుఁడుసులభుఁడగుచున్నాఁడుగాని వైరాగ్యవంతుఁడట్లు సులభుండుగాడు. అనఁగా వైరాగ్యవంతుఁడుకవ్వచిత్తుగానున్నాఁడని తాత్పర్యము. యౌవనము మోక్షసాధనమగుటకుఁ దగినదై నప్పటికివందులపరియత్నము చేయుచుండఁగా నాపురుషార్థములభించకుండనే ఆయౌవనముగతమగుచు న్నది. సకలపురుషార్థసాధనమైన సజ్జనసాంగత్యమున్న దుర్లభమైనందున నంతకన్నన్యంబగు శ్రే యోమార్గముమఱిలేదు. కావున సత్యజ్ఞానానందస్వరూపమైన పరమాత్మతత్త్వంబెంత మాత్రంబును వెల్లడిగాఁదెలియశక్యముగాకయున్నది. మనస్సు నిర్మలంబుగానుండుటకు కారణములైన మైత్ర్యా దులును బొందఁబడవు. ఎందువల్లననిన పరులసుఖంబునుగోరవలసినప్పుడు మాత్సర్యంబువలన మనస్సు మూర్ఛనొందినట్టుగానుంటున్నది. పరులపుణ్యకర్మంబులనుగుఱించి సంతోషింపవలసినప్పుడసూయ చే సంతోషవృత్తికిదూరమగుచున్నది. పరులదుఃఖంబునుగుఱించి విచారించవలసినప్పుడుస్వార్థవలననమా యికమైనకరుణగలుగదు. పరులపాపకర్మంబులనుగుఱించి యుపేక్షింపవలసియున్నప్పుడు వారల నిందించుటయందాసక్తకలుగుచున్నది. అట్లునిందించుటవలన పరనిందచేఁబాపముగల్గుచున్నది. కా వున దుర్జనత్వమేశీఘ్రముగా సంభవించుచున్నది. ఇట్లుజనులసుఖాదులయందు మైత్ర్యాదులు లేనందు నఁజిత్తమునిర్మలముగానుండదు. ధీరతయునుస్థిరంబుగానుండదు. మఱియు సకలజనులునుమాటిమాటి కి నూర్ధ్వలోకంబులను, అధోలోకంబులనుబొందుచున్నారుగాని యొకప్పుడును మోక్షంబునుగోరరు. దుర్జనసాంగత్యముసులభమున్న, సజ్జనసాంగత్యముదుర్లభంబునగుచున్నది. సకలపదార్థంబులునుపచ్చు చవియుఁబోవునవియుఁగాని స్థిరంబుగానుండునవికావు. అట్టిపదార్థంబులనెల్లబొధించుటయే సం సారబంధంబునకుఁగారణమగుచున్నది. అనఁగా సకలవాసనలునుమలినవాసనలే కావున బంధహే తువులగుచున్నవని తాత్పర్యము. ఈభూతగణము, నిత్యమునెవ్వటికోదీసుకొని వెళ్లబడుచున్నది. ఓ మహాత్మా! ప్రళయకాలంబునసూర్యాదులులేనందున దిక్కులు తెలియఁబడవు. ప్రసిద్ధమైనకురుపాం చాలాదిదేశంబులితరులచేనాక్రమింపఁబడినందున నామాంతరంబులనుబొందుచున్నవి. పర్వతంబులును శిథిలంబులగుచున్నవికదా! మావంటిమనుజులకేమినమ్మకము? ఓమహాత్మా! స్వర్గలోకమభావంబుచే మ్రింగఁబడుచున్నది. భూలోకభువర్లోకంబులునిర్గతంబులగుచున్నవి. సింధుసముద్రంబులెండిపోవు చున్నవి. నక్షత్రంబులురాలిపోవుచున్నవి. సిద్ధులుసిద్ధిఁబొందుచున్నారుగదా! మావంటివారలకేమి నమ్మకము? దేవదానవులురూపహీనులగుచున్నారు; ధ్రువుండధ్రువుఁడగుచున్నాఁడు. సృష్టికర్త

యగుపరమేష్ఠియు, సర్వరక్షణదక్షుఁడగుపుండరీకాక్షుండును, సర్వసంహారుండగు హరుండును, నామమాత్రావశేషులగుచున్నారుగదా! మావంటివారలకేమినమ్మకము? ఓమహాత్మా! సర్వకాలుండగుకాలుండును ఎవనిచేతనో ప్రాప్తకాలుండగుచున్నాఁడు. ఈశ్వరునినియమశక్తియందలీనమగుచున్నది. అనంతంబగునాకాశంబును సాంతమగుచున్నదిగదా! మావంటివారలకేమినమ్మకము? ఓమహాత్మా! పలుకుటకును, వినుటకును, జూచుటకును, శక్యముగానిజ్ఞానస్వరూపుఁడైనట్టియుఁ, దనమాయచేసకలజనులను భ్రాంతినొందించుచున్నట్టియు, నిట్టివాఁడని చెప్పశక్యముగాని యొకానొకపరమేశ్వరునిచే భువనంబులువికారంబునొందింపఁబడుచున్నవి. మఱియు వేఁడుత్సవంబన్నియు, నిదివసంతఋతువనియు, నిదియాత్రయనియు, వీరలుబంధువులనియు, నిదివిశేషంబుగాననుభవింపఁదగినభోగమనియు, నిట్లనేకభేదంబులుగల్పించుకొనుచుఁ జంచలమైనమనస్సుగలజనులువ్యర్థంబుగా వర్తించుచున్నారు. ఓమహాత్మా! సత్పురుషుండైనవాఁడు పగలెచ్చటనచ్చటం దిరిగితిరుగ సాయంకాలంబున నింటికివచ్చి వివేకవంతులసాంగత్యములేనందున పురుషార్థసాధనంబగు పగలువ్యర్థంబుగాఁబోయినదని మోసమొందినవాఁడువలెవిచారించుచు నిద్రించకుండనుండఁదగినవాఁడుగాని కృతార్థుఁడువలెసుఖంబుగానెవఁడు నిద్రించగలఁడు? మఱియు నేప్రీతిచేనరుండు పుత్రదారధనాదులనమృతంబువలెదలంచుచున్నాఁడో యాప్రీతియంతయుంచు విషముకన్ననధికదుఃఖప్రదంబగుచున్నది. మఱియు యుద్ధమందుసకలశత్రువులనుంజయించి సకలరాజ్యలక్ష్మినిఁబొంది యెంతలోసుఖంబులనుభవింపఁదలంచెదరో యంతలోనెచ్చటినుండియోమృత్యువేతెంచుచున్నది. మఱియు తీర్థాదియాత్రలకునీదినమునయిచ్చటికిరావలెననియేర్పఱచుకొన్న సాంకేతప్రకారంబుగానొక్కచోటికిజేరుకొన్న జనసంఘంబువంటిదియే కళత్రపుత్రమిత్రాదివ్యవహారరూపమైన మాయాసంసారంబనియెఱుఁగఁదగినది. ఓమునీంద్రా! యిదివరలో గడచినట్టియు, ముందురాఁగల్గినట్టియు, బ్రహ్మకల్పంబులాలోచింపఁగా బ్రహ్మకల్పంబులన్నపేరుచేతనే అనేకబ్రహ్మలయొక్కసమూహంబులుగూడ క్షణమాత్రజీవనంబులేయగుచున్నవనితోఁచుచున్నది. కావుననేకబ్రహ్మకల్పంబులతోఁగూడినకాలజాలమునందల్పాయువులనియు, దీర్ఘాయువులనియు, నిట్టిబుద్ధులుగానసత్యంబులేయనియు తెలియంగఁదగినది. ఓసర్వజ్ఞా! సర్వజనులును విచిత్రంబులైనట్టియుఁ, గుప్తంబులైనట్టియు, నృత్తగీతాదులగునఱువదినాల్గువిద్యలయందును వ్యాపారంబులు సేయుచుఁగానాసక్తులైయుండెదరుగాని యందుమోక్షాపేక్షుండగుసుజనుండు స్వప్నంబునైనను జూడఁబడఁడు. సకలకర్మంబులును దుఃఖసహితంబులగుటవలనఁజిత్తవిక్షేపకరంబులేగావునని జీవితదశప్రాణులకు పురుషార్థసాధనమెట్లగుచున్నదో యెఱుఁగనైతిగావున నత్తెఱంగెఱింగింపవలయును. ఓమహాత్మా! యాదివసంబులునాపెద్దలు నాసంపదలు నాకర్మంబులు మొదలైనసకలంబును స్మరింపఁదగినదైనదియేగాని యొకటైననునిలిచియుండలేదు. కావుననిటుపైనఁ దరమునునన్గోడివారకముగదా. మఱియు బ్రహ్మ, విష్ణు, రుద్రాదులును, బృథివ్యాదిసమస్తభూతసంఘంబులును, అంతరిక్షంబువలనఁబడినజలంబులును, నద్యాదిప్రవాహంబులద్వారాసముద్రంబులంబొంది బడబాగ్నిలోఁబడినశించునట్టుగానివియన్నియు నశించునట్టివేగదా! మఱియు నాపదలును, సంపదలును, క్షణములో క్షీణించుచున్నవి. జననమరణాదులును క్షణములో క్షీణించునవియేకావున క్షణికములుగానివేవియు లేవు. మఱియు శూరుండు శూరుఁడుగానివానిచే జయింపఁబడుచున్నాఁడు. ఒకనిచేనొకఁడు మందిజయింపఁబడుచున్నారు. అధములుపరిభవులగుచున్నారు. ఇట్లుభువనంబులు దిరుగబడుచున్నవి. కావుననిట్టిదోషంబులనెడి దవాగ్నిజ్వాలలచేదహింపఁబడుచున్న నామనంబునందుభోగేచ్ఛ

సరోవరంబునమరుమరీచికవలె! స్ఫురించకుండనున్నది. కావున నో మునివరా! నేను మరణమును గోర ను. చిరకాలజీవనంబునుం గోరను. మీసన్నిధి నిప్పుడు పుట్టిన ప్రకాశము చే నిర్మలమనస్సు గలవాఁడనై యెట్లున్నాఁడనో యిట్టులే యెట్టుగా నే సంతాపరహితుఁడనై సుఖంబుగా నుండెదను. సద్గురుండవైన యో మునీంద్రా! యనేకజన్మంబులచే సంపాదింపఁబడిన మహాపుణ్యపుంజంబునకు ఫలంబైన సాధనచతుష్టయసంపత్తియు, సద్గురుసంపత్తియు, నిప్పుడిప్పుడు సంభవించియున్నవి. కావున నో మహాత్మా! నీబుద్ధిచే నిర్ణీతలైనయుపాయంబిప్పుడుపదేశింపకుంటివేని బంధనివృత్తికరంబగునట్టియుపదేశంబునకింక సమయ మెప్పుడు కల్గుచున్నది? ఓ మునీంద్రా! హాలాహలాదివిషమేయే దేహము చేఁదినఁబడుచున్నదో ఆదేహంబునే నశింపఁజేయుచున్నది. నిషిద్ధంబైన భోగంబనెడి విషంబనేకజన్మంబులను నశింపఁజేయుచున్నది. కావున విషంబునకన్నను విషయవైషమ్యంబు మిక్కిలి దుస్సహమైనది. ఓ మహానుభావా! సుఖంబులును, దుఃఖంబులును, మిత్రులును, శత్రువులును, పుత్త్రులును, బంధువులును, జీవితమును, మరణంబును, జ్ఞానియొక్క మనస్సునకు బంధహేతువులు కావు. మఱియు నో మహాత్మా! ఆయువు వాయువుచే విదగొట్టఁబడుచున్న మేఘమునందున్న జలకణంబువలె క్షణభంగురమైనది. భోగంబులును మేఘంబులయందుఁ బ్రకాశించుచున్న మెఱుపులవలె నతిచంచలములైనవి. యౌవనంబువలనఁ గల్గిన భోగేచ్ఛలునట్లు చంచలములైనవనియు నిత్తెఱంగున నెఱింగి వ్యవహారంబు నిలిపి వేసినప్పుడు ధనాగారాదులయందు సీలు చేయఁబడినట్టుగా భోగాదివ్యవహారము చాలించుటకై చిత్తమునందు మిక్కిలి దృఢంబుగా నా చే సీలు చేయఁబడినది. మఱియుఁ బతిసాంగత్యంబును గోరుచున్న యొకానొక పతివ్రతప్రాణేశ్వరుండైనభర్త లేని గృహంబు దుఃఖకరంబగుటచే నందుండఁజాలక పతివ్రతయగుటచే స్వేచ్ఛగా సంచరింపనిచ్ఛయింపకనున్నట్లుగాఁ బరబ్రహ్మైక్యమును గోరుచున్న నా చిత్త మసంభావనావిపరీతభావనలచే బ్రహ్మైక్యము నొందఁజాలకను, భోగంబులయందు దోషంబులను గాంచుటచే వైరాగ్యము నొందుటవలన స్వేచ్ఛగా సంచరింపఁజాలకను, దల్లడిల్లుచు విశ్రాంతిసుఖము నొందజాలకయున్నది.

—(§) అసంభావనావిపరీతభావనలు. (§)—

అసంభావన యనఁగా స్ఫుటంబుగా బ్రహ్మస్వరూపమును దెలియజాలకపోవుట. విపరీతభావన యనఁగా సత్యజ్ఞానానందస్వరూపమైన బ్రహ్మంబును మఱియొకవిధంబుగా ననఁగా ననృతజడదుఃఖస్వరూపమైనదిగాఁ దెలుసుకొనుట. వీనిచే జిత్తంబు బ్రహ్మైక్యము నొందఁజాలకయున్నదని తాత్పర్యము. అట్లగుటవలన నో మహాత్మా! నిఖిలదుఃఖంబులను నశింపఁజేయునట్టియు, విక్షేపరహితమైనట్టియు, నుపాధిశూన్యమైనట్టియు, నేవిధమైన భ్రమలును లేనట్టియు, నేశంకాతంకంబులును లేనట్టియు, నేవిశ్రాంతిపదము గలదో దానినిప్పుడుపదేశింపవలయును. మఱియు నేవిశ్రాంతిపదము నొంది బ్రహ్మానందమనెడియమృతరసంబు ననుభవించుటచే నానందించునతఁడు భోగవేగంబులతోఁ గూడిన సంసారంబనెడి దావాగ్నియందుఁ బడియున్నప్పటికి నగ్నియందుఁబడవేసిన పాదరసంబువలె నెట్లుదహింపఁబడఁడో అట్టిచిత్తవిశ్రాంతిపదంబెట్టిదో దానినుపదేశింపవలయును. ఓ మహానుభావా! ఓయీదుఃఖహేతువగు వ్యవహారంబును విడిచి సుఖంబుగా నుండవలయునంటివేని సముద్రము జలము వినాగా నుండనట్లీ చెడు సంసారంబును వ్యవహారవ్యాపారంబు వినాగా నుండదు గావున నట్టిసంసారంబు నొందియు సాధువు లే యుపాయంబు చే దుఃఖరాహిత్యంబు నొందిరో వారలదియెట్లు దెలుసుకొంటిరో యాప్రకారము నాయొక్క మోహనివృత్తికొఱకుఁ జెప్పవలయును. ఓ బ్రహ్మాత్మకా! అట్లుగాక యొకప్పుడటువంటియుక్తి లేకపోయిన నుండియు స్పష్టంబుగా నుపదేశింపకపోయినను నేను స్వయ

[illegible] మోత్తమమైనవిశ్రాంతినిబొందక యుండినను, [illegible] ను. పుట్టినను [illegible] స్నానదానాదులు సల్పము. సంపదలందు నాపదలయందును [illegible] ము చేయుము, ఒక్కొకరీరపరిత్యాగము చక్కొక్కొకవానిని గోరము. నిశ్శంకముగా [illegible] లు చేత చిత్రితమునందులిఖింపఁబడినట్లు మౌనమును దాల్చియుండెదను. ఓభరద్వాజ ! [illegible] పూర్ణచంద్రునివలె నభిరాముండైనశ్రీరామచంద్రుఁడు వివేకాతిశయంబుచే వికసించినముఖమ్ముగల వాఁడై మహాత్ములగుమునిశ్రేష్ఠులయెదుట నీప్రకారంబుగాఁబల్కి మిక్కిలియుదారంబుగాఁ గౌర వంబుసల్పి యూరక [illegible] చేమారకున్న మయూరంబువలెనూరకుండెనని వాల్మీకిమహాముని భరద్వాజుని తోనిట్లనియె.

ఇతిశ్రీమార్వాసాన్వయసారసమితి, శ్రీవేంకటనారాయణశాస్త్రిపుత్ర, తత్సదృశ శ్రీసుందరరామశాస్త్రి [illegible], సూర్యనారాయణసోమయాజినామధేయ విరచితంబగు సంసారతరణివితరణమను వాల్మీకీయవాసిష్ఠరామాయ ణ వచనకావ్యంబునంగల వైరాగ్యప్రకరణంబున ద్వితీయసర్గము సంపూర్ణము.

—:§(÷)§:—

—(§) తృతీయసర్గప్రారంభము (§)—

ఓభరద్వాజ ! ఆమునిసమాజమునందు రాజీవనేత్రుఁడగు నద్దశరథపుత్రుఁడు పూ ర్వోక్తప్రకారంబుగా మహామోహమును హరింపఁజాలు [illegible] వాక్యంబులు వల్కుచుండఁగాఁ దత్సభాసదులగు సమస్తజనులు న [illegible] ంబున [illegible] కనంబడిన [illegible] లుగలవారల యి యాసవాలాపంబు [illegible] లేచ [illegible] పులకాంకురములు [illegible] లుగలవారలయిరి. అంతశ్రీరామచంద్రుండా [illegible] గాఁబల్కి యూరకున్నసమయంబున సాధువాతంబుతోఁ గూడ సిద్ధసా ధ్యులచేఁ బ్రేరేపింపఁబడినపుష్పవర్షమంతరిక్షమునందు చండునకటినటుగా [illegible] కాంక్షించినయనంత రంబున సిద్ధులమొక్కసాధువాదము [illegible] గావింపఁబడియె. ఎడనిరిచె. [illegible] సిద్ధు నలయందున్నట్టియు, నంతరిక్షంబునందంతట నుసంచరించుచున్న [illegible] యుక్తులైనట్టియు, మున్నెన్నఁడును వినఁబడనట్టియు, [illegible] వాక్యంబులు వినఁబడియెను సి ద్ధులువల్కినవాక్యంబులా సభ్యులాలించుచుండఁగా [illegible] యు, సత్తమమైనతత్త్వపదంబునొందినట్టియు, [illegible] వాక్యంబు శ్రీరామచంద్రుఁ డాదరంబుగాఁబల్కెనో యావాక్యంబుచే [illegible] బోధింపఁబడితిమి గాని [illegible] శ్రీరా మచంద్రునివాక్యంబున [illegible] నిర్ణయమువినఁబోవదని పలుకుచు [illegible] ంబునందున్న యాసిద్ధ [illegible] మునిసంఘములైనయా [illegible] విమానములనుండి [illegible] చుండఁగా [illegible] వసిష్ఠవిశ్వామిత్రు లాసిద్ధులను [illegible] ఆసిద్ధులు వాపసిష్ఠవిశ్వామిత్రుల [illegible] ంబుచేఁ బూజించిరి. [illegible] దశరథ [illegible] సకలాభరణంబులచేత [illegible] సిద్ధసంఘమును [illegible] దశరథమహా రాజ [illegible] పూజింపఁబడి [illegible] శ్రీరామచంద్రుని [illegible]

పరీక్షచేతను, పుష్పవర్షంబుచేతను, సాధువాదంబుచేతను, విశేషముగాఁ బూజించిరి. పిమ్మటనంద ఱును యథోచితంబుగా సింహాసనములయందుఁ గూర్చుండు నంతలో సభలోనున్న మునులిట్లు పల్కుచున్నారు. మిక్కిలి యుదారమైనట్టియు, మహావైరాగ్యరసముగల్గినట్టియు, బహుశాస్త్రప్రశస్తమైన వాక్యము బాలుండైనట్టియు, సకలకళ్యాణగుణంబులచే నభిరాముండగు రామునిచే, విలాసంబుగాఁ బల్కఁబడియె. ఎంతయాశ్చర్యము! ఓమునీంద్రులారా! మిక్కిలి దుష్టమైనట్టియు, దైవనిర్మాణంబుచే నిర్మింపఁబడినయీ యాదగ్ధసంసారంబున సారం బత్యంతదుర్లభంబుగావున! మీరలట్టిసారంబును తెలియఁబల్కుడునుగాత మని మునులు పల్కఁగా సభ్యులు పల్కుచున్నారు. ఓమునీంద్రులారా! మీరువల్కుడివాక్యంబును స్ఫుటంబుగాఁ దెలిసుకొనుటకు మేము హతబుద్ధులమై యుండినను సకలలోకచమత్కారకారణంబైనయీ రామచంద్రునిచిత్తంబున కభిమతంబైనట్టాయె నాయది యేమాటను ఫలించుచున్నదని సభవారు మహారావంబుచే వాక్యము పల్కఁగా నెదుటనున్న శ్రీరామచంద్రునుద్దేశించి మహాప్రీతిచే విశ్వామిత్రుండిట్లనియె.

—(§) శ్రీరామచంద్రునితో విశ్వామిత్రుఁడు పల్కుట (§)—

జ్ఞానవంతులలో శ్రేష్ఠుండవైనయో శ్రీరామచంద్రా! నీస్వకీయమైన సూక్ష్మబుద్ధిచేత నే సర్వంబును దెలుసుకొన్నావు. కావున నీకుఁ దెలుసుకొనఁదగినదేదియు మఱి లేదు. ఇందుకేమియు సందేహములేదు. భగవంతుండును వ్యాసపుత్త్రుండును నగు శ్రీశుకుని బుద్ధివలె నీబుద్ధియుఁ దెలుసుకొనఁదగిన వస్తువును దెలుసుకొనినదైనను ఒక్క విశ్రాంతిమాత్రము నపేక్షించుచున్నది. అని విశ్వామిత్రుండు పల్కఁగా శ్రీరామచంద్రుండిట్లనియె. ఓభగవంతా! భగవంతుండును వ్యాసపుత్త్రుండు నగు శ్రీశుకుని బుద్ధి తెలుసుకొనఁదగిన యాత్మవస్తువునందు ముందుగా విశ్రాంతినొందక తరువాత నెట్లు విశ్రాంతినొందినదో యానతీయవలయునని శ్రీరామచంద్రుండడుగఁగా విశ్వామిత్రుండు చెప్పనారంభించెను. ఓ శ్రీరామచంద్రా! నీచరిత్రముతో సమానమైనట్టియు, వినినవారి కల్లను జన్మనాశకరమైనట్టియు, నాచేఁ జెప్పఁబడెడి వ్యాసపుత్త్రుఁడగు శ్రీశుకుని వృత్తాంతంబంతయు నాకర్ణింపుము.

—(§) శ్రీశుకవృత్తాంతము (§)—

ఓశ్రీరామచంద్రా! మహాత్ముఁడగు శ్రీశుకుండీలోకవ్యవహారంబనెడి! మాలిన్యంబును గుఱించి మదిని విచారించుచుండఁగా సాధుబుద్ధిగల యా శ్రీశుకునకు నీకువలె స్వబుద్ధియందు వివేకముపుట్టఁగా నట్టివివేకముచే నా మహాత్ముఁడు చిరకాలమాలోచించి తనంతటతానే సత్యమైనవస్తువే దానిని పొందినప్పటికిని యుపదేశములేక నేస్వయముగాఁ దెలుసుకొన్నందునఁ బరమాత్మవస్తువునందు విశ్రాంతియనఁగా సుఖస్థితిని బొందనిమనస్సుగలవాఁడై యిదియే ఆత్మవస్తువని నమ్మకము నుబొందడాయెను. కాని యతని చిత్తంబు ఆపదలయం దెంతమాత్రమును చలించకుండ విస్తారమైనరచనావిశేషములుగల భోగములవలన చాతకపక్షి వర్షధారలవలన నువలెను మళ్లి యూరకుండెను. అంతట నొకనాఁడు సత్యసంప్రజ్ఞ గలయాశుకమునీంద్రుఁడు మేరుగిరియందు నేకాంతస్థలమందున్న తనతండ్రియగు వ్యాసమహాముని భక్తిచే నమస్కరించి ఓమునీంద్రా! యీసంసారాడంబరం బెట్లుగాఁ బుట్టినది? ఎట్లు శాంతించుచున్నది? ఎవని కెంతపర్యంతముండును? ఎప్పుడు పోవుచున్నది? ఇదియంతయుఁ దెలియఁ జెప్పుమని యడుగఁగా వ్యాసమునీంద్రుండిట్లనియె. ఓపుత్త్రికా! నిస్సారమైనసకలదగ్ధసంసారము స్వవికల్పమనఁగా మనస్సంకల్పమువలన నేపుట్టినది. కావున నట్టిస్వవికల్పమనఁగాఁ జిత్తవృత్తియొక్క క్షయమువలన నే క్షీణించుచున్నది. ఇది నిశ్చయము. అనియిట్లు సమాధానము చేయఁబడినట్టియు, సర్వజ్ఞుఁడైనవ్యాసమునిచే పరిశ్నను

సార్థంబుగాఁ జెప్పఁదగినదంతయు స్వచ్ఛముగాఁ జెప్పఁబడినది. పిమ్మట నాశ్రీశుకుండు పూర్వమందిది స్వయముగా నే నెఱింగినదే యని తండ్రివాక్యమును శుభమైనబుద్ధిచే సాదరంబుగా మన్నించ డాయెను. పిమ్మట భగవంతుఁడైన వ్యాసమునియు నుదనపుత్త్రునియభిప్రాయమిట్లున్నదిగదా యని తెలిసికొని యోపుత్త్రికా! నీవడిగినప్రశ్నకుఁ దగినట్లుత్తరమును చెప్పుటకు నేనావస్తువును వాస్తవముగా నెఱుఁగనని పల్కి భూతలంబున జనకుండనెడి మహారాజుగలఁడా మహాత్ముఁడు తెలియఁదగినదంతయు నుయథార్థముగాగుఱు తెఱుఁగును. కావున నీవా నరపతిదరికిఁ జరిగెదవేని యతనివలన సకలాభీష్టములను బొందఁగలవని తన తండ్రియగు వ్యాసమునీంద్రుఁడు వల్కఁగా నాశ్రీశుకుండు మేరుగిరినుండి భూతలంబుననున్న మిథిలాపట్టణము నొంది ద్వారమందు నిలిచియుండఁగా ద్వారపాలకులు జనకమహారాజాసన్నిధికరిగి వ్యాసమునిపుత్త్రుఁడైన శ్రీశుకుండరుదెంచి ద్వారమందు నిలిచియున్నాఁడని విన్నవింపఁగా నజ్జనకుండావాక్యమును విని తత్త్వజిజ్ఞాసకొఱకు శుకుఁడొక్కరుండును వచ్చియున్నాఁడుగాఁ బోలునుండనిమ్మనియు నాదరణముగాఁ బల్కి యేడుదినంబులూరకుండి పిమ్మట సేవకులచే నతని నితనగృహాంగణమును బ్రవేశింపఁజేసి మఱియేడుదినంబులు నిశ్శంకగా నునిచియాశుకుండు సంతోషముగా నేయున్నసంగతిని దెలుసుకొనియటుపైనతని నితనయంతఃపురమును బ్రవేశింపఁజేసి యచ్చట సుఖంబుగానుండఁజేసి మఱి యేడుదినములవరకును తానుకనుపడకుండి యచ్చట యౌవనవతులగు యువతులచే తత్భోజనభాజనాదులవలనను, సకలరాజభోగంబులవలనను, ముఖజితపూర్ణచంద్రుఁడగు నాశుకమునీంద్రుని లాలనచేయించుచుండెను. అట్లు కావించుచున్నప్పటికి నాసుఖదుఃఖసంచయంబులు, నాభోగంబులు, నాయువతీవిలాసంబులును, పిల్లవాయువులు దృఢముగానున్న పర్వతమును గదలింపఁజాలనట్లు శుకమునిమనంబును కదలింపఁజాలవయ్యెను. ఆశుకుండు నన్నిటియందు నుసమ్ముండై స్వచ్ఛమైన మనస్సుగలవాఁడై మిక్కిలి సంతోషయుక్తుఁడై నిర్మలమైన పూర్ణచంద్రుఁడువలెనుండెను. అట్లు పరీక్షింపఁబడినస్వభావంబుగల్గినట్టియు, నిరంతరసంతుష్టచిత్తుఁడైనట్టియు, వ్యాసపుత్త్రుండగు శుకమునీంద్రుని జనకమహారాజారాధించి గౌరవించి నమస్కరించి యిట్లనియె. నిశ్శేషంబుగా విడువంబడిన నిఖిలజగత్కార్యంబులు గల్గినట్టియుఁ, బొందఁబడిన సకలమనోరథంబులును గలయోశుకమునీంద్రా! నీవు సుఖంబుగా వచ్చితివిగదా. ఎచ్చటనుండి నీరాక? నీకోరిక యేమి? అని యడుగఁగా నాశుకయోగీంద్రుండిట్లనియె. గురుండైన యోమహారాజా! యీసంసారాడంబరంబెట్లు పుట్టినదో, ఎట్లు శాంతించుచున్నదో, దానివాస్తవము శీఘ్రంబుగా నాకొఱకు తెలియవలయునని కోరఁబడిన యీజనకమహారాజాచేతను గూడ మహాత్ముఁడైన వ్యాసమునిచే మున్నె వాక్యము చెప్పఁబడినదో, ఆవాక్యమే చెప్పఁబడియె. శుకమునీంద్రుఁడావాక్యమును విని యోమహాత్మా! నా వివేకబలమువలన మున్ను స్వయముగా నేను దెలుసుకొనినదేదో యదియే నాతండ్రిచేఁ బలుకఁబడినది. వేదవేత్తలలో శ్రేష్ఠుఁడవైన నీచేతను గూడ నదియే పలుకఁబడినది. ఈ వాక్యార్థమే శాస్త్రంబులయందును జూడఁబడుచున్నది. ఎట్లనిన నిస్సారమైన యీదగ్ధసంసారము స్వవికల్పంబువలన నేపుట్టి స్వవికల్పక్షయంబువలన నశించుచున్నది. ఇదియే నానిశ్చయము. ఓమహాత్మా! యిదియే తత్త్వమైనయో నిశ్చయంబుగాఁ జెప్పుము. చిత్తంబుచే భ్రాంతినొంది జగంబులందిరుగుచున్న నేను నీవలన నిశ్చయంబుగా విశ్రాంతినొందెదనని శ్రీశుకుండు వల్కఁగా జనకుండిట్లనియె. ఓమునీశ్వరా! నీవు స్వయముగాఁ దెలుసుకొనినదేదో గురుముఖమువలనఁగోరి తెలుసుకొనినదేదో దానికన్న వేఱే నిశ్చయము మఱిలేదని జనకమహారాజు వలుకఁగా శుకయోగితిరుగ పల్కుచున్నాఁడు. ఓమహానుభావా! సంసారము మిథ్యాస్వరూపమైనదెట్లు? స్వవికల్పంబువలనఁ బుట్టుటయు, వికల్పక్షయం

బువలన క్షీణించుటయుఁ గల్గుచున్నది. కానియిట్లు వృథముగానున్న యీసంసారంబునకు వికల్పంబు వలనఁ బుట్టుటయు, వికల్పక్షయంబువలన క్షీణించుటయు, నెట్లనియు, నిట్టిసంసారంబునకు మిథ్యాత్వం బెట్లుగాననియు నడుగఁగా జనకమహారాజు పల్కుచున్నాఁడు.

—(‡)పరమాత్మస్వరూపము.(‡)—

ఓమునీంద్రా! దేశకాలవస్తువులచే నపరిచ్ఛిన్నమైనట్టియు, నవఁగా నొకదేశమందున్నదనియు, నొకదేశమందు లేదనియు, నొక కాలమందున్నదనియు, నొక కాలమందు లేదనియు, నొకవస్తువునందున్నదనియు, నొకవస్తువునందు లేదనియు, నిట్టి భేదములేకుండ నన్నిటియందును సమముగా వ్యాపించియున్నదని తాత్పర్యము. మఱియు సర్వవ్యాపకమైన జ్ఞానమే స్వరూపముగాఁ గల్గినట్టియుఁ, బరమపురుషుఁడయిన యొక్క పరమాత్మయే యున్నది గాని యీ కాలాదిస్వరూపమైన ప్రపంచం బెంత మాత్రంబును లేదు. అందువలనఁ బరమాత్మకంటె నన్యమైన సంసారంబు మిథ్యాభూతంబు కావున వికల్ప మాత్రంబువలనఁ గల్పింపఁబడుటయు, వికల్పక్షయంబువలన క్షీణించుటయు, నిశ్చయము. అనఁగా స్వకీయమైన సంకల్పమే బంధంబనియు, సంకల్పక్షయంబే మోక్షంబనియును తాత్పర్యము. మహాత్ముఁడవైన యోసీ సకలభోగంబులవలనను, భోగ్యరూపమైన దృశ్యంబువలనను, విరక్తి కలిగినదో యట్టినీచేఁ దెలియఁదగిన యాత్మవస్తువు స్ఫుటముగాఁ దెలుసుకొనఁబడినది. కావున నంతటను పరిపూర్ణమయి నమనస్సుగల నీచేఁ బొందఁదగినపంతి యుఁ బొందఁబడినది. ఓబ్రహ్మోత్తమా! నీవీదృశ్యమునం దెంత మాత్రము సక్తుండవు కావు. కావున ముక్తుండవైనవి యిఁక భ్రాంతి విరహితుఁడవు. ఓశుకమునీంద్రా! నీవు సర్వసాక్షివి. పరిపూర్ణమైన పరమాత్మస్వరూపుఁడవు. కావున నీమనస్సు నకు దృశ్యాదృశ్యంబులును, బాహ్యాభ్యంతరంబులు నిండు రంతైనను స్ఫురించుచున్నను నీవట్టి దృశ్యములననుసంధానము చేయక పరిపూర్ణుఁడవై యుండవలయు. అనియిట్లు మహాత్ముఁడైన జనకమహారాజుచే శుకయోగీంద్రుఁడు శిక్షితుఁడై స్వస్థమైన పరమాత్మవస్తువునందు నిర్వికల్పుఁడై చిరకాలము సుస్థిరముగా విశ్రమించి పిమ్మట ననఘుండై శరయాశుకయోగీంద్రుఁడు శోకమును, భయమును, ఆయాసమును, ఏవిధమైనయిచ్ఛలును లేనివాఁడై సకలసంశయంబులను ఛేదించి సమాధితోఁ గూడ మేరుగిరిశిఖరంబునఁ జేరి యచ్చట పదివేలసంవత్సరంబులు నిర్వికల్పసమాధియందుండి, సైతహితంబైన దీపంబువలె నాత్మయందు శాంతిఁ బొంది సంకల్పంబనెడి కళంకలేశమైనను లేనివాఁడై తుష్టంబును, పావనంబునగు నాత్మపదంబునందు సముద్రంబునందు జలకణంబులవలె నిర్వాపనుఁడై యేకత్వంబునొందెను. అనియిట్లు విశ్వామిత్రుఁడు శ్రీరామచంద్రునుద్దేశించి యిట్లనియె. ఓశ్రీరామచంద్రా! వ్యాసపుత్రుఁడగు శ్రీశుకునకే ప్రకారముగా సంశయరూపమైన కళంకము పోవుటమాత్రము పయోగించినదో నీకు నాప్రకారంబుగా సంశయరూపమగు కళంకము పోవుటమాత్రమే యుపయోగించుచున్నది. ఓశ్రీరామచంద్రా! సంపూర్ణమైన భోగసమూహంబు నగుతించియైననిమనస్సు ఎంతమాత్రమును చలించకుండ నుండుటయే తిగలదో యిదియే తెలియఁబడిన యాత్మవస్తువుగలయామనస్సుయొక్క లక్షణమనియెఱుంగుము. నిశ్చయము. మఱియు నజ్ఞానమువలనఁ బుట్టినబంధము విడువని నిరంతరభోగవాంఛచే మిక్కిలి దృఢమగుచున్నది. అట్టిభోగవాంఛ శాంతి పొందఁగా నాబంధము క్షీణించుచున్నది. కావున నోశ్రీరామచంద్రా! ప్రాప్తిలచే సకలపదార్థములయందును గలవాసనలయొక్క వృద్ధియే బంధమనియు, నట్టివాసనలయొక్క తనుత్వమనఁగా క్షీణత్వమే మోక్షమనియును, జెప్పఁబడుచున్నది. మఱియు తపస్సు వ్రతములు మొదలైననియమకారణములు వివాగా నెవనిమనస్సునకు భోగంబులు రుచింపకుండనున్నటుండునో వాఁడు జీవన్ముక్తుఁడగుచున్నాఁడనివి

శ్వామిత్రుఁడుపల్కెను. పిమ్మటసభలోనున్న సిద్ధులుపల్కుచున్నారు. ఓమునీంద్రులారా! శ్రీరామచంద్రుఁడుస్వయముగాఁ దెలుసుకొనినదేదో యిదియేపరమాత్మవస్తువనియాత్మవేత్తలవలన వినినయంత[illegible]చిత్తవిశ్రాంతినొందఁగలఁడు. కావునమహాత్ముఁడైనయీశ్రీరామచంద్రుని చిత్తవిశ్రాంతికొఱకు[illegible]ఁడును, భగవంతుఁడును, రఘువంశపురాజులకెల్లప్రభువును, కులగురుఁడును, సర్వజ్ఞుఁడును, సర్వసాక్షియు, నిర్మలమైనత్రికాలజ్ఞానముగలవాఁడును, నగునీవసిష్ఠమహామునితగినయుక్తులచేస్వయముగాయోగమునుపదేశింపఁదగినవాఁడనిసిద్ధులుపల్కఁగావిశ్వామిత్రుఁడుపల్కుచున్నాడు. భగవంతుండవైనయోవసిష్ఠమునిశ్రేష్ఠా! మనసయొక్కవైరమునివారించుటకొఱకును, మనముతోఁయుపశమనొందుటకొఱకును, మహాత్ముఁడును, భగవంతుఁడునైనబ్రహ్మదేవునిచే మున్నుపదేశింపఁబడినవిస్తారమైనయేజ్ఞానముగలదోదానినిప్పుడు నీవుజ్ఞాపకముచేసికొమ్ము. ఇప్పుడామహనీయజ్ఞానంబు నసితతేజోయుక్తుఁడును, విరక్తుఁడును, భక్తుండును, కుతూహలసక్తుఁడును, నగునీశ్రీరామచంద్రునకుపదేశింపుము. సాధువైనయోమహాత్మా! వైరాగ్యమునొందినట్లు శ్రేష్ఠుఁడైనశిష్యునకెదియుపదేశింపఁబడుచున్నదో అదియేజ్ఞానము. అదియేశాస్త్రము. అదియేవిశేషనిపుణత. అట్లుగాకశిష్యుఁడుగానివానికిని, విరక్తుండుగానివానికి, నేమియుపదేశించిననదికుక్కచర్మపుత్తిత్తిలోఁబోసినగోక్షీరమువలెనపవిత్రతనొందుచున్నది. అనియిట్లుయుక్తంబుగావిశ్వామిత్రుఁడుపల్కుచుండఁగా వ్యాసనారదాదిమహర్షిబృందములునిదియేసాధువిదియేసాధువనిపల్కిరి. పిమ్మటనద్దశరథమహారాజుయొక్కపురోహితుఁడునున్నట్టియు, విశేషమైనబ్రహ్మతేజస్సుగల్గినట్టియు, బ్రహ్మపుత్రుఁడైనట్టియు, బ్రహ్మవర్చస్సుగలట్టియు, భగవంతుఁడైనట్టియు, మునిశ్రేష్ఠుఁడైనవసిష్ఠమహాముని యిట్లనియె. ఓమునివరా! నీవుపల్కినప్రకారముతప్పకుండఁజేయుచున్నాను. ఎట్టిసమర్థుఁడైనప్పటికిని సత్పురుషవాక్యమునతిక్రమించుటకెవఁడుసమర్థుఁడగుచున్నాఁడు? మహానుభావుఁడైనబ్రహ్మదేవునిచేనిషధపర్వతమందు సంసారభ్రాంతిశాంతినిమిత్తమై పూర్వమునందే జ్ఞానముపదేశింపఁబడినదో, పూర్ణమైనయాజ్ఞానమంతయునఖండముగాజ్ఞాపకమున్నదనిమహాత్ముఁడైనవసిష్ఠమహాముని యానతిచ్చి పరికరబంధంబొనరించియీగపట్టికనుద్ధరించుటచేవిజృంభించినవిశేషమైనముఖకాంతిగలవాఁడై యాశ్రీరామచంద్రునియజ్ఞానోపశాంతికొఱకుపరమపదప్రాప్తికరంబగుజ్ఞానము నుపదేశింపనారంభించెననిశ్రీవాల్మీకిమహాముని శిష్యుఁడైనభరద్వాజమునితోనిట్లనియె.

ఇదిశ్రీదూర్వాసాన్వయపారసమిత్రి, శ్రీవేంకటనారాయణశాస్త్రిపుత్త్రి, తత్సద్భ్రా.
శ్రీసుందరరామశాస్త్రిభ్రాతృ, సూర్యనారాయణసోమయాజినామధేయ
విరచితంబగు సంసారతరణివితరణమనువాల్మీకీయవాసిష్ఠరామా
యణ వచనకావ్యంబునందలవైరాగ్యప్రకరణంబునఁ
దృతీయసర్గముసంపూర్ణము.

—:§(÷)§:—

ముముక్షుప్రకరణ ప్రారంభము.

ఓభరద్వాజా! ఆవ్యాసనారదాదిబ్రహ్మమునిసమాజమునందు సకలమునిగరిష్ఠుండగు సర్వశిష్ఠ

మునిశ్రేష్ఠుండు రవికులజలధిపూర్ణచంద్రుండగు శ్రీరామచంద్రునుద్దేశించి పలుక నారంభించెను.

వసిష్ఠమునీంద్రుండు శ్రీరామచంద్రున కుపదేశించుట.

ఓ శ్రీరామచంద్రా! ఈసంసారంబునందు సకలజనులును యథావిధిగా ననుష్ఠింపఁబడిన పురుషప్రయత్నంబువలననే దృష్టమనఁగా నిహలోకము, అదృష్టమనఁగాఁ బరలోకము, ఇహపరలోకసాధనంబులయిన సకలప్రయోజనంబులను బొందుచున్నారు. అట్టిపురుషప్రయత్నంబు శాస్త్రీయంబనియు, అశాస్త్రీయంబనియును, రెండువిధంబులుగా నుండును. అందు నశాస్త్రీయంబైన పురుషప్రయత్నంబనర్థముకొఱకును, శాస్త్రీయమైన పురుషప్రయత్నము పరమార్థముకొఱకును నుపయోగించుచున్నది. కావున బాల్యప్రభృతి నభ్యసింపఁబడిన శాస్త్రంబులు, సత్పురుషసాంగత్యము మొదలైన గుణగణంబులచేఁ బురుషశ్రేష్ఠుండు శీఘ్రంబుగా స్వార్థసిద్ధిని బొందుచున్నాఁడని వసిష్ఠమహామునివల్కఁగా శ్రీరామచంద్రుఁడు సవినయసాంద్రుఁడై యిట్లనియె. ఓ మునీశ్వరా! పూర్వజన్మమందైన మలినవాసనయనఁగా నజ్ఞానముతోఁ గూడినవాసనయని తాత్పర్యము. అట్టిమలినవాసనాజాలము నన్నేరీతిగా నడిపించుచున్నదో యారీతిగా నేనడుచుచున్నందున దానికి దాసుఁడనగుటచే దీనుఁడనైన నేను స్వయముగా నేమిచేయఁగలనని శ్రీరామమూర్తి విన్నవింపఁగా వసిష్ఠమహాముని యిట్లనియె. ఓ శ్రీరామా! పూర్వజన్మమందైన మలినవాసనాజాలము ప్రబలమైనదన్న హేతువుచేతనే నీవు స్వప్రయత్నపూర్వకమైన పురుషప్రయత్నముచేత శాశ్వతమైన శ్రేయస్సును పొందఁగలవుగాని యితరసాధనంబులవలనఁ బొందఁజాలవు. పూర్వజన్మవాసనాజాలము శుభమైనదనియు, నశుభమైనదనియును, రెండువిధములుగ నుండును. నీకవి రెండును గలిసియున్నవందులో నొకటియై యుండును. అందు శుభవాసనయే నిన్నుఁ బొందినదైన నీవా శుభవాసనచేతనే యప్రయత్నముగా నే శాశ్వతమైన స్వకీయాత్మస్థానమును శీఘ్రముగాఁ బొందింపఁబడఁగలవు. అట్లుగాక యశుభవాసనయే నిన్ను బాధింపుచున్నదైన నాయశుభవాసన నీవలన స్వప్రయత్నంబుచే జయింపఁబడఁదగినది. అనఁగా నీవాసనలు శుభములనియు, నశుభములనియు, శుభాశుభములనియు, మూఁడుపక్షములుగ నుండు. అందు శుభపక్షమందు ప్రయత్నము వినాగానే శ్రేయస్సునొందఁగలవు. అశుభపక్షమందు ప్రయత్నంబుచే నాయశుభవాసనను జయింపవలయును. శుభాశుభపక్షమందు నశుభంబును శుభమార్గంబునఁ బ్రవర్తింపఁజేయవలయును. ఎట్లనిన శుభాశుభవాసనారూపమైన నదిరెండైన శుభాశుభమార్గంబులచేఁ బ్రవహించుచున్నదైనయందులో నశుభవాసనారూపమైన నది స్వకీయమైన పురుషప్రయత్నంబుచే శుభమార్గంబునందు ప్రవహింపఁజేయఁదగినది. మఱియు బలవంతులలో శ్రేష్ఠుండవైన యో శ్రీరామచంద్రా! అశుభవాసనయందుఁ దగులుకొనిన నీమనస్సును పురుషార్థనిమిత్తమైన బలంబుచేతను, పౌరుషసాధనంబుచేతను, శుభములయందు మరలింపుము. అట్లు శుభమందుఁ దగిలిన మనస్సు నందువల్లనుండి మళ్లించఁగానే యునికిపట్టేమియును లేనిదై తిరుగుచున్నదంటే వేని వినుము. పట్టు లేకుండ నడువఁజాలని శిశువునకు రెండువైపులను రెండుచేతులు పట్టుకొని నడిపించుచుండఁగా నొకవైపుపట్టు తప్పించినప్పుడాశిశువు రెండవవైపును గట్టిగాఁ బట్టుకొని నడచినట్టుగానే మనస్సుగూడ శుభాశుభవాసనల నవలంబించి నడుచుచుండఁగా నందులోన శుభవాసనను పౌరుషప్రయత్నంబుచే మళ్లించఁగానే యితరమైన శుభవాసననే గట్టిగా నవలంబించుచున్నదిగాని నిరాలంబముగాఁ దిరుగదు. కావున నీమనస్సు నశుభవాసననుండి మరలింపుము. ఓ శ్రీరామచంద్రా! యాప్రకారముగా మనస్సును మరలించునపుడు తొందరపడక మెల మెల్లగా మళ్లింపుము. ఎట్లనిన శుభమునకల్కభించినదైన సుఖముగల్గుచున్నదనియు, నశు

భమునవలంబించినట్టైనదుఃఖములు గలుగుచున్నదనియును, శుభాశుభధర్మంబులనుసమంబుగా గనఁబఱచి యుండుట దుఃఖంబునొందక సుఖమునొందుమని బోధించి చిత్తంబనెడి బాలకుని బ్రయత్నముచే మెల మెల్లగా మఱల్పుము. శత్రుమర్దనుఁడవైనయో శ్రీరామచంద్రా! యిట్లు చిరకాలాభ్యాసవశంబున శుభవాసనాజాలమేనీకప్పుడుదయించుచున్నదో అప్పుడభ్యాసమునకు సాఫల్యమని యెఱుంగుము. మఱియు నిట్లుదయించుచున్న వాసనలలో నిది శుభవాసనయనియు, నిదియశుభవాసనయనియును తెలియఁబడక సందేహముగల్గినట్లైన శుభవాసననే వృద్ధిఁ బొందింపుము. ఈశుభవాసనయొక్క వృద్ధియందే దోషముండదు గావున పరమాత్మసాక్షాత్కారపర్యంతము నీశుభవాసననే యభ్యసింపుచుండవలయును. ఓ శ్రీరామచంద్రా! నీ వెంతపర్యంతము పరిపక్వముగాని మనస్సుగలవాఁడవగుచున్నావో, యేదివరకును తెలియఁబడనితత్త్వముగలవాఁడవగుచున్నావో ఆదివరకును గురువులవలనను, శాస్త్రంబులవలనను, నిశ్చయింపఁబడినమార్గమునవలంబించియుండుము. అనఁగా శుభవాసననవలంబించియుండుమని తాత్పర్యము. ఓ శ్రీరామచంద్రా! నీవు పరిపక్వమైన యంతఃకరణగలవాఁడవయ్యెను, నిశ్చయముగాఁ దెలియఁబడినపరమాత్మవస్తువుగలవాఁడవయ్యెను, నేవిధమైనమనోవ్యథలును లేనివాఁడవయ్యెనటుపిమ్మట నీశుభవాసనను విడిచిపెట్టుము. ఓ శ్రీరామచంద్రా! అతిమనోహరమైనట్టియు, సాధులచే సేవింపఁబడుచున్నట్టియు, నేశుభకర్మముగలదో ముందుగాదానినవలంబించి జ్ఞానియొక్క యేభావబుద్ధిగలదో యనఁగా బరమాత్మస్వరూపుఁడైన తానంతటనుపూర్ణుఁడైయున్నానన్న మహాసత్త్వనవలంబించియున్న యేపరిపూర్ణబుద్ధిగలదో ఆట్టిమహాసత్త్వావలంబినియగుపరిపూర్ణబుద్ధిచే నీమనస్సును సకలదుఃఖరహితమైన బ్రహ్మపదంబును బొందించి పిదప నట్టి శుభకర్మమునుగూడ విడిచిపెట్టి సుఖముగానుండుము. మఱియు తిరుగ స్మరింపఁబడకుండనుండునట్లుగాఁ జిత్తంబునందు సంసారభావనలను విడిచిపెట్టి యుదారమైనబుద్ధిచేఁ జిత్తమునకు కామాదివికారశూన్యతారూపమైనశమంబును, ఆశానివృత్తిరూపమైనసంతోషంబును, పూర్ణంబుగా భావించుచుఁ బూర్వోత్తరవాక్యములయందుగలయర్థంబులు విచారించుటవిషయమై చిత్తంబునాదరంబుగల్గునట్లుగాను, ఏకప్రకారంబుగానున్న శ్రవణేచ్ఛగల్గునట్లుగాను, కావించి యాత్మానుసంధానంబుగల్గి సంసారభావనలను తిరుగ గ్రహించకుండనుండుటకొఱకు పరమేష్ఠియను బ్రహ్మచేమున్ను నాకుపదేశింపఁబడినట్టియు, సకలదుఃఖక్షయకరంబైనట్టియు, బుద్ధినిమిక్కిలియూరడింపఁదగినట్టియు, శ్రేష్ఠమైనతత్త్వమార్గమును జెప్పుచున్నాను. వినుమనివసిష్ఠమహామునివల్కఁగా శ్రీరామచంద్రుండిట్లనియె. బ్రహ్మాత్మజుండవైనయోమహాత్మా! పూర్వమునందేకారణంబువలన బ్రహ్మదేవుని చేనీకో జ్ఞానముపదేశింపఁబడినదో, యాజ్ఞానమును నీవెట్లుపొందితివో యావృత్తాంతంబంతయును సవిస్తరంబుగా నానతీయవలయునని శ్రీరామమూర్తి వేఁడఁగా వసిష్ఠమహామునియిట్లనిరి.

వసిష్ఠమహాముని బ్రహ్మోపదిష్టమైనజ్ఞానమును దెల్పుట.

ఓ శ్రీరామచంద్రా! అనంతవిలాసస్వరూపుఁడైనట్టియు, ననఁగా నాకాశాదిప్రపంచస్వరూపమైనయేవిలాసములుగలవో అట్టిసకలవిలాసస్వరూపుఁడని తాత్పర్యము. సమస్తవస్తువులను బొందియున్నట్టియు, నన్నిటికిని స్థానమైనట్టియు, నన్నిటియందును తానే ప్రకాశించుచున్నట్టియు, నెన్నటికిని నాశనములేనట్టియు, నొకానొకచిదాకాశము ప్రకాశించుచుండెను. స్పందమనఁగా జలనముతోఁ గూడినవ్యవహారకాలము. అస్పందమనఁగా నిశ్చలమైనసమాధికాలము. ఇట్టి స్పందాస్పందములయందు సమత్వంబునొంది యేకరీతిగానున్నట్టియనఁగా సృజించుదమనెడియిచ్ఛాశక్తితోఁ గూడ

నప్పటికివినిశ్చలముగానున్నందున నేనీరీతిగానున్న ప్రతితాత్పర్యము. అటువంటిదాకాశమువలన శ్రీమహా విష్ణువుదయించెను. అనఁగాసృజించుచున్న యిచ్ఛాశక్తియేమాయ గావుననామాయతోఁగూడినప రమాత్మయేవిష్ణువాయెనని తాత్పర్యము. ఆవిష్ణువుయొక్క హృత్పద్మమువలనఁబరమేష్ఠి యుద్భవించెను. మనస్సువికల్పజాలమునుసృజించినట్టుగా నాబ్రహ్మయును నానాభేదంబులతోఁగూడిన సకలజగంబులను సృజించియందునానాదుఃఖంబులచేతనువ్యాప్తమైయున్న యీభారతవర్షమునందున్న సకలజనులదుఃఖం బులనుజూచి సకలలోకేశ్వరుఁడైనయాబ్రహ్మదేవుఁడు పుత్త్రీదుఃఖంబువలనఁదండ్రివలెమిక్కిలి కరు ణాయత్తచిత్తుండైదిక్కులేనట్టియు, స్వల్పాయువులైనయీజనులయొక్క దుఃఖనాశకరమైనదియేది యనియేకాగ్రచిత్తుఁడై క్షణమాత్రమాలోచించిపిమ్మటతపస్సును, దానంబులును, జపంబును, తీర్థ యాత్రలును, మొదలైనవిన్నోత్తుగాదుఃఖమునుపోఁగొట్టఁజాలవనియాలోచించి నిశ్చయంబుగా నిఖిలదుః ఖంబులనుపోఁగొట్టఁదగినజ్ఞానమును ప్రకటింపఁజేయఁదగినదనినిశ్చయించియాబ్రహ్మదేవుఁడు పద్మాసనంబు నఁగూర్చుండితనమనస్సుచేసంకల్పించి యీనన్నుఁబుట్టించినవాఁడాయెను. పిమ్మటఁగమండలంబును. జపమాలనుతాల్చిపుట్టిననేనుకమండలంబును, నక్షమాలనుధరించినట్టియు, సకలలోకనాథుఁడైనయా బ్రహ్మదేవునకుసాష్టాంగదండప్రణామంబులాచరించి గోత్రనామంబులుచ్చరించుచుఁబాదంబుల గ్ర హించుటయున్నివానసముఁబడెను. గానన్ యఖిలపాదంబులుగావించితిని. పిదపనాతండ్రియగుబ్రహ్మ దేవుఁడు పుత్త్రికా! యిటురమ్మనితనపద్మాసనముయొక్క యుత్తరభాగమున నన్నుఁగూర్చుండఁజే సియెట్టిజ్ఞానముగలవానికైననుపదేశముచేయనిదే జ్ఞానసిద్ధికాదనియు, నాకుజ్ఞానమునుపదేశింపఁదలఁ చియు, తనకుపదేశింపుమనిశిష్యుఁడుకోరకుండనుపదేశింపఁగూడదనియు, నేనుసహజమైనజ్ఞానముగల వాఁడనైనందుననట్లుప్రార్థింపననియు, నాకజ్ఞానమునుగలుగఁజేసినట్లైన నట్లు ప్రార్థించుచున్నానని యును, నిశ్చయించియావిధిచేనేనీవిధిగాశపింపఁబడితిని. ఎట్లనిన. ఓపుత్త్రికా! నీమనస్సుమర్కట మువలెనువాలార్తమాత్రముచలించుచుండుగాక యనియు, నిర్మలమైనదర్పణమునుముఖమువలనఁబుట్టి నయావిందయావరించి యాదర్పణముయొక్క నిర్మలత్వము నాచ్ఛాదించునట్లుగానిర్మలజ్ఞానముగలనీమన స్సుమువాలార్తమాత్రము జ్ఞానమావరించినీజ్ఞానముయొక్క నిర్మలత్వము నాచ్ఛాదించుగాతమనియు. శపింపఁబడినవాఁడనై తత్క్షణమేసకలమైనస్వరూపజ్ఞానమును మఱచిపోయిమూఢబుద్ధిగలవాఁడనై యధమజనుఁడువలెబహుదైన్యమునొందుచు మిక్కుటమైనదుఃఖశోకంబులవల్లనఁ బరితపించుచున్న నన్నునాతండ్రియైనయాబ్రహ్మదేవుఁడుచూచి యోకుమారకా! నీవుదుఃఖశోకపీడితుఁడవైపామరుఁ డువలెవ్యర్థముగా నెందుకుదుఃఖించుచున్నావనియు, నీదుఃఖముపశమించుటకుపయోగమైనయుపా యమునిప్పుడుభక్తియుక్తుఁడవై నన్నుప్రార్థించితివేని యట్టియుపాయమునుపదేశించుచున్నానని యు, నందువలననీవత్యంతము దుఃఖజాలవిముక్తుఁడవైనిత్యసుఖముగలవాఁడవై సుఖముగానుండఁగల వనియు, నానతియగాభగవంతుఁడును భీషణసంసారభేషజుఁడునైనయాభారతీపతిపాదపద్మంబుల కతిభక్తియుక్తుఁడనైనమస్కరించి యోజగన్నాథా! మహాదుఃఖమయంబగు నీదుష్టసంసారంబెట్టు గావచ్చినదోయెట్లునశించుచున్నదోయానతీయవలయునని నేనుప్రార్థింపఁగామహాత్ముఁడైనయాపర మేష్ఠియెట్టిజ్ఞానంబుచేతానత్యంతదుఃఖరహితుండై నిత్యసుఖవంతుండైయుండెనో అట్టిజ్ఞానమునువివి స్తరంబుగానుపదేశించెను. అందువలనఁదెలుసుకొనఁబడినవేద్యవస్తువనఁగాఁదెలియఁదగినపరమాత్మవ స్తువుఁగ్రిస్వకీయమైనపూర్వప్రకృతియందున్న నన్నుగుఱించి సకలకారణుఁడును, జగత్కర్తయు, హర్తయు, నైనయాపరమేష్ఠియిట్లనియె. ఓపుత్త్రికా! నీవునన్నుశాపమువలననజ్ఞపదము నొందిఁ

సుబుద్ధిసకలజనసంసిద్ధికొఱకు మహనీయమైన యీజ్ఞానసారమునకు పృచ్ఛకుఁడవైనావు చేయఁబడితివి. ఇప్పుడు ప్రాప్తమైనయుత్కృష్టజ్ఞానముగలవాఁడవును, తాపవిముక్తుఁడవును నయితివి. కావున నీవిప్పుడు లోకానుగ్రహార్థమై భూతలమందు జంబూద్వీపాంతస్థమైన భారతవర్షంబునందుండియందు కర్మకాండపరులగువారలకుఁ గర్మయోగంబును, విరక్తులైముక్తిని గోరుచున్న ప్రాజ్ఞులకు జ్ఞానయోగంబును నుపదేశించుచుండుమని తండ్రియగుబ్రహ్మదేవునిచే నిట్లు నియోగింపఁబడియుంటిని. కావున నంతపర్యంతము నీభూతపరంపరయుండునో యాపరమేష్ఠియాజ్ఞాప్రకారముగా నంతపర్యంతంబు నిచ్చట నేయప్రమత్తుఁడనై యున్నాను. కానీ యో శ్రీరామచంద్రా! యిచ్చట నాకెట్టి కార్యమైన నేంతమాత్రమైనను లేదు. ఇచ్చట నుండవలయునని నెడి కోర్కె యేమియును లేక సేయుచున్నాను. మఱియు నహంకారమును లేనందున నిర్వికారమైనట్టియును, ప్రపంచస్ఫూర్తి లేనందున సుషుప్తి నొందినట్లున్న చిత్తవృత్తి గలవాఁడనై యవశ్యము చేయఁదగిన కార్యములను జేయుచున్నాను. కావున నేమియుం జేయనివాఁడవలె కర్మంబులచే లిప్తుండను గాక యేయున్నాఁడను. అని యిట్లు వసిష్ఠమహాముని తనయొక్క జ్ఞానోపదేశము మొదలైన కార్యంబును జ్ఞానోపదేశమునందు తనకున్న యధికారంబును నిరూపించి మోక్షశాస్త్రమును వినువానిలక్షణము మొదలైన మోక్షోపాయమును జెప్పుచున్నాఁడు.

మోక్షోపాయము.

ఓ శ్రీరామచంద్రా! ముందుగా జ్ఞానోపదేశము చేసేవాని కార్యము వలనను, సత్సంప్రదాయము వలనను, నుపదేశించుటకుఁదగినవాఁడగుటయుఁ, దగనివాఁడగుటయు, నెవ్వఁడు ప్రశ్న చేయుచున్నాఁడో వాఁడు శ్రేష్ఠమైనపృచ్ఛకుఁడని చెప్పఁబడుచున్నాఁడు. మఱియు జ్ఞానమును జెప్పునట్టి వాక్యంబుల నుపదేశించునపుడు ముందు వెనుకలయందు చెప్పఁబడిన వాక్యంబులయొక్క పూర్వోత్తరసందర్భములను సమాధానముచేసికొనఁదగిన బుద్ధిగలిగినట్టియు, నెందులకైనను నిందింపఁబడకుండను నుండెడి ప్రాజ్ఞునికొఱకు ప్రశ్న చేయఁబడిన వక్తయుత్తరమును జెప్పవలయును గాని పశుధర్మముగల యధమునికొఱకుఁ జెప్పఁదగదు. ఓ శ్రీరామచంద్రా! శమము నాత్మానాత్మవిచారంబును నిర్హేతుకసంతోషంబును, సజ్జనసాంగత్యంబును నీనాల్గును మోక్షద్వారంబున ద్వారపాలకులై యుండు

సాధనచతుష్టయము.

న్నవి. కావున మోక్షమందిచ్ఛగలవానిచే నీనాల్గింటిని ప్రయత్నంబుచే సేవింపఁదగినవి. లేక యందులో మూఁడైనను, రెండైనను, ముఖ్యముగా సేవింపఁదగినవి. ఇట్లు సేవించెనేని ద్వారమందున్న ద్వారపాలకులాటంకపరచకుండ రాజగృహమును ప్రవేశింపఁజేసినట్టుల నీశమాదులును మోక్షద్వారమందాటంకపరచకుండ మోక్షము నొందించుచున్నవి. కావున నీవన్నిటిని సేవించక పోయినను సర్వప్రయత్నములచేతనందులో నొకదానినైనను సేవించవలెను. ఇందొక్కటి వశమైనను తక్కినవన్నియు దాని యనుబంధంబువలన వశమగుచున్నవి. ద్వారపాలకులు వశమైనప్పుడు వార్త తెలియఁజేసి రాజసాన్నిధ్యంబు నొందించినట్లుగా వశమైన శమాదులును మోక్షము నొందించుచున్నవి. వశముగాని యెడల ద్వారపాలకులాటంకపరచినట్లుగా మోక్షము నొందకుండ సరికట్టుచున్నవి. ఓ శ్రీరామచంద్రా! అట్టి శమాదులెట్టివంటివేని వానికి మూలమైన ప్రజ్ఞను ముందుగా నిరూపించుచున్నాను వినుము.

ప్రజ్ఞాస్ఫూర్తి మఱి బుద్ధుల వివరము.

సజ్జనసంగతిపూర్వకంబులగు శాస్త్రములచేతను, తపస్సులచేతను, అంతరింద్రియనిగ్రహంబులచేతను, సంసారబంధవిముక్తికొఱకు ముందుగా ప్రజ్ఞను వృద్ధిఁబొందించుకొనవలయును. అట్టిప్ర

జ్ఞాదులచేత్రైవనిన గతమైనదానిని జ్ఞాపకము చేసుకొనెడి యొఱుక స్మృతియనియు, ముందురాఁగలదానిని తెలిసికొనెడి యొఱుక మతియనియు, తత్కాలమునందున్న దానిని తెలిసికొనెడి యొఱుక బుద్ధియనియును, ఈమూఁడు కాలములయందున్న వానిని తెలిసికొనెడి యొఱుక ప్రజ్ఞయనియు, వచింపఁబడుచున్నది. ఈప్రజ్ఞయే నవనవోన్మేషశాలిని యనఁగా గ్రొత్తగ్రొత్తగా వింతైనస్ఫురణచే నొప్పుచుండెడిదని ప్రతిభయనఁబడుచున్నది. ఇట్టిప్రజ్ఞయు యోగంబును మోక్షంబునకు ముఖ్యసాధనములని చెప్పఁబడుచున్నవి. ఓశ్రీరామచంద్రా! సంసారమనెడి విషవేగమువలనఁబుట్టిన విషూచికారోగము దుఃఖదాయకమైన ప్రవృత్తిరూపమగుటచే దుస్సహమైనదిగావున నట్టిరోగంబునకు గరుడమంత్రమైనట్టియును, పవిత్రమైనట్టియును, యోగమనఁగా వాయునిరోధమువలననైన చిత్తవృత్తినిరోధరూపమైనయోగముచే నటిరోగము నివర్తించుచున్నది. ఇట్టియుపాయముచే దురంతమైన యీసంసారరోగము నివృత్తి చేయఁబడనట్లైన తేసహింపశక్యముగాని దుఃఖమును బొందింపుచున్నది. ఎట్లనిన యీసంసారదుఃఖంబులముందర వాడికలగు కత్తులతో నొక్కుమారుగా నఱుకుటయు నలికలుపరేపుల రోఁగాటివ్యగా నుండునదో, యగ్నిజ్వాలలతోఁ గాల్చుటయు మంచువేఁబడినట్లు గానుండున్నదో, నిప్పులమీఁదఁ బొరలించుటయుఁ జందనము పూసినట్లుండున్నదో తీక్ష్ణమైనబాణములచేఁ గొట్టుటయు శిరస్కాలంబునందుఁ గట్టఁబడినవధారాయంత్రములచే పన్నీరు చిలుకుపులు వర్షించినట్లుండున్నదో, శిరచ్ఛేదనము సుఖనిద్రయై యుండున్నదో వాగ్బంధనాదులవలననైన మౌనము కల్యాణంబుగానుండున్నదో, పట్టణంబునందైన కోటిసుపట్టణములు చూచుచున్నట్లుగానుండున్నదో, మంత్రౌషధాదులవలన బధిరత్వంబును చిత్తవిక్షేపకరంబులగు దుర్వాక్యంబులు వినిపించకుండనుండుటవలననైన శ్రేయస్కరత్వముగానుండున్నదో యీసంసారదుఃఖములన్నియు నసచ్ఛాస్త్రవిచారంబువలన శ్రేయస్కరంబులుగా నుండున్నదో అప్పుడుమిక్కిలియాదరంబుగాఁ బరిహరింపఁబడుచున్నవి. కావున సచ్ఛాస్త్రవిచారంబును పరమాత్మసాక్షాత్కారపర్యంతమును నిరంతరమును జేయవలెను. ఇట్టిదృఢాభ్యాసంబులవలన శాస్త్రంబునకును, గురువాక్యంబునకును, స్వానుభవంబునకును, పరస్పరవిరోధము లేకుండనే కర్తవ్యమునకు గల్గుచున్నదో వానిచేతనే ప్రత్యక్షపరోక్షంబుగా నాత్మ చూపఁబడుచున్నది. కానినిరంతరాభ్యాసము లేనందున సంశయవిపరీతభావనలు గల్గుటవలన వాస్తవంబుగాఁ దెలిసికొనఁజాలక పొందెడుదారిసినబుద్ధికలవారలకు మూర్ఖత్వము గలుగఁజేయుటకీశాస్త్రముతో సరియైనశాస్త్రము మఱిలేదు. లేనాయే సాధుసంస్కారముగలవారలకైనను మూర్ఖత్వమును బోఁగొట్టుటకు దీనితో సమానమైనశాస్త్రము మఱిలేదు. ఓశ్రీరామచంద్రా! యిట్టిమూర్ఖజీవనమునకన్న నొకశరావము చేతఁబట్టుకొని చండాలవాటికయందు భిక్షమెత్తుకొనుచు జీవించుటయైనను మంచిది. కావున నట్టిమూర్ఖత్వము భిన్నమగునట్లుగా నిరంతరమీశాస్త్రము యొక్క సమ్యగ్విచారముచే మనోమార్జనంబును బాపురోనియట్టి మతంబును తనవశముఁ జేసికొనవలయును. ఓశ్రీరామచంద్రా! మోక్షమొందుటకు మనోజయంబు సంపాదించినట్టు ధనంబులును, బంధువులును, పుత్రమిత్రకళత్రాదులును, తీర్థయాత్రాదిదివ్యక్షేత్రానులును, శరీరమునుశోషింపఁజేసెడివ్రతోపవాసాదులును, నుపచరింపఁజాలవు. కావున నొక్కమనోజయమాత్రంబుచేతనే మోక్షమొందఁబడుచున్నది. కావున నోశ్రీరామచంద్రా! యింక మోక్షద్వారమందు ద్వారపాలకులైన శమాదులలక్షణమును యథాక్రమంబుగానీకు తెలిపెదనాకర్ణింపుము.

శమాదిలక్షణము.

శమశమాదులయందొకదానియందైన నాసక్తిగల్గియున్నట్లైన మోక్షద్వారంబును ప్రవేశిం

[illegible]చుచున్నాఁడు. మఱియు నష్టమగునిష్టవస్తువిషయంబైన దుఃఖమేదికలదో వర్తమానములసుభోగంబు [illegible]ను తృప్తిఁ బొందింపని తృష్ణయేదికలదో ముందురాఁగలభోగంబులవిషయమైన చింతయేదికల దో దుస్సహంబులైన యామనోవ్యథలన్నియును నిర్మలంబైనశాంతిగలచిత్తంబునందు సూర్యునియందు తమస్సువలెనశించుచున్నవి. మఱియును భయంకరములైన సింహవ్యాఘ్రములు మొదలైనట్టియు, మృదువైన పక్షులు మొదలైనట్టియును, సకలప్రాణులును తమతమతల్లులయందెట్లుగా విశ్వాసమును బొందు చున్నవో శాంతిగలవానియందు నిఖిలప్రాణులును నట్లుగానే విశ్వాసముఁ బొందుచున్నవి. మఱియు శాంతి చేఁజనుఁడెట్టిసుఖంబుఁ బొందుచున్నాఁడో సకలరోగహరంబైన రసాయనపానంబుచేతనైనను సకలరాజ్యలక్ష్మినిఁ బొందుటచేతనైన నట్టిసుఖంబునొందఁజాలఁడు. మఱియు శ్రీరామచంద్రా! యట్టిశాంతిగలవానిలక్షణమును జెప్పెదనాకర్ణింపుము.

శాంతునిలక్షణము.

ఏజనుఁడుశ్రోత్రంబులచే శుభాశుభవాక్యంబులనాకర్ణించునపుడును, నేత్రంబులచే నిష్టానిష్ట వస్తువులం జూచునప్పుడును, ఘ్రాణంబుచే నిష్టానిష్టగంధంబుల నాఘ్రాణించునప్పుడును, ఇట్లుగా భుజించునపుడును, స్పృశించునపుడును, ఖేదమోదంబులనొందకుండనుంటున్నాఁడో యతఁడే శాంతుఁ డని చెప్పఁబడుచున్నాఁడు. మఱియు మహోత్సవంబులయందును, మరణమందును, రణమందును, సెవ [illegible]సమయంబుల వ్యాకులమునొందక పూర్ణచంద్రునివలె నిర్మలమై యుంటున్నదో నిర్వికారుఁడైనయతఁడే శాంతుఁడనఁబడుచున్నాఁడు. మఱియును దపోవంతులును, యజ్వులును, మహారాజులును, గుణవం తులును, బలవంతులును, మొదలగువిశేషజ్ఞులలో శమముగలవాఁడే ప్రకాశించుచున్నాఁడు. కావున నమృతతుల్యంబైశమంబుచేనపహరింపఁదగనిదియు, పూజ్యులచే రక్షింపఁబడునదియు, సర్వోత్కృష్టంబు నైయొప్పారుశమంబునవలంబించి మహాత్ములెట్లుపరమపదంబునొందిరో సిద్ధినిమిత్తమై నీవునట్టిశ మంబు నేయవలంబించి యుండుము. మఱియు దీనికిదికారణంబని కార్యకారణభావంబు తెలియఁ గునతఁడేయాత్మ విచారంబునందధికారి గావునట్టి కార్యకారణతత్త్వజ్ఞుఁడు శాస్త్రజ్ఞానముచే నిర్మలం బయినట్టియును, బరమపవిత్రమునైనబుద్ధిచే నిరంతరము పరమాత్మవిచారము చేయవలయును. ఇట్టివి చారము చేబుద్ధివారిగలదై పరమాత్మను బొందుచున్నది. ఇందుకుసందేహములేదు. సంసారంబనెడి దీ ర్ఘరోగమునకు పరమాత్మవిచారమే మహౌషధమని యెఱుంగుము.

ఆత్మవిచారస్వరూపము.

ఓ శ్రీరామచంద్రా! ఆత్మవిచారముయొక్క స్వరూపము నిరూపించుచున్నాను వినుము. ఎట్టి [illegible] నేనెవ్వఁడను యీ[illegible]బ్ధమునకర్థమైనవస్తువేదియనియు, నీసంసారము దేహమునకా లేక యంతఃకరణ మునకా దీనికన్న వేరుగానున్న పరమాత్మకా ఎవనికి ప్రాప్తమైనదనియు, నిట్టిసంసారనివర్తకమైన యుపా యంబుతోఁ గూడ బుద్ధిమంతుఁడగువాఁడాపదనొందినప్పుడు గూడ తనమనంబునం దెల్లప్పుడు నాలో చించుచుండవలయును. ఓ శ్రీరామచంద్రా! మఱియొక విచారలక్షణమును జెప్పెదనాకర్ణింపుము. నేనెవఁడను? ఈసంసారమనెడిదోషమెట్లుగా వచ్చినది? అనియీన్యాయముచే విమర్శించుచుండవ లయును. చీకటిలోనశించనట్టియు, మెఱుపులు మొదలయిన మహాతేజస్సులచేఁ దిరుగఁగొట్టఁబడనట్టి యును, నెట్టిసమస్యమందున్న వస్తువునైనను జూచునట్టియు, నీవిచారమనెడిలోఁజూపు చీకటిలోఁ జూడలేనట్టియు, గొప్పతేజస్సులయందుప్రసరింపఁజాలనట్టియు, చాటుననున్నవస్తువును చూడలేని దియును, నైచూపుకన్న మేలుగాప్రకాశించుచున్నది. కావున నీలోఁజూపు నెప్పుడును విడువకుము.

సంతోషము.

ఓశ్రీరామచంద్రా! యిఁక సంతోషస్వరూపమును వినుము. సంతోషమే యుత్కృష్టమైన శ్రేయస్సనియు, సకలమైనభోగసుఖంబులకన్న నుత్కృష్టమైనసుఖంబనియుఁ జెప్పఁబడుచున్నది. కావున నిట్టిసంతోషము నెల్లప్పుడు పొందినవాఁడై యుత్కృష్టమైన విశ్రాంతినిఁ బొందుచున్నాఁడు. మఱియు శాంతమైనచిత్తముగలయే మహాత్ములు సంతోషమనెడి యమృతపానముచేతఁ దృప్తులైయుండున్నారో వారలకు సాటిలేనిభోగసంపదయు, ప్రతికూలమైనవిషమువలెనుండుచున్నది. ఓశ్రీరామచంద్రా! అట్టిసంతుష్టిగలవానిలక్షణమును జెప్పెదనాకర్ణింపుము. ప్రాప్తముగానివానిని గోరకయు, నప్రయత్నముగ ప్రాప్తమైన ప్రియాప్రియంబులయందు సమత్వంబునొందియు, ఖేదమోదంబులనెవఁడు పొందఁడో వాఁడే సంతుష్టుఁడనఁబడుచున్నాఁడు. మఱియు సంసారవిషయంబులవిషమైనందున నుత్కృష్టమైనసంతుష్టినిఁ బొందనిచిత్తమందు పరమాత్మజ్ఞానము గురువులచేనైన నుపదేశింపఁబడిన స్ఫటికిని మాసినయద్దమునందుముఖము ప్రతిఫలించనట్లుగా నేప్రతిఫలింపదు. కావున సౌమ్యమైనస్వభావముగలయేపురుషుండు తనకు ప్రాప్తముగానివానినిఁ గోరకుండ ప్రాప్తమైనసుఖదుఃఖంబులను నిర్వికారచిత్తంబుగా ననుభవించుచున్నాఁడో వాఁడు సంతుష్టుఁడనఁబడుచున్నాఁడు. ఓశ్రీరామచంద్రా! గుణశాలురకభిముఖంబైన మనసుచే నెవఁడలంకరింపఁబడుచున్నాఁడో అట్టిపురుషశ్రేష్ఠునిగుఱించి వరోత్తములును, మునీశ్వరులును, నిరంతరము నమస్కరించుచున్నారు. ఓశ్రీరామచంద్రా! సాధుసమాగమము సంసారసముద్రముఁ దరించుటవిషయమై యంతటను సకలోపాయంబులు దెలియుటకును వానినిఁ బొందుటకును మిక్కిలి యుపకరించుచున్నది. మఱియు మోక్షమందిచ్ఛగలవానికి సజ్జనసాంగత్యముచే నంతటను పరమాత్మపరిపూర్ణమైయున్నదన్న బుద్ధిగలుగుటవలన శూన్యస్థానంబును పరిపూర్ణత్వమునుఁ బొందుచున్నది. ఆపదయు, వైరాగ్యమునకు కారణమగుటవలన సంపదయగుచున్నది. దేహవ్యతిరిక్తమైనపరమాత్మయే తానన్న జ్ఞానముగలుగుటచే విదేహకైవల్యమొందుటకే దేహమే ప్రతిబంధకమైనందున నిట్టిదేహవియోగరూపమైనమరణము త్సవమగుచున్నది. మఱియు నతిశీతలంబైనట్టియు, మిక్కిలియున్నతంబైన మహావైభవంబునకుస్థానమైన సాధుసంగతియనెడి గంగాతో [illegible]ముగా నెవఁడు స్నానమును జేయుచున్నాఁడో యామహాత్మునకు తీర్థయాత్రలును, భూప్రదక్షిణంబులును, సకలదానంబులును, తపంబులును, క్రతువులును, మొదలైనవానిచేఁ గాఁగల కార్యంబులేమియును లేవు. ఓశ్రీరామచంద్రా! నేననెడియహంకారరూపమైనహృదయగ్రంథిని భంజించినట్టియు, సంసారసాగరమును తరించుటకుపాయములైనట్టియు, బ్రహ్మవేత్తలైనట్టియు, సర్వజ్ఞులచే నుతింపఁబడుచున్నసాధువులేగదా సకలోపాయంబులచేతను సేవింపఁదగినవారలగుచున్నారు. ఓశ్రీరామచంద్రా! సత్వగుణసాంద్రా! యీసంసారమును ఛేదించుటకు నిర్మలమైనయుపాయంబులు నాలుగుగలవు. వానినెవరభ్యసించెదరో వారలే మోహమనెడిజలంబుచే వ్యాప్తమైనసంసారసముద్రమును సుఖంబుగా తరించుచున్నారు. అనఁగా నెవరు శమాదులనభ్యసింతురో వారలు భవాబ్ధిని తరింతురని తాత్పర్యము. కావున నీవఖండమైన యీగుణలక్ష్మితోఁ గూడినవాఁడవై నాచేఁ జెప్పఁబడెడి చిత్తమోహాపహారములగు నీవాక్యంబులను సాకల్యంబుగా నాకర్ణింపుము. ఓశ్రీరామచంద్రా! యీమోక్షోపాయకథను భక్తితో నెవరు వినుచున్నారో వారికి కోరకపోయినను బలాత్కారముగా నుత్కృష్టమైనపరమాత్మబోధ మిక్కిలి సులభముగాఁ గల్గుచున్నది. మఱియు మనంబునందున్న లోభమోహాదిదోషంబులును, నిశ్శేషంబుగా క్షీణించుచున్నవి. మనంబును శరత్కాలనభంబువలెని

ఘ్మలముగానున్నది. మఱియు దైన్యము, దారిద్ర్యము, మొదలైనదోషంబులు నెడి శత్రువులట్టి దోషంబులు లేనితనయందు నేనుదీనుఁడనని, దరిద్రుఁడనని, యిట్టిభేదంబులనుగనుపరచుటచేఁ బరిపూర్ణమైనస్వాత్మయందు భేదమును గోలుగింపఁజేయుచున్నాఁడు. కావున స్వరూపమును భేదించుటకు హేతువైనయాశత్రువులు కవచముగలవారిని బాణంబులు భేదింపనట్టుగా నీమోక్షోపాయకథనువినిన వారిమర్మంబులను భేదింపలేవు. మఱియు నతిభయంకరములైన సంసారభీతులునీమోక్షోపాయకథను వినినవారిహృదయంబును లోపింపఁజేయఁజాలవు. సరేకదావారియంతఃకరణము మందరగిరిలేనిక్షీర సముద్రము విస్తరంగమై సమంబుగానున్నట్లు నిశ్చలంబైయుత్కృష్టమైన సమత్వంబునొందియుండును. మఱియు నిదివినినవారికి వైరాగ్యసంపదయు సముద్రమువలెగాంభీర్యంబును మేరుగిరివంటి స్థైర్యంబును నైయుండు. పూర్ణచంద్రునివంటిశీతలత్వంబు నుదయించుచున్నది. మఱియు నెవనిబుద్ధి సాధువృత్తిగలవారలకును, సచ్ఛాస్త్రంబులకును, విశుద్ధముగానికర్మమందుసంచరించుచున్నదై పతిసాన్నిధ్యమందున్న పతివ్రతవలె దైవవశంబున నేదిప్రాప్తమైనదానివలననే సంతోషించుచున్నదో అట్టిమహాత్ముని జీవన్ముక్తత క్రమంబుగావృద్ధిఁబొందఁగా నతఁడు శాంతించి సకలభేదంబులుగలవాఁడై వాక్యములకిట్టివాఁడని చెప్పశక్యముగాని స్వరూపముగలవాఁడగుచున్నాఁడు. మఱియు నతఁడుప్రాప్తానుసారంబుగా జీవించుచు లోకసామాన్యుఁడుగాఁ జూపట్టుచున్నాఁడుగాని యిష్టానిష్టఫలములుగల్గినప్పుడు మనస్సుచేనట్టివికారంబులనొందింపఁబడఁడు. ఓశ్రీరామచంద్రా! ప్రాప్తమగుదానిచేఁ దృప్తిబొందుచు సదాచారవిరుద్ధమైనభోగజాలంబును బరిత్యజించి సత్పురుషులచే సంచరింపఁబడుచున్న మార్గమందు సంచరించుచు, సుఖాసనంబునఁ గూరుచుండి యెచ్చటనున్న నేక్షణమందవకాశముగల్గిననాక్షణమందేసుఖముగా నాత్మవిచారమును జేయుచును, సంభవించినపుడు సజ్జనసాంగత్యమును సుచరిత్రము గల్గియుండుటయే మోక్షపదక్రమమనఁబడుచున్నది. సంసారమును శమింపఁజేయునట్టియు, సర్వోత్కృష్టమైనట్టియు, పరిపూర్ణజ్ఞానమయంబైనపరబ్రహ్మముయొక్క సాక్షాత్కారస్వరూపమైనయామహాబోధ యెవనిచేఁబొందఁబడుచున్నదో యతఁడు యోనియంత్రపీడగలజన్మంబును తిరుగనొందఁడు. ఓశ్రీరామచంద్రా! యింతసులభముగానున్న మోక్షపదమునొందఁదగిన ప్రయత్నము విషయమైభయపడి భోగంబులేరసమైనవనితలంచి భోగవశంబునొందినపాపాత్ములు తమతల్లులమలమందైనక్రిమివిశేషంబులని చెప్పఁబడుచున్నారు. కావున వాయధములు కీర్తింపఁదగినవారుకారు.

ప్రజ్ఞాసహితసాధనచతుష్టయము.

ఓశ్రీరామచంద్రా! వేదాంతశాస్త్రవిచారమును, ఉపశమంబును, సంతోషంబును, ప్రజ్ఞయు బ్రహ్మజ్ఞులసాంగత్యమును అనునీసాధనంబులతోఁగూడ నాయాకాలంబులయందు ప్రాప్తంబులగు ధర్మార్థంబుల నార్జింపుచు నెన్నటికి నశించనట్టియు, తుర్యమనఁగా జాగ్రత్స్వప్నసుషుప్తులను నీనియందభిమానముగల విశ్వతైజసప్రాజ్ఞులను అతిక్రమించినాలవదైనందున తుర్యమనేసంజ్ఞగల్గినట్టియు, జ్ఞానమేస్వరూపంబుగాఁగలపదంబునొంది యందువిశ్రాంతినొందువరకును ప్రాజ్ఞుఁడు బ్రహ్మవిచారపరుఁడైయుండవలయును. ఓశ్రీరామచంద్రా! అట్టితుర్యవిశ్రాంతినొందిశాంతుఁడై సంసారసముద్రంబును తరించినపిమ్మట బ్రదికియున్న ముబ్రదుగకపోయినను, గృహస్థుఁడుగానైనను, యతిగానైననుండునతనికి కార్యంబులు చేసినను చేయకపోయినను, వేదశాస్త్రంబులయొక్క విధినిషేధంబులచేకావలసినప్రయోజనమేమియును లేనివాఁడై మందరములేనిమహార్ణవంబువలె నిశ్చలుండై యెట్లుండదగునోయట్లుండగలవాఁడనియెఱుంగుము. ఓశ్రీరామచంద్రా! జ్ఞానమేసారంబుగాగ్రి

హింపఁజేడి పరిబుద్ధులయొక్క హృదయంబులందుండునట్టియు నాచేఁజెప్పఁబడెడి యీ జ్ఞానవిస్తారంబును సాకల్యంబుగా నాకర్ణింపుము.

జ్ఞానవిస్తారకథ ప్రారంభము.

యుక్తియుక్తమైనవాక్యము బాలుఁడువల్కినప్పటికిని గ్రహింపవలయును; యుక్తిలేనివాక్యము బ్రహ్మపలికినప్పటికి తృణమువలెఁ బరిత్యజింపఁదగినది. ఓశ్రీరామచంద్రా! యిప్పుడు నాచేఁ జెప్పఁబడెడియుపాఖ్యానజాలములయందే యేదృష్టాంతములచే నావలన నీవు బోధింపఁబడెదవో ఆయాదృష్టాంతములన్నియు సకారణంబులు నవీనిచేఁ బొందఁదగిన సద్వస్తుకారణంబును గావున బ్రహ్మోపదేశము విషయమై యేదో యొక ధర్మంబును బట్టి దృష్టాంతంబులు సామ్యంబుగాఁ జెప్పఁబడుచున్నవి కాఁబట్టి నిరాకారంబగు బ్రహ్మంబునందాకారవంతంబులగు దృష్టాంతంబు లెట్లుపచరించుచున్నవనియు, సర్వధర్మంబులవలనను దృష్టాంత దార్ష్టాంతికంబులు సమంబుగా నుండవలయుననియు, ప్రాగ్రహంబుగలవాఁడు మూర్ఖుఁడనఁబడుచున్నాఁడు. కావున నట్టిమూర్ఖవికల్పవాక్యంబులు గ్రహింపఁదగవు, మఱియు స్వస్వరూపానుభవమును పొందుటయే ఫలముగాఁ గలినట్టియు, నిష్కళంకమైనపవిత్రమైనవిశంకలవలన తనవఁ ప్రాప్తమైనసుజ్ఞానమును పోఁగొట్టుకొనఁగూడదు. నిశ్చయము. ఓశ్రీరామచంద్రా! జ్ఞానమువలన శమాదిగుణంబులును శమాదులవలన జ్ఞానంబు సరస్సువలన పద్మంబులును, పద్మంబులవలన సరస్సువలె, నన్యోన్యమును వృద్ధిపొందవలయును; మఱియు జ్ఞానము, సత్పురుషులు సంచరించెడిమోక్షమార్గక్రమము, ఒక్కమారుగా నభ్యసింపఁబడక పోయినట్లైతే అందులో నొక్కటైన సిద్ధించదు. కావున నీ రెండు నొక్కమారుగా నభ్యసింపవలయును. ఓశ్రీరామచంద్రా! యిదికీర్తికరంబును, పరమాయుర్వృద్ధిప్రదంబును, ధర్మార్థకామమోక్షంబుల నెడి చతుర్విధ పురుషార్థఫలంబుల నిచ్చునదియును గావున నీవు దీనిని వినిన తత్క్షణమే బుద్ధినైర్మల్యబలంబువలన దప్పకుండ మోక్షపదమును పొందఁగలవు. మఱియును దెలియఁదగినవస్తువును తెలిసికొన్నట్టియు, నిరంతరము నావస్తువుచే మననము చేయుచున్న మునియొక్క మనస్సు తనంతటనే విశదముగా పరమపదమును పొందుచున్నది. ఏదునంబు నఖండితంబును లిప్తంబునగు జ్ఞానము గలదో యామనంబెప్పుడు సుజ్ఞానదశను విశదపరుదు.

ఇది శ్రీదూర్వాసాస్వామసారసమిత్రి శ్రీవేంకటనారాయణశాస్త్రి

పుత్త్రితత్పదృతు శ్రీసుందరరామశాస్త్రిచ్ఛాత్రి సూర్య

నారాయణ సోమయాజినామధేయ విరచితంబగు

సంసారతరణివితరణము సువాల్మీకీయవాసిష్ఠ.

రామాయణవచనకావ్యంబునముముక్షు

ప్రకరణంబను ద్వితీయసర్గము

సంపూర్ణము.

శ్రీమత్పరమపద్మైకనిష్ఠుఁడగు వసిష్ఠమునిశ్రేష్ఠుఁడు సరసిజమిత్రగోత్రపవిత్రుఁడగు శ్రీమద్దశరథపుత్రునుద్దేశించి జగదుత్పత్తిప్రకరణమును జెప్పనారంభించి ఓశ్రీరామచంద్రా! ఈప్రకరణమునందాకాశజోపాఖ్యానంబును, లీలోపాఖ్యానంబును, కర్కటీయుపాఖ్యానంబును, ఐందవోపాఖ్యానంబును, కృత్రిమేంద్రోపాఖ్యానంబును, చిత్తోపాఖ్యానంబును, బాలోపాఖ్యానంబును, సప్తసహితశాంబరికోపాఖ్యానంబును, లవణోపాఖ్యానంబును. నను తొమ్మిదియు పాఖ్యానంబులు పరస్పర సాపేక్షగాఁ జెప్పఁబడుచున్నవి. ఈజగదుత్పత్తి మనస్సంకల్పంబుచేఁ గల్పింపఁబడు

టవలనను ఆమనంబుజీవవర్తియగుటవలననఁగా జీవమేయాత్మయనమైనదని తాత్పర్యము. గావునమందు
గాజీవస్వరూపంబు నెఱింగించెద నాకర్ణింపుము.

జీవస్వరూపనిరూపణము,

ఓశ్రీరామచంద్రా! అనుభూతికిని, వేదనంబునకును, ప్రతిపత్తికిని వేఱుగాఁ బ్రత్యక్షంబను పదంబు ప్రామాణికవాదులచేనుంచఁబడియె. అట్లుంచఁబడినప్రత్యక్షంబే మామతంబున జీవమనఁబడును. ఎట్లనఁగా ననుభూతియనఁగా బాహ్యార్థానుభవమును వేదనంబనఁగా జ్ఞానస్వరూపస్ఫురణము. ప్రతిపత్తియనఁగా నాత్మస్వరూపప్రకాశము; ఈమూఁడునొకయర్థమునె తెలియఁజేయుచున్నప్పటికిని తరతమప్రమాణమును ప్రవర్తింపఁజేయునట్టి వాదులచేఁ గల్పింపఁబడినయాయాభేదంబులవలన ననుభూతియనియు, వేదనంబనియుఁ బ్రతిపత్తియనియుఁ జెప్పఁబడియె, కావున వానినతిక్రమించిన నే వానితోఁ గూడియనుభూతిప్రత్యక్షంబనియును, వేదనప్రత్యక్షంబనియును, ప్రతిపత్తిప్రత్యక్షంబనియు వేఱులనుపఁబడియె. ఇట్లుంఖలప్రమాణవాదులచేఁ బ్రమాణముగా నంగీకరింపఁబడినయనుభూతి, వేదన, ప్రతిపత్తులయందునుపఁబడిన ప్రత్యక్షశబ్దార్థమే మామతంబున జీవశబ్దార్థము. అనఁగా ముఖ్యముగా జ్ఞానమునకన్న వేఱుగానున్న యాత్మస్వరూపము లేందున ననుభూతి వేదనప్రతిపత్తిపదంబులకర్థమైనట్టియుప్రత్యక్షముగా సకలపదార్థంబులను దెలిసికొనెడియేయపరోక్షచైతన్యముగలదో పరులచేఁ బ్రత్యక్షప్రమాణముగా నంగీకరింపఁబడినయాయపరోక్షచైతన్యమే మామతంబున జీవమని తాత్పర్యము

సృష్టిక్రమప్రారంభము.

అట్టిజీవుఁడే సుషుప్తియందుసుఖముగానిద్రించితినని యాసుషుప్తి సుఖంబును దెలిసికొనెడి జ్ఞానమాత్రస్వరూపుఁడయ్యెను స్వప్నావస్థయందును జాగ్రదవస్థయందును నేనని యెడియహంకారముతోఁ గూడినజ్ఞానస్వభావముగల పురుషుఁడయ్యె నాజీవుఁడే బహిర్ముఖంబుగాఁ బ్రసరించుచున్న సంవిత్తియనఁగా జ్ఞానముతోఁ గూడుకొనినవాఁడగునపుడాకాశ, వాయు, వహ్ని, వారి, ధరణీప్రముఖపదార్థస్వరూపుఁడయ్యెనుప్రకాశించుచున్నాఁడు. ఈవిధముగా నాజీవుఁడేసకలజగదాకారంబుగాఁ బ్రవర్తించుచున్నాఁడు. ఎట్లనిన నోశ్రీరామచంద్రా! యాజీవుఁడే సంకల్పవికల్పంబులు మొదలుకొనిక్రమంబుగానుద్భవించిన భ్రమలచేఁ గల్పింపఁబడిన మనోబుద్ధి చిత్తాహంకారాది నామంబులుగలవాఁడై జలంబుతరంగబుద్బుదాద్యాకారంబైయుండినట్టుగా నాకాశాదిసకలజగత్స్వరూపుఁడైయుండును. ఓశ్రీరామచంద్రా! నిర్వికారుఁడైన పరమాత్మజగంబునకెట్లుకారణమైనదనిన ప్రత్యక్షమైన పరమాత్మస్వరూపము వాస్తవముగాఁ గారణముగాకపోయినప్పటికి సృజించుచము నెడి యిచ్ఛారూపమైన తనశక్తిచే సృష్టికార్యమునకుద్యుక్తమైనదై సృష్టిలీలచేతనయందు తాను కారణమైనది. మఱియు నేభేదములేని యాత్మస్వరూపము బహుభేదంబులుగలజగంబునకుపాదానకారణమెట్లైనదనినవినుము. కార్యవైచిత్ర్యమునుబట్టియాలోచింపఁగాఁ గారణమందున్నట్టివైచిత్ర్యంబున్నదనియూహింపఁబడుచున్నది. ఎట్లనిన నీలపీతాదివర్ణంబులుగలరూపంబులును, వానినిజూడఁదగినదృష్టిజ్ఞానంబులును వాసనలును, వియదాదిపదార్థంబులును, మొదలగువానిచే వ్యాప్తంబై విచిత్రమైన విశ్వమంతయు వాయువునందు విచిత్రమయినచలనశక్తివలె వేదనమునందున్నదాయెను. ఓశ్రీరామచంద్రా! అట్లుసకలజగద్వైచిత్ర్యంబును సర్వాత్మయందునున్నట్లైనచో సృష్టివ్యవహారంబెట్లంటివేని వినుము. మిక్కిలివ్యాప్తమైనదిక్కాలాదులచేనపరిచ్ఛిన్నమగుటవలన వానికన్నమైగానున్నట్టియు, శుద్ధమైన వేదనముసర్వరూపమగుటచే నెప్పుడే స్వ

భావముగా నేదిగా నుదయించుచున్నదో అప్పుడా స్వభావముగా నట్టిరూపముగా దపనుకూలమైన స్థూలదేహము గలదిగాఁ బ్రకాశించుచున్నది. ఇదియే సృష్టివ్యవస్థయని తాత్పర్యము. మఱియు నో శ్రీరామచంద్రా! అట్టి పరమాత్మ సర్వాత్మకమగుటచే నే దేశంబునందే కాలంబునందే ప్రకారంబుగా నుల్లాసశక్తి నిపొందుచున్నదో అప్పుడా ప్రకారముగా నట్టిరూపము గల్గునట్టిదిగా నుండును. అట్లు దుండుటయుఁ గేవల ప్రతీతిమాత్రమే కాదు. వస్తురూపముగాను, క్రియారూపముగను సిద్ధించుచున్నది. అట్లు సిద్ధించుటయు సంకల్పమాత్రముచేత నే సిద్ధించుచున్నది. ఎట్లనిన నే కారణంబు చేఁ బ్రత్యక్షంబు నే పేరుగల యపరోక్షాత్మ చైతన్యముయొక్క స్ఫురించుచుదుమను దృష్టియే సృష్టియగుచున్నదో యాకారణంబుచే నీ జగంబంతయు నారంభకారణము లేనిదయ్యె బ్రహ్మకల్పపర్యంతంబు నుండును. అట్టి సృష్టి కర్తృత్వము నసుమా వాదులనఁగా బ్రహ్మాదులకును గల్గియున్నప్పటికి నాయసుమా వాదులు నాయపరోక్షాత్మ చైతన్యముయొక్క యంశములే గాని వేఱు గావు. కావున నా చైతన్యమునకే సృష్టికర్తృత్వసిద్ధియని సిద్ధాంతము. ఓ శ్రీరామచంద్రా! యీ జగదుత్పత్తివర్ణనమున కుపయోగ మేమంటివేని వినుము. దృశ్యముండిన బంధమున్నది. దృశ్యము లేకున్న బంధమనునదియే లేదు. ఇట్టి దృశ్య మెట్లు లేకపోవుచున్నదనిన స్ఫురించుచున్న దృశ్యమంతయుఁ గల్పింపఁబడినదిగాఁ జూచితివేని యీ దృశ్యభ్రాంతి యేకలుగదు. కావున నీ విశ్వమంతయు మిథ్యాస్వరూపమే గాని వాస్తవముగానందున నట్టి దృశ్యముతో సంబంధించిన బంధముగూడ కల్పితమే గాని వాస్తవము గాదని యెఱుంగుము. ఇట్టి దృశ్యంబునకు కల్పితత్వ మెట్లంటివేని నశించునది కావున కల్పితంబని నిశ్చయింపఁదగినది. ఎట్లనిన స్థావరజంగమంబులనఁగా జనింపని భూతంబులును, జనించెడి భూతంబులును. ఇట్టి భూతంబులతోఁ గూడిన దృశ్యజాలము గలయీ జగము చూడఁబడుచున్నదో ఈ సర్వంబును సుషుప్తియందు స్వప్నంబువలె బ్రహ్మకల్పాంతమందు నశించుచున్నది. అనఁగా సుషుప్తియందు లీనంబగు స్వప్నమువలె బ్రహ్మకల్పాంతమునందు నశించెడి యీ జగంబును మిథ్యయని తాత్పర్యము. అట్లీ జగంబు నశించినపిమ్మట సమాప్రసమగు బ్రహ్మమొక్కటియే మిగిలియుండును. అట్టి బ్రహ్మస్వరూపం బెట్టిదనిన.

బ్రహ్మస్వరూపము.

వ్యాప్తంబై నిశ్చలంబై గంభీరంబై వేడిమి లేనందున తేజస్సు గానిదై ప్రకాశస్వరూపమగుట చేఁదమస్సు గానిదై, నామజాత్యాదులు లేనందున నేనామమును లేనిదై, తెలియశక్యము గానందున నిశ్చయింపఁదగనిదియై, యొకానొక సమాప్రసంబైన బ్రహ్మంబే మిగిలియుండునది. ఓ శ్రీరామచంద్రా! అట్టి తెవ్వవహారం బెట్లంటివేని కల్పింపఁబడిన సంజ్ఞలచే వ్యవహరింపఁబడుచున్నది. ఎట్లనిన నాతతంబనియు, నాత్మయనియు, బరమనియు, బ్రహ్మంబనియు, సత్యంబనియు, ననంతంబనియు, నమృతంబనియు, వ్యవహారంబుకొఱకు నిర్వికారుఁడగు పరమాత్మునకు ప్రబుద్ధులచే నిట్టి సంజ్ఞలు కల్పింపఁబడినవని యెఱుంగుము. ఆపరమాత్మయే తనమాయచే జీవత్వంబు నొందె నదెట్లనిన.

పరమాత్మ జీవత్వంబునొందుట.

ఆపరమాత్మ తానన్యునివలె నుల్లాసంబునొందుచు నొకానొక దేహంబు నొందినపిమ్మట నొకానొక నామంబునొకానొక కోరిక యుఁ గల్గియించుకంత ప్రకాశముగల జీవత్వంబునొందినట్లు నటించుచున్నాఁడు. అనఁగాఁ దనమాయచే నావరింపఁబడిన పరమాత్మాంశముతక్క నన్యస్వరూపమునకన్న తన్నే వేఱుగాఁ దలంచుటవలన నామరూపాదివికారంబులుగల జీవత్వము నొందినట్లున్నది. కావున నాజీవము స్వమాయాకల్పితమే గాని వాస్తవము కాదు. అట్లు జీవభావంబు నొందినపిమ్మట నాపరమాత్మయే

మనోభావంబునొందుచున్నది. ఎట్లనిన.

మనోభావమునొందుట.

ఆజీవుఁడే సంకల్పవికల్పాది కల్పనలచే వ్యాకులపడుచు విక్షేపమునొంది భూతమయుఁడగుట వలన జడుఁడై యుండుఁగని సంకల్పవికల్పాత్మకంబగు మననలక్షణవ్యాపారంబుచే మనస్సాయెను. ఈ మనంబన్నమయంబగుటవలన దీనినిస్పృశించువిషయమై యాత్మచే భూతమయత్వంబాశ్రయింపఁబడెను. మఱియు మున్ను చెప్పినట్లుగా సుస్థిరాకారంబును, పరిశుద్ధంబునగు నాత్మవలన సముద్రంబువలనఁదరంగంబులవలె నస్థిరాకారమైనమనస్సు పుట్టివృద్ధిఁబొందుచున్నది. ఇట్టిమనస్సే జగత్ప్రతీతికి కారణంబైనది. ఎట్లనిన మనస్సతిచంచలత తానే స్వేచ్ఛచే నిరంతరముసంకల్పించుచున్నందున నీ సంకల్పవశముననే శీఘ్రంబుగా నీజగత్సంబంధమైన యింద్రజాలసంపద ప్రకాశించుచున్నది. కావున సువర్ణమునకును స్వర్ణమయమైన కటకకుండలాదులకు నెట్లుగా భేదములేదో అట్లుగానే పరమాత్మకును జగంబునకును నెంతమాత్రమును భేదములేదు. మాయికమైనందున నీజగమొక్కటియే యసత్యమైనది కాదు. దీనినికల్పించినమనస్సు నసత్యమైనదియే. ఎట్లనిన నసత్యమైనతాపనదియనఁగామనుమరీచికచేఁజలించుచున్న తరంగపఙ్క్తులసత్యములైనట్లుగానే యసత్యమైన మనస్సుచేతనే వృద్ధినొందింపఁబడుచున్న యీయింద్రజాలసంపదయు నసత్యమైనదియే. ఈయింద్రజాలపరంపరయే యవిద్యయనియు, సంసృతియనియు, బంధంబనియు, మాయయనియు, మోహమనియు, మలంబనియుఁదమస్సనియు, సర్వంబునెఱింగినవారలచేఁ గల్పింపఁబడిన నామంబులుగల్గియున్నది. వివర్తవాదంబున కార్యకారణంబులకు భేదంబులేదు. కావున నీదృశ్యప్రపంచమునకు నవిద్యాద్యుపాఖ్యానామంబులగుట విరుద్ధముగాదు. ముఖజితపూర్ణచంద్రుండవైన యోశ్రీరామచంద్రా! ముందుగా నాచేఁజెప్పఁబడుచున్న బంధస్వరూపమునువింటివేని పిమ్మట మోక్షస్వరూపమును నీవే తెలిసికొనగలవు. ఎట్లనిన.

బంధస్వరూపము.

ద్రష్టయనఁగాఁజూచెడిజీవునకు దృశ్యసత్తయేబంధమనఁబడుచున్నది. కావున ద్రష్ట దృశ్యవశంబుననే బద్ధుఁడగుచున్నాఁడు. అట్టిదృశ్యములేనప్పుడే ముక్తుఁడగుచున్నాఁడు. దృశ్యమనఁగా నేదనిన. జగమనియేది చెప్పఁబడుచున్నదో చలించనియాజగంబులచేతనప్రపంచము. నీవు నేను మొదలగుశబ్దంబులకుస్థానమైచలించునది చేతనప్రపంచము. ఈరెండువిధములైనప్రపంచములయొక్కస్వరూపమే దృశ్యమనఁబడుచున్నది. ఈదృశ్యమెంతవరకును మనస్సునందు వదలక స్ఫురించుచున్నదో అదివరకునత్యంతసుఖాస్పదంబైనమోక్షముసంభవింపదు. తామరగింజలోన నేకమైనపత్రపుష్పబీజసమూహంబులతోఁగూడినట్టియు, నించుకంతనీలవర్ణమైనట్టియు, బహుసూక్ష్మమైనట్టియు బీజమైనట్టియు, వేఱొకయుపాదానకారణముయొక్కవలెలేకుండ వృద్ధిపొందఁదగినలతాస్వరూపంబెట్లులీనమైయున్నదో అట్లుగానే ద్రష్టయగుజీవునియందును సూక్ష్మమైనదృశ్యబుద్ధియు లీనమైయున్నది. ఓశ్రీరామచంద్రా! అట్టుద్రష్టయందున్న దృశ్యంబునకుత్పత్తియెట్లనిన వినుము. బీజమునందున్న యంకురమునిమిత్తంబులైన దేశకాలములవలనఁబ్రకాశించెడివృక్షమై యెట్లుజూపట్టుచున్నదో ద్రష్టయగుజీవునియందున్న దృశ్యబుద్ధియున్నట్టుగానే స్ఫుటముగాఁబ్రపంచరూపమై ప్రకాశించుచున్నది. మఱియును కారణస్వరూపమైన వటబీజాదుల యుదరంబునసుదయించుస్వభావము గల్గినట్టియు, నెన్నటికినినశించకుండ నవిచ్ఛిన్నమైనట్టియు, నాశ్చర్యకారిణియగుశక్తివైచిత్ర్యము

ట్లుండునో యట్లుగా నేచిద్రూపమైన పరమాత్మయుదరంబున జగత్స్థితియు, స్వభావమై యున్నది.

ఆకాశజోపాఖ్యానము.

ఓశ్రీరామచంద్రా ! యేదివినిన నుత్పత్తిప్రకరణము సులభంబుగాఁ దెలియఁబడుచున్నదో యట్టి శ్రుతిభూషణమైన యీయాకాశజోపాఖ్యానమును వినుము. ఎట్లనినఁ బరమధార్మికుండును, నిరంతరము నాత్మధ్యానపరాయణుండును, సకలజనులహితమునందే యత్యాసక్తుండునునగు నాకాశజుండను బ్రాహ్మణుండొకఁడు కలఁడు. అతఁడు చిరకాలజీవియై యుండఁగా మృత్యుదేవత యతనిం జూచి నాకరహితుండనైన నేను సకలభూతంబులను గ్రమంబుగా భక్షించుచుంటిని గదా ఈయాకాశజవిప్రుని మాత్రము మేల భక్షింపనైతిని. రాతియందు కత్తిధారవలె నితనియందు నాశక్తి మొక్కపోయినదని యాలోచించి యతని సంహరించుటకై తత్క్షణంబున నతని పట్టణమున కేగెను. లోకమందు స్వకార్యమెట్టిదైన దానియందాసక్తచిత్తులగువారలందుల ప్రయత్నంబెన్ని విధములచేతనైనను విడఁజాలరన్నట్లుగా మృత్యుదేవత తన ప్రయత్నమును విడువఁజాలక వాయువేగముచే నాబ్రాహ్మణగృహమునకేగి యందుఁ బ్రవేశించు సమయంబున నతని మహిమచేఁ బుట్టినట్టియుఁ, బ్రళయకాలాగ్నితో సమానమైనట్టియుఁ, దత్సమీపమునందున్న మహావహ్నిజ్వాలలచే దహింపఁబడుచున్నప్పటికి నాజ్వాలామాలికలను భేదించుకొని లోపలఁ బ్రవేశించి యాబ్రాహ్మణునిఁ జూచి యామృత్యుదేవత తనహస్తములచే నతని పట్టుటకుద్దేశించి యెంతప్రయత్నముచేతనైన పట్టఁజాలక మిక్కుటమైన తనబలమునంతయును బూని వేలకొలఁదిగానున్న తనబాహువులన్నింటిని జాపి యెత్తబోయియు సంకల్పమువలనఁ బుట్టిన పురుషునివలె నెంతసేపటికైన బట్టలేక సకలసంశయచ్ఛేదకుఁడైన యమునిసన్నిధి కేగి యో మహాత్మా! నేనాయాకాశజపురుషు నెందుచే భక్షింపలేనైతినని యడుగఁగా ధర్మరాజా మృత్యుదేవతయొక్క గర్వభంగము సేయఁదలంచి యిట్లనియె. ఓమృత్యుదేవతా ! నీవొక్కదానవే విప్రుని జయింపఁజాలవు. సంహరింపఁదగినవాని కర్మములే వానిని సంహరించుటకుఁ గర్తలుగావున నీవు ప్రయత్నంబుచే నతని కర్మములను వెదకి కనుగొంటివట్లాయెనా వానిసహాయంబుచే నతనిం జంపఁగలవని ధర్మరాజు పల్కఁగా నప్పుడా మృత్యుదేవత సాదరంబుగా నతని కర్మములను వెదకుచు దిక్కులు, నదులు, సముద్రంబులు, మొదలగు సకలభూభాగంబులఁ దిరిగి మిక్కిలి యలసి యతని కర్మంబులం గనుఁగొనఁజాలక మరలి వచ్చి సభలోనున్న యమునకు నమస్కరించి యో విబుధమాననీయా ! భృత్యులసందేహంబులు దీర్చుటకుఁ బ్రభువులే సమర్థులు కావున నాబ్రాహ్మణుని కర్మంబులెచ్చట వెదకినను కానరాలేదు. కావున నెచ్చటనున్నవో యానతీయవలయునని మృత్యువు ప్రార్థింపఁగా నాధర్మరాజు చాలసేపాలోచించి యిట్లనియె. ఓమృత్యువా ! యీయాకాశజపురుషుని కెంతమాత్రము కర్మములు లేవు. ఎందువల్లననిన నితఁడాకాశమునకన్న నితరములైన వాయ్వగ్నిజలభూములయొక్క సంపర్కము లేకుండ నొక్క యాకాశము మాత్రమువలననే పుట్టినవాఁడు కావున నాకాశమువలె నిర్మలమైనవాఁడు. మఱియు నితనికి సహకారికారణంబులనఁగా నితరసహాయము గల కారణంబు లెంతమాత్రము లేనందునఁ దనకు కారణమైన యాకాశమునకన్న నితఁ డెంతమాత్రము భిన్నుఁడైనవాఁడు కాఁడు, మఱియు నితరకారణముల సహాయము లేకుండ నొక్క కారణమువలననే యెవఁడు పుట్టుచున్నాఁడో వాఁడు కర్తజలాదికమువలె నాఁదనకారణమునకంటె వేఱు కాకుండనున్నాఁడన్న మాట యందఱికి ననుభవముగదా! ఓమృత్యువా ! యితఁడాకాశమువలననే పుట్టినవాఁడు కావున నాకాశస్వరూపుఁడై యున్నాఁడు. కాఁబట్టి యితనికి నే కర్మంబులతోను సంపర్కము లేదు. కావున కర్మములను బట్టి యతనిం జయింపుము మను బుద్ధిని విడిచిపె

ట్టుమాయని ధర్మరాజు పల్కినవాక్యముల నాలించి యామృత్యువు మిగుల నాశ్చర్యంబునొందె. తనపదనమును కరిగానివిని వసిష్ఠమహాముని పల్కఁగా శ్రీరామచంద్రుఁ డిట్లనియె. ఓమహానుభావా! నాయొక్క బుద్ధికాశలపరీక్షార్థమై నీచే నాకాశజుండనెడి నామంబుచేఁ జెప్పఁబడిన యీమహాత్ముఁడు కశ్యపబ్రహ్మవరకున్నైన మాపితృపితామహవర్గంబునకుఁ దండ్రి యగుటచే మాకు పితామహుఁడైనట్టియు, నయోనిసంభవుఁడగుటచే నజుఁడైనట్టియును, దానుస్వయముగాఁ బుట్టినందున స్వయంభువైనట్టియు, నేకదేహుఁడైనట్టియు, జ్ఞానమయుండైన బ్రహ్మదేవుఁడుగదా యని శ్రీరామచంద్రుఁడడుగఁగా వసిష్ఠమహాముని యిట్లనియె. ఓరఘువర్యా! బుద్ధిజితసురాచార్యా! నీవంటి బుద్ధిమంతు నీభూమండలంబున నెచటనైనఁ జూడలేదు. నీవు పల్కిన రీతిఁగా నా బ్రహ్మదేవుఁడే యిట్లు కాశపురుషుఁడని మటనచేసి నాచేఁ జెప్పఁబడియె. మున్ను తనికొంటకే ధర్మరాజు మృత్యువు వాదముజేసెను. మన్వంతరసమయంబున సర్వభక్షకుఁడైన మృత్యువు సకలప్రజలను హరించుచు నీబ్రహ్మదేవుని యాక్రమించుటవిషయమై తనబలము యావత్తును పూని స్వయముగా నెప్పుడారంభించెనో యప్పుడు పరమాకాశస్వరూపుఁడైన బ్రహ్మదేవుఁడు నీచేనెట్లుగా నాక్రమింపఁబడుచున్నాఁడని ధర్మరాజు మృత్యువును శాసించెను. సంకల్పముచేఁ గల్పింపఁబడిన పురుషుండు భూమి, జలాగ్ని, వాయువుల నెడినాల్గుభూతంబులు లేకుండ నొక్కయాకాశము మాత్రముచేఁ బ్రకాశించుచున్న దేహముగలవాఁడై యెట్లున్నాఁడో బ్రహ్మదేవుఁడు నాప్రకారంబుగానే చిదాకాశమాత్రస్వరూపుఁడై ప్రకాశించుచున్నాఁడు. మఱియు నాదిమధ్యాంతరహితంబును, విశుద్ధంబు, నగుచిన్మాత్రమే తనశక్తియైనచిత్తమాత్రోపాధివశంబున బ్రహ్మయనెడి నామముతో స్వయముగా నేయుద్భవించి యాకారముగలవాఁడువలెఁ బుఱుషుండువలెఁ బ్రకాశించుచున్నాఁడు గాని వాస్తవంబుగా నాలోచింపఁగా వంధ్యాపుత్రుఁడువలె నతనికి దేహమే లేదని యెఱుంగుమని వసిష్ఠమహాముని పల్కఁగా శ్రీరామచంద్రుండిట్లనియె. ఓమునీంద్రా! సకలభూతజాతంబులకు నాతివాహిక దేహమొకటియుఁ దనఁగాలోకాంతరగమనసాధనమైన లింగశరీరమని తాత్పర్యము. ఆధిభౌతికమనఁగా భూతవికారమైన స్థూలదేహమొకటియు, నీరెండుశరీరంబులునుండఁగా బ్రహ్మదేవునికొక్కశరీరము మాత్రమే యుండుటేమని శ్రీరామమూర్తియడుగఁగా వసిష్ఠమహాముని పల్కుచున్నాఁడు; ఓశ్రీరామచంద్రా! పృథివ్యాదిపంచభూతంబులను కారణంబులుగాఁ గల్గి జన్మించినందున సకలజీవులకును రెండుశరీరంబులున్నవి. బ్రహ్మదేవునకు పరబ్రహ్మంబుకన్న వేఱొకకారణము లేనందున నాతివాహిక దేహమొక్కటియేయున్నది. మఱియు బ్రహ్మదేవునియొక్క సంకల్పమాత్రమువలనఁ బుట్టిన జగమితరులకుఁ గారణమైనదిగాని బ్రహ్మకు మాత్రము పరబ్రహ్మమే కారణమైనందున నతఁడొక్కశరీరమే గలవాఁడాయెను. మఱియు బ్రహ్మదేవుఁడు సంకల్పమాత్రముచేఁ గల్పింపఁబడిన పురుషుఁడుగావున చిత్తముమాత్రమే యుపాధిగాఁ గలవాఁడును, పృథివ్యాదిభూతచతుష్టయసంపర్క రహితమైన శరీరము కలవాఁడును, ముజ్జగంబుల స్థితికిని మూలమైనవాఁడును, పరబ్రహ్మమే తనంతటతాను పుట్టినందున బ్రహ్మమనెడి నామముగలవాఁడును, అట్టిబ్రహ్మదేవుని మనస్సువలన నీప్రపంచము సృజింపఁబడినందునఁ బరిదృశ్యమానమైన యీభువనమంతయు మనోమయంబనఁబడుచున్నది. అని వసిష్ఠమహాముని పల్కఁగా శ్రీరామచంద్రుఁడు పల్కుచున్నాఁడు. ఓమునీంద్రా! దేనివలన నీసమస్తమైన దోషపరంపరలును వృద్ధినొందుచున్నవో అట్టిమనస్సుయొక్క రూపమెట్టిదో దానినిస్ఫుటంబుగా నాకొఱకానతీయవలయునని వేఁడఁగా వసిష్ఠమహాముని పల్కుచున్నాఁడు.

మనోరూపము.

ఓశ్రీరామచంద్రా! యీమనస్సుయొక్క రూపము శూన్యమైనట్టియు, జడమైనట్టియు, స్వరూపముగలయాకాశముయొక్క రూపమునకైనా ప్రమాత్రము వినాగా నేమియుం గనంబడదు. మఱియు నామనస్సుప్రపంచంబులో నెలను పైనిని యేమాత్రపురూపముగలదిగా నైనను గనంబడకపోయినప్పటికిని దాని కార్యమువలన నంతట నాకాశమువలెనున్నదనియెఱుంగుము. మఱియు నెటులున్నను లేకపోయినను వస్తువుయొక్క ప్రతిబింబమాత్రశరీరము కాంగానున్నట్టు తోంచుటమాత్రమైన స్వరూపము దేనివలన స్ఫురించుచున్నదో దాని నే మనంబని యెఱుంగుము. అనంగా పదార్థము తోంచుట యేదికలదో యదియే మనమనంబడుచున్నదని తాత్పర్యము. అంతకంటె వేఱు మనంబనే పేరుగలవస్తువు లేదు. మఱియు సంకల్పమే మనంబని యెఱుంగుము. సంకల్పమునకన్న మనంబు వేఱుకాదు. సంకల్పంబెచ్చట నున్నదో మనంబచ్చట నేయున్నదని యెఱుంగుము. సంకల్పంబాంతరవ్యాపారంబగుటచే దానివలనంగలిగెడి పదార్థప్రతిభానము బహిర్వ్యాపారంబును కావున కార్యకారణంబులకు భేదము లేకుండుటను సంకల్పమే మనంబనియట్లు భేదంబుగాం జెప్పంబడియె. ముఖ్యంబుగా దేనివలనపదార్థప్రతిభానము నెడి బాహ్యవస్తుస్వరూపస్ఫురణమగుచున్నదో, దేనివలననాంతరంబనెడి సంకల్పంబుగల్గుచున్నదో దానినే మనంబని యెఱుంగుము. సంకల్పమనంబులేకాలంబునైన నెంతమాత్రంబైనను భిన్నంబులుగావు. ఓశ్రీరామచంద్రా! అట్టిసంకల్పజాలంబును కవిద్యయనియు, సంసృతియనియుం, చిత్తంబనియును, తమస్సనియుం, బంధంబనియు, మలంబనియు, మనంబనియు, నామంబులుగలవు. అట్టిసంకల్పజాలము నశించంగా స్వరూపమొక్కటిమాత్రమే మిగిలియుండును. మఱియు భూమియు, నాకాశంబును, దిక్కులు, నాదిగాగల దృశ్యవస్తువులన్నియు మనోలయంబగుటచే శుద్ధచేతనే యెంతమాత్రమును స్ఫురించకుండనున్న సమయంబునం జిద్రూపమైన పరమాత్మకెటువంటినిర్మలాంగముకలదో అట్టిస్వరూపమప్పుడే ప్రత్యక్షమగుచున్నది. మఱియు నోశ్రీరామచంద్రా! నీవు నేను నెడిదృశ్యంబును, ఇట్టి దృశ్యంబుతోం గూడినయీజగంబులు నెప్పుడుస్ఫురింపకుండనున్నవో యప్పుడే ప్రకాశించుచున్న నిర్మలస్వరూపముగల ద్రష్టకుస్ఫుటముగా నేకత్వమబ్బుచున్నది. మఱియుం బర్వతాదులన్నియు నద్దమునందు ప్రతిబింబించకుండనున్నప్పుడా యద్దంబునందు ప్రతిబింబరహితమైన స్వప్రకాశమాత్రమెట్లున్నదో యట్లుగానే నీవు నేనుజగత్తు మొదలైన సకలదృశ్యభ్రాంతియు శాంతించినప్పుడు అనంగా ద్రష్టయగునాత్మదృశ్యములం జూడకుండనున్నప్పుడు ద్రష్టయు దృశ్యరహితమైన కేవలస్వరూపమాత్రమే ప్రకాశించుచున్నది. మఱియు భ్రాంతిగా లేనిదైనప్పటికి నిజముగానున్నట్టున్న మనస్సు అట్టిస్వప్నము మఱియొక స్వప్నమును కల్పించినట్టుగా సత్యంబౌ ము నాశస్వభావముగల దృశ్యరూపవికారము నధికముగాం గల్పించుచున్నది. మఱియు నీమనస్సు పరమాత్మయొక్క చంచలశక్తియగుటచే స్ఫురించుచున్నది. చలించుచున్నది. పరుగెత్తుచున్నది. గర్జించుచున్నది. తిరుగుచున్నది. మునుంగుచున్నది. సంహరించుచున్నది. ఇతర మేమియునులేక తానే స్వయముగా మిక్కిలి ప్రకాశించుచున్నది.

పరమాత్మస్వరూపము.

మఱియు మిక్కిలిదారుణమైన మహాప్రళయసమయంబున సకలదృశ్యజాలంబులును స్వప్న యుండనంగా నాత్మయందుం గలిసినదైనను లేకయుసత్తనంగా నభావంబును బొందినదైనను నామరూపంబులు లేకుండనున్న సర్గాదియందు శాంతస్వరూపమైన పరమాత్మయే మిగిలియున్నది. మఱియు

నజుఁడు నప్రమేయుఁడు, పరుఁడు, నిరామయుఁడు, సర్వకర్తయు, సర్వాత్ముఁడు, సర్వజ్ఞుఁడు నగువాఁ తియనెడి మహేశ్వరుం డెప్పుడు నస్తమించని సూర్యస్వరూపుండై యెల్లప్పుడును ప్రకాశించుచున్నాఁడు. మఱియు శబ్దంబులు ప్రవర్తించుటకు నిమిత్తంబులగు నామజాత్యాదులకు భావంబువలన వాక్కు మాహాత్మ్యంబులే వస్తువునిట్టిదని చెప్పఁజాలక మరలిపోవుచున్నవో, ఏది ముక్తులచేఁ బొందఁబడుచున్నదో, దేనికాత్మాదినామంబులు స్వభావంబులు గాకపోయిన నాయాధర్మంబులారోపించుటచేఁ గల్పితంబులై యున్నవో; ఏది సాంఖ్యదృష్టిగలవారలకు పురుషుఁడయ్యెను, వేదాంతవాదులకు బ్రహ్మంబయ్యెను, విజ్ఞానవాదులనఁగా బౌద్ధులకు విజ్ఞానమాత్రంబయ్యెను, శూన్యవాదులనఁగా బౌద్ధవిశేషులకు శూన్యంబయ్యెనున్నదో, ఏది సూర్యాది తేజస్సులను గూడ ప్రకాశింపఁజేయుచున్నదో, ఏది బాహ్యాభ్యంతరములయందు సకలేంద్రియములను బ్రవర్తింపఁజేయునది యగుటచే వక్తయు మంతయు, భోక్తయు, ద్రష్టయు, స్మర్తయు, నై యున్నదో; ఏది సర్వంబునకు నధిష్ఠానంబగుటచే సత్తయనందగియున్నదో ప్రత్యేకంబుగాఁ బ్రకాశించనిదగుటచే నసత్తనందగియున్నదో, ఏది దేహమందున్నప్పటికిని దేహము నొందక యున్నదో, సూర్యునివలనఁ బ్రకాశము వలె దేనివలనఁ జిత్తముక్క పరిణామస్వరూపమైనయాజ్ఞానవ్యవహారము ప్రవర్తించుచున్నదో, ప్రకృతి యనులతచిత్తంబుచే మూలంబుగల్గి బ్రహ్మాండంబను సత్ఫలంబుగల్గి యింద్రియంబులనెడి పత్రంబులుగల్గి చిదాకాశరూపమైన దేనియందుద్భవించి వాయురూపమైన దేనివలననృత్యము సేయుచున్నదో, స్వయంప్రకాశస్వరూపమైన యేవస్తువనెడి రత్నము సకలదేహంబులనెడి పెట్టెలయందు ప్రకాశించుచున్నదో?

పుర్యష్టకము.

అహంకారము యొక్క కళతోఁ జేరియు, బుద్ధియనెడి బీజముతోఁ జేరియుఁ, గూడుకొని సకలభూతంబుల హృత్పద్మంబులయందుండునది పుర్యష్టకం బనంబడుచున్నది. ఇదియే సూక్ష్మశరీరము. ఇట్టి సూక్ష్మదేహంబు నెల్లదిక్కులయందు నేదిప్రసరింపఁజేయుచున్నదో, మఱియుఁ బరబ్రహ్మము జ్ఞానమయంబగుటవలన సజ్ఞానమే సర్వాత్మకంబగుటవలన వ్యతిజ్ఞానముచే నేదేది భావింపఁబడుచున్నదో, అదియంతయును బ్రాప్తమగుచున్నది. కావున నాకాశభావనచే నేదియాకాశమగుచున్నదో పదార్థచింతచే నేదిపదార్థమగుచున్నదో, ఉత్పత్తిలయంబులనొందు స్వభావముగల త్రిభువనంబులనెడితరంగంబులతోవిస్తారమైన దేనియందు నెండమావులయందుదకమువలె స్ఫురించుచున్నవో, ఏదియనంతములైన యీజగద్బృందములను గల్పించియు నట్టిజగత్ప్రతీతిభ్రాంతిమాత్రకల్పితంబగుటచే నకర్తయై యున్నదో, ఏది యుదయస్థితిలయంబులు లేనిదై నిత్యజ్ఞానస్వరూపంబైన తనయందు తానే యున్నదై యేకవస్తువయ్యె యున్నదో, ఇట్టిసర్వోత్కృష్టస్వరూపంబుగల వస్తువే పరమాత్మయని యెఱుంగుము. ఓ శ్రీరామచంద్రా! పరులగు బ్రహ్మాదులు దేనికన్న నికృష్టులగుచున్నారో, అట్టి పరాత్పరుఁడును సర్వోత్కృష్టమైన పరమాత్మ తానుగా నెవనిచే నెఱుఁగఁబడినట్లాయెనా అంతమాత్రముచేతనే వానిహృదయగ్రంథియనఁగా నహంకారమనెడి ముడి ఛేదింపఁబడుచున్నది. మనస్సునందున్న సకలసంశయంబులును ఛేదింపబడుచున్నవి. సర్వకర్మంబులును క్షీణించుచున్నవని వసిష్ఠమహాముని పల్కఁగా శ్రీరామమూర్తి వల్కుచున్నాఁడు. ఓ మహాత్మా! దృశ్యమంతయు నైగా లేదనియు, ద్రష్టయగు పరమాత్మయందే యున్నదనియును, జెప్పితిరి. ఈ యుభయమును నత్యంతమును

సంభావితముగానున్నది. ఎందువలననగా నింతవిస్తారమైన దృశ్యజాతంబును దీనికాధారంబైన, బ్రహ్మాండంబును దీనితోఁగూడిన జగత్స్థితియుఁబైగాశేక పోవుటయెట్లు? అజ్ఞేయమైనప్రపంచాపేక్షచే దీనికాధారమైన ద్రష్టయగు పరమాత్మపరిచ్ఛిన్నుఁడగుటవలన సూక్ష్మమైనవాఁడు కావున నావగింజలో మేరుపర్వతమున్నట్లుగా నిట్టిసూక్ష్మమైన పరమాత్మయందీదృశ్యప్రపంచముండుటయు నెట్లుగానని శ్రీరామమూర్తియడుగఁగా వసిష్ఠమహాముని పల్కుచున్నాఁడు. ఓ శ్రీరామచంద్రా! సాధుసమాగమమందును, సారతరమైనతత్త్వశాస్త్రములయందును, అభ్యాసపరుఁడవై మననినిధిధ్యాసనములనభ్యసించుటచే నసంభావనావిపరీతభావనలునివర్తింపగానేకమైనపరమాత్మయే సమస్తమైనదనుసుత్కృష్టమైనబుద్ధిని మాసములక్కఱలేకుండ కొలదిదినములలోనే పొందగలవు. మఱియు నితరమైన యుపాయంబులేమియు నక్కఱలేకుండ సకలేతిహాసంబులలోనున్న సారంబును దీసి యీయాకాశజోపాఖ్యానమునీకొఱకుఁజెప్పఁబడినది. కావుననీయొక్కయుపాఖ్యానము నెల్లప్పుడు ధ్యానించుచుంటివేని సకలజీవులను జిదాకాశస్వరూపులనుగాఁ జూచుటవలననిర్మలమైన జీవన్ముక్తి నిబొందగలవు. మఱియు నీవీయాకాశజకథను ఎల్లపుడును మనమునందాలోచించుచుంటివేని సత్యముగానీసంసారముచిదాకాశంబుగా దోఁచుచున్నందున జగదాకారముయొక్క విలయంబువలన నీవిశ్వమంతయునున్నట్టుగానే నశించుచున్నది. అనఁగా నెట్టుచూచినను దృశ్యకళంకరహితమైన చిదాకాశమే స్ఫురించుచున్నందున నీదృశ్యమంతయునదృశ్యమగుచున్నదని తాత్పర్యము మఱియు సారమైనతత్త్వసాక్షాత్కారమునందాసక్తిగల్గి నిరంతరమును వేదాంతశాస్త్రవిచారపరుఁడైన నరశ్రేష్ఠునకుఁ గోరఁదగినట్టియు, విదేహముక్తికిసమీపమందున్నట్టియు, శ్రేష్ఠమైనజీవన్ముక్తి నిబొందగలవని వసిష్ఠమునిపల్కఁగా శ్రీరామమూర్తిపల్కుచున్నాఁడు. ఓ బ్రహ్మర్షులలోత్తమా! శాస్త్రమునను సరించిన దృష్టినవలంబించిన నట్టిపదంబు నొందుట కెట్లుగాఁ బ్రయత్నముసేయఁగలనో? అట్లుగా జీవన్ముక్తి విదేహముక్తులలక్షణము నాకొఱకు గానతీయ్యవలయునని వేఁడఁగా వసిష్ఠమహాముని యిట్లనియె.

జీవన్ముక్త విదేహముక్తుల లక్షణము.

ఓ శ్రీరామచంద్రా! వ్యవహారముచేయుచున్నప్పటికి! నీవిశ్వమంతయు మనుపటివలె నాకాశాదిభూతమయంబుగా స్ఫురించకుండ చిన్మయంబుగా నెవనియందు ప్రకాశించుచున్నదో వాఁడే జీవన్ముక్తుడనబడుచున్నాఁడు. మఱియును ప్రారబ్ధవశమున నేదిప్రాప్తమగుచున్నదో, దానికన్ననధికమును గోరక దానివలననే జీవించుచున్న నెవనికి సుఖదుఃఖహేతువులు గల్గినప్పుడందువలనహర్షవిషాదములులేనందు ముఖకాంతివికసించకుండ క్షీణించకుండనున్నదో వాఁడే జీవన్ముక్తుఁడు. మఱియు నెవనియంతఃకరణవృత్తియహంకారములేనిదైయున్నదో, ఎవనిబుద్ధికార్యంబులు చేసినను జేయకున్ననువానివలనఁగల్గిన హర్షవిషాదంబులచేస్పృశింపఁబడకుండనున్నదో వాఁడే జీవన్ముక్తుఁడు. మఱియు నెవఁడుసుషుప్తినిబొందియున్నప్పటికిని యంతర్ముఖుఁడనఁగానిరంతరమునాత్మభావనగలవాఁడు. స్వప్నస్వరూపాను సంధానవ్యవహారమందు మేల్కొనియున్నాఁడో, ఎవఁడుమేల్కొనియున్నప్పటికినఁగా వ్యవహారము సేయుచున్నప్పటికిని వాసనారహితమైన బోధగలవాఁడగుటచే నఁనగా నేనియందును వాంఛలేని జ్ఞానముగలవాఁడగుటచే, బాహ్యవస్తువులను స్మరించకుండనున్నందున జాగ్రదవస్థకే [illegible] జీవన్ముక్తుఁడు. మఱియు నెవఁడురాగ, ద్వేష, భయ, దుఃఖ

షుఖురోగ, భోగాదుల, కనురూపంబుగాఁ బ్రివర్తించుచున్నప్పటికి నాంగాగాదు లారోపితంబులగు టచే వానిని విడిచిపెట్టి యాకాశమువలె నతినిర్మలమైన యంతఃకరణము కలవాఁడగుచున్నాఁడో వాఁడే జీవన్ముక్తుఁడు మఱియు సకల భూతంబులకు నభయమునిచ్చువాఁడగుటచే నెవనివలనలోకము భయపడకుండనున్నదో, తనకన్న రెండవవస్తువులేదన్న నిశ్చయముకలవాఁడగుటచే లోకమువలన నెవఁడుభయపడకుండనున్నాఁడో హర్షామర్ష భయాదులచే విడువఁబడినయతఁడే జీవన్ముక్తుఁడు మఱియు నెవఁడుసంసారమునం దభిమానము లేకయున్నాఁడో, దేహముకలవాఁడైనప్పటికి నందువలన, గల్గెడిసుఖదుఃఖ సంతతిని బొందకుండనున్నాఁడో, సకలభ్రమలకును గారణమైనమనస్సుగల్గియున్నప్పటికి నందువలనఁ గల్గెడిమాలిన్యము లేకయున్నాఁడో, వాఁడే జీవన్ముక్తుఁడు! మఱియు నెవఁడు సకలకార్యంబులయందును వలెస్వకార్యంబులయందును సముఁడైయున్నాఁడో స్వప్రయోజనంబులయందును వ్యవహరించుచున్నప్పటికి నందుల కానివృద్ధుల చేదప్పింపఁబడడో పరిపూర్ణాత్ముఁడైయున్న యతఁడే జీవన్ముక్తుఁడు.

ఓశ్రీరామచంద్రా! యిది జీవన్ముక్తలక్షణంబు ఇక విదేహముక్తునిలక్షణం బెఱింగించెద నాకర్ణింపుము. మున్ను చెప్పినజీవన్ముక్తుఁడు జీవన్ముక్తిపదంబును విడిచి స్వదేహమును గాలవశంబున నొందఁగా వాయువు నిశ్చలత్వము నొందినట్లు గానవంతరంబైన విదేహముక్తి నొందఁగలఁడు మఱియు విదేహముక్తుఁడు దేహరహితుఁడగుటవలన దేహధర్మంబులగు నువయాస్తమయముల నెడి జననమరణంబుల నొందడు. చిత్తములేనందున చిత్తనిర్వికారతారూపమయిన శమమునొందడు. దేహాదిరూపమున నున్నాఁడన్న వ్యవహారము లేనందున సత్తుకాఁడు. స్వరూపమున నుండుటచే నసత్తునుకాఁడు. సర్వగతుండగుటచే దూరస్థుండును కాఁడు. మఱియు నహంకారమునకు గోచరుండు కానందున నేనను వాఁడుకాఁడు. సర్వాత్మకుండగుటచే నితరుండునుకాఁడు మఱియెట్టివాఁడైయుండుననినస్తిమితగంభీరంబై వేడిమి లేనందున తేజస్సుగాక, ప్రకాశస్వరూపమైనందున తమస్సునుగాక, వ్యాప్తంబై నామజాత్యాదులు లేనందున నామంబులు లేనిదై, ఇట్టిదని తెలియశక్యంబుగానందున నభివ్యక్తంబుకానిదై, యొకానొక సమూహంబగు బ్రహ్మంబై మిగిలియుండును. ఓశ్రీరామచంద్రా! మఱియు నవాఖ్యంబగుటను వివరించుచున్నాను వినుము. ఘనమైనచిద్రూపంబగుటచే శూన్యంబునుగాక, స్థూలరూపంబు లేనిదగుటచే నాకారవంతంబునుగాక, దృగ్రూపంబగుటచే దృశ్యంబుగాక, తనకన్న నన్యమైన దృశ్యంబు లేనందున దర్శనస్వరూపంబునుగాక, జడముగానందున భౌతికవస్తుసమూహంబునుగాక, ఇట్లనంతంబుగాననిర్వాచ్యంబై యున్నది. మఱియు నామజాత్యాదులు లేనందున నిట్టిదని చెప్పఁదగని స్వరూపంబుకలదై పరిపూర్ణమునైన యాకాశాదులకన్న వ్యాపకమైనస్వరూపముగలవాఁడై నిర్వికారంబగుటచే సచ్ఛిద్రవాచ్యంబైన కారణంబునకు నసచ్ఛబ్దవాచ్యంబైన కార్యంబునకును విలక్షణంబై సత్త్వాసత్త్వంబులకును బరస్పరవిరోధంబువలనఁ దదుభయాత్మకంబగు సదసత్స్వరూపంబునుగానిదై భావరూపద్రవ్యాదిపదార్థవిలక్షణంబగుటచే భావంబుగానిదై, సద్రూపంబగుటచే నభావంబుగానిదై దృశ్యసంబంధరహితమైన దృక్మాత్రస్వరూపంబై, యజరంబై, శివంబై, యాదిమధ్యాంతరహితంబై, మనస్సు లేనందు చేనాధుల నెడి మనోరోగంబులు లేనిదై, దేహంబు లేనందున నామయంబులను శరీరరోగంబులును లేనిదై, ప్రకాశించుచున్నది. ఓశ్రీరామచంద్రా! కర్తృకర్మక్రియారూపములైనద్రష్టృదర్శనదృశ్యములయందవఁగా, కర్తయనఁ బాహ్యేంద్రియములు, కర్మమనఁగా ...

బును, క్రియయనఁగా జూచుటయు నేదర్శనంబు. ఇట్టియవస్థాత్రయమునందు ననుసరించి చూచుట యు నేయే చైతన్యముగలదో దర్శనరూపమైన యా చైతన్యముయొక్క క్రియము తెలిసినట్లయిన నా దేహము కీ యొక్క స్థితిని చేఁ దెలియఁబడుచున్నదని వసిష్ఠమహాముని పల్కఁగా శ్రీరామభద్రుండిట్లనియె.

ఓ మునిశ్రేష్ఠా! చిదానందస్వరూపమనఁగా జ్ఞానానందస్వరూపమైనట్టియు బరిపూర్ణమైనపరమార్థముయొక్క స్వరూపమెట్టిదో నాయొక్క బోధసిద్ధికొఱకు దానిని సేర్పుగా నానతియవలయునని వేఁడఁగా వసిష్ఠముని యిట్లనియె.

పరమార్థస్వరూపము

ఓ శ్రీరామచంద్రా! మహాప్రళయసమయము ప్రాప్తమగునప్పుడు సర్వకారణంబులకును గారణంబగు నా పరబ్రహ్మముయొక్క శేషమే మిగిలియుండును. కావున నశబ్దస్వరూపమును వివరించెద నాకర్ణింపుము. దృశ్యమే మనస్వరూపము. కావున నశింపఁజేయఁదగినదృశ్యస్వరూపమంతయు నశింపజేసినయావృత్తులును లేకుండనున్నట్టియు, నిరుపాధికమగుటచే నిట్టిదని నిరూపింపశక్యముగాని మనస్సుయొక్క యేస్వరూపముగలదో యదియే పరమార్థవస్తుస్వరూపంబనియెఱుంగుము. మఱియు శవరూపమైన చైతన్యమునకు దృశ్యసంబంధములేని యేరూపముగలదో శాంతమైనట్టియు, నిర్మలజ్ఞానమయంబైన ఆరూపమే పరమాత్మరూపమని యెఱుంగుము. మఱియు వ్యవహారమునకన్న నితరమైన సమాధ్యాదులయందనఁగా నాత్మానుసంధానసమయంబున వాతవర్షాతపాదులవలనఁ గలిగెడు శీతోష్ణాదిస్పర్శ శరీరమందుఁదగిలినప్పటికిని వానియనుభవములేకుండ జీవించియున్న చిత్తముయొక్క యేరూపముగలదో యదియే పరమాత్మరూపము. మఱియు జడముకానందున సుషుప్తిమూర్ఛలకన్న నితరమైనట్టియు, అంతములేనందున మరణమునకన్న నితరమైనట్టియు, స్వప్నసంబంధములేనందున స్వప్నమునకన్న నితరమైనట్టియు, సమాధిరూపమైన చిరనిద్రయొక్క యేరూపముగలదో యదియే పరమాత్మరూపము. మఱియు వ్యవహారపరుఁడైనప్పటికిని పాషాణమువలె రాగద్వేషాదివికారములు లేకుండనుండుటయు ను భూతాకాశమునకన్న నితరమైనవాఁడైనప్పటికి నాకాశమువలె నిర్లేపుఁడై యుండుటయు నేదిగలదో యదియే పరమాత్మస్వరూపము. (అనఁగా జిదాకాశస్వరూపుఁడై యుండునని తాత్పర్యము.) మఱియు సకలబాహ్యపదార్థంబులను దెలిసికొనెడి జ్ఞానంబునకును అట్టిజ్ఞానంబునకు సాధనమైనది పాదిప్రకాశమునకును తెలిసికొనఁదగినఘటాదిదృశ్యములకును, అంతఃకరణమునకును, అద్వైతరహితమైన యే తెలివిగలదో అనఁగా సర్వసాక్షియైనయే చైతన్యముగలదో యదియే పరమాత్మస్వరూపము. మఱియు వేద్యమనఁగా తెలిసికొనదగినదృశ్యంబును, వేదమనఁగా దెలిసికొనుటయు వేదకత్వమును జ్ఞాతృత్వమనఁగా దెలిసికొనువాఁడగుటయు వేదత్వంబునను నీయవస్థాత్రయంబు నే జ్ఞానమందుదయించుచు నస్తమించుచునుండునో అట్టిసర్వావస్థానుగతమైనయా జ్ఞానమే పరమాత్మరూపము. మఱియు స్థావరంబులైన తరుగుల్మలతాదులకు మనస్సు, బుద్ధి మొదలైనవృత్తిభేదములు లేని యేరూపముగలదో యారూపము జ్ఞానమయమనఁగా దెలివిగలదైనట్టి యా నాయది పరమాత్మతో సరిచెప్పవచ్చును.

ఓ శ్రీరామచంద్రా! బ్రహ్మ, విష్ణు, రుద్ర, సదాశివ సూర్యేంద్రులు మొదలైననామంబులుగల్గినట్టియు, బరిమితంబులైన యే మహారూపంబులుగలవో అనఁగా పాతాళమే పాదంబులుగాను, భూలోకమే మధ్యంబుగాను, బ్రహ్మలోకమే శిరస్సుగాను, అవాంతరలోకంబులన్నియు నవయవంబులుగాను గల్గినట్టియా మహాస్థూలరూపంబులు లయమైనప్పుడు నప్పుడు పాదాదిశిరఃపర్యంతము వ్యాప్తమై

ఏయే చైతన్యముగలదో, శివము, శాంతము, సుసూక్ష్మము, నిర్వికల్పము, జగత్సంగవివర్జితము నగునా నా చైతన్యమే పరమాత్మరూపమని యెఱుంగుము. అనఁగా నుపాసనాసిద్ధికొఱకు కల్పింపఁబడిన బ్రహ్మవిష్ణురుద్రాదిరూపంబులుగల యే మహా చైతన్యముగలదో నామరూపరహితమైన యా చైతన్యమే పరమాత్మయని తాత్పర్యము.

ఇతిశ్రీమదాశ్వసాన్వయపారసమిత్రి శ్రీవెంకటనారాయణశాస్త్రిపుత్త్ర తత్పదవృత్త
శ్రీసుందరరామశాస్త్రిభ్రాత్రి, సూర్యనారాయణ సోమయాజి నామధేయ
విరచితంబగు సంసారతరణి వితరణమను వాల్మీకీయ వాసిష్ఠరామాయ
ణ వచనకావ్యంబున నుత్పత్తి ప్రకరణంబున నాకాశజోపాఖ్యా
నంబను నైదవసర్గసంపూర్ణము. శ్రీ శ్రీ శ్రీ

లీలోపాఖ్యానము.

అవతారిక. మున్నాకాశజోపాఖ్యానంబునఁ జిద్రూపమైన పరమాత్మయొక్క మాయయే మనంబై జగంబులను సృజించుచున్నదని చెప్పఁబడియె. ఇప్పుడీ లీలోపాఖ్యానంబున నిజ్జగంబు మాయామయంబగుటను సంస్ఫుటముగావించుటకై యా మాయకు దుర్ఘటఘటనాపటుత్వంబును విస్తరింపగలవాఁడై శ్రీవసిష్ఠుండిట్లనియె. ఓ శ్రీరామచంద్రా! యిప్పుడు చెప్పిన యర్థమందు కర్ణములకలంకారప్రాయంబగు నీమంటపాఖ్యానంబును వింటివా! నిస్సంశయంబుగా నీమహార్థము నీచిత్తము విశ్రాంతినొందఁగలదు. ఎట్టిదనిన వినుము ఈమహీమండలంబునఁ బద్మవంశంబనెడి పద్మాకరంబునకు వికసిత పద్ముండును, రత్నమయసద్మండును, సకలసంపత్సహితుండును, బుధజనవిహితుండును. బహుపుత్త్రసంతుండును, వివేకవంతుండును, మర్యాదను పాలించు విషయమున నంబుధివంటివాఁడును, శత్రువులనెడి చీకటికి సూర్యునివంటివాఁడును, సద్గుణములనెడి హంసలకు మానససరస్సువంటివాఁడును. దోషయుక్తమైన తృష్ణయనెడి వనంబునకు వహ్నివంటివాఁడును, పద్మభూపాలుండనుమహారాజు కలఁడు. ఆ మహానీయునకు మిక్కిలి సౌందర్యవతియైనట్టియు, భూమియందావిర్భవించిన మహాలక్ష్మియునఁదగినట్టియు, సకలసౌభాగ్యశాలినియునగు లీలయనెడి లలనారత్నము కళత్రమైయుండె. ఆ లీలతన విభుఁడు భయపడునప్పుడు తానును భయపడుచు విభుడు సంతసించునప్పుడు తానును సంతసించుచు, విభుఁడు వ్యాకులతఁబడుచుండఁగాఁ దానును వ్యాకులపడుచును, విభుఁడు కోపముచే భయంకరుఁడగునప్పుడు మాత్రము తాను భయపడుచు నిట్లు బింబమును ప్రతిబింబము ననుసరించినట్లుగాఁ దనవల్లభునితో నెల్లపుడును సామరస్యమునొందుచుండె. మఱియు నా లీల సకలశృంగారలీలలచే సంచరించుచు, యౌవనవంతుండును శ్రీమంతుండును, సౌందర్యవంతుడునునగు తనప్రాణప్రియుండైన పతి యెందు జరామరణరహితుండై యెట్లుండఁగలఁడనియు నీతనితోఁగూడ తానును జరామరణాదులు లేకుండ ననేకయుగసహస్రంబులు క్రీడించుచు నెట్లుందునని యోజించి విద్యావృద్ధులును వయోవృద్ధులును, తపోవృద్ధులును, జ్ఞానవృద్ధులును నగు బ్రాహ్మణోత్తములరావించి యథావిధిగాఁ బూజించి నమస్కరించి యో మహాత్ములారా! మనుష్యులకమరత్వం బెట్లు సిద్ధించునని మాటిమాటికి నడుగఁగా నా బ్రాహ్మణోత్తము లా లీలావాక్యముల నాలించి యో దేవీ! తపోజపాదులచే నెట్టి సిద్ధులనైన బొందవచ్చును గాని యెట్టి ప్రయత్నము చేసైన నమరత్వము మాత్రము సిద్ధింపదని పల్కఁగా నా వాక్యముల నా పల్లవాధర యాలించి తనవల్లభునితోఁ దనకు వియోగము సంభవించునేమోయని తల్లడిల్లుచుఁ దిరుగఁగ

వచించె నీరీతిగా నాలోచించెను. ఎట్లనిన దైవవశంబున తనపతి కన్నముందుగా దానే గతించిన ట్లయితే యీసంసారసముద్రంబును సుఖముగా దరించి పునర్జననములేకుండ నాత్మయందులీనమగుచున్నాను. అట్లుగాక యెన్నివేలసంవత్సరంబులకైనను దనకన్నముందుగా దనపతియే గతించిన ట్లయితే తనజీవేశ్వరుని జీవము తనయంతఃపురమంటపమును విడిచి పైకి వెళ్లకుండనే యుండేటట్లుగా నాబుద్ధిబలంబుచే గావించి యామంటపమందు నివసించియున్న వల్లభుని చేనే నెల్లప్పుడు చూడంచుచు వేధయనులేకుండనుండెదనని యాలోచించి యాదివసంబు మొదలుకొని జపోపవాసాదినియమంబుల చేఁ బ్రసన్నురాలగువరకును సరస్వతీదేవిని బూజింతునని నిశ్చయించి తనపెనిమిటికిఁ జెలియఁజేయకయే యథాక్రమంబుగా నుగ్రమైనతపంబు నేకాగ్రచిత్తయై చేయ నారంభించి దేవద్విజగురుప్రాజ్ఞ విద్వజ్జనులం బూజించుచు, స్నానదానధ్యానతపోజపాదులయందు నిత్యము నుద్యుక్తమైనశరీరముగలదై, యఖండమైన శ్రద్ధాభక్తులుగల్గి సదాచారము ననుసరించి యీవిధముగా నాలీల కాలముగడుపుచు మూఁడేసిదినములుపవాసముఁ జేసి నాల్గవదినమున పారణ చేయుచు నీరీతిగా నూఱ్ఱేరాత్రివ్రతములు గావించి బహుకష్టము చేఁదపోనిష్టనవలంబించి యుండఁగా సరస్వతీదేవి సంతుష్టురాలగుచుఁ బ్రత్యక్షమై యోవత్సా! నీపతిభక్తిచేతను నీతపంబుచేతను నాయందున్న భక్తిచేతను మిగుల సంతసించితిని గావున నీకిష్టమైనవరములను త్వరంబుగాఁ గోరుకొమ్మా. లెమ్మాయని సెలవిచ్చుచుండఁగా నాలీలాదేవి యాసరస్వతీదేవి నాలోకించి యత్యంతకాతరంబుగా లేచి నమస్కరించి యోజగదంబా! వదనజితచంద్రబింబా! జన్మజరామరణాదుల నెడి యగ్నిజ్వాలలవలననైన తాపంబునకు చంద్రప్రభయైనట్టియు, హృదయమందైన యంధకారంబునకు సూర్యప్రభయైనట్టియు, నో తల్లీ! భక్తజనకల్పవల్లీ! నీకుజయమగుగాక యోకరుణాలవాలా! దీనురాలనైనన్ను నీకృపాకటాక్షముచేఁ బాలింపుము. నాకిష్టమగు నీవరద్వయంబు నొసఁగి నన్ను రక్షింపుము. ఎట్లనిన నా పెనిమిటిచే హాంతిమునందతని జీవంబీ నాయంతఃపురమంటపంబును బాసి పైకేగకుండా యుండేటట్లుగను, నేకోరినప్పుడంతయు నీవు దర్శనంబిచ్చునట్లుగాను నీ రెండువరంబులు నొసంగి నన్ను రక్షింపుమని లీలాదేవి వేడగా నాసరస్వతీదేవి యట్లగుఁగాక యనిపల్కె. సముద్రంబునతరంగంబణఁగినట్లంతర్ధానమైనపిమ్మట నాలీలాదేవి యిష్టదేవతాప్రసాదంబువలన నమృతవర్షము చేఁదడపఁబడిన నదివలెమిగుల సంతోషించుచుండఁగా ననంతట పక్షములు, మాసములు, ఋతువులు, వలయంబుగాఁ గల్గినట్టియు, సంవత్సరముదండంబుగాఁ గల్గినట్టియు, క్షణము నాభిగాఁ గల్గినట్టియు, దినంబు లంచుగాఁ గల్గినట్టియును, గాలచక్రముబహువేగంబుగాఁ దిరుగుచుండఁగా నొక్కనాఁడు పద్మభూపాలుఁడు కాలవశంబునొందఁగా నాలీలాదేవి మిక్కిలి దుఃఖపీడితురాలై నిర్జలప్రదేశమందున్న పద్మినివలె వాడిపోయి రోదనము సేయుచు వియోగము నొందిన చక్రవాకాంగనవలె మరణోద్యుక్తురాలైయుండఁగా నాసరస్వతీదేవి యాకాశమందుండి యెండినమడుఁగులో విహ్వలతనొందియున్న మీనాంగనను ధౌలకరివానవలె దుఃఖముచే వివశురాలైయున్న యాసతీమణి నిసంతోషపెట్టించుచుఁ గలువతీఁగెను వెన్నెలవలె నాశ్వాసింపుచు నిట్లనియె. ఓసతీ! మృతినొందిన నీపతిని పుష్పమంటపమున నునిచి పుష్పంబులచేత నాచ్ఛాదింపుము. శీఘ్రంబుగ నేతిరుగ నీపతిని నీవు పొందగలవు. ఈపుష్పంబులు వాడకుండ నుండునంతవరకును నీభర్త్రకళేబరము వశించదు గావున నీభర్త శీఘ్రముగా నేతిరుగ నీకు భర్తకాఁగలడు. మఱియు నాకాశమువలె నిర్మలమైన నీపెనిమిటి జీవము నీయంతఃపురమంటపమును బాయకుండనిచ్చు

టనేయున్న దని యాసరస్వతీ దేవికి నుపదేశించె. నాకాశమునందుండి యిట్లు పలుకఁగా నాలీలాదేవి యునాయాకాశవాణి నాలించియించుకంతసంతసించి వేగముగాఁ దన పెనిమిటిశరీరమును బుష్పశయ్యయందుపదిలపఱచి భర్తృవియోగదుఃఖముచేఁ బరితపించుచు నాసరస్వతీదేవిని దలంపఁగా నామెకచ్చి యెదుట నిలచి యోవత్సా నీవెందు కిట్లు దుఃఖించెదవు ? నన్నెందుకు దలంచితివని పల్కఁగాఁ నాలీలాదేవి శీఘ్రంబుగా లేచి కోపిలి యొగ్గి యోతల్లీ ! దేవతామతల్లీ ! నా పెనిమిటి యెచ్చట నున్నాఁడో, యేమి సేయుచున్నాఁడో, యతనిని వెడబాసి నేనొంటిగా నిచ్చట నుండఁజాలను, కావున నన్ను శీఘ్రముగా వెంటబెట్టుకొని వెళ్లుమోతల్లీ ! ఆశ్రితజనకల్పవల్లీ ! యని యాపల్లవాధర వేఁడఁగా నాసరస్వతీదేవి కరుణాపూర్ణమానసయై యిట్లు పల్కనారంభించెను.

చిదాకాశస్వరూప వివరణము.

ఓసుముఖీ ! నీ పెనిమిటిదరి కేగుటకుపయోగమైనజ్ఞానము నుపదేశించెద వినుము. చిత్తాకాశమనియును, జిదాకాశమనియు నాకాశమనియు మూఁడువిధంబులుగా నుండు. అందుఁ జిత్తాకాశమనగాఁ జిత్తము. చిదాకాశమనఁగాఁ జైతన్యము. ఆకాశమనఁగా భూతాకాశము. ఈమూఁడును మూర్తంబులనఁగా నాకారములేనివైనందున నాకాశములనఁబడుచున్నవి. వీనిలోఁ జిత్తము రూపాదిరహితమైనను వికారభూయిష్ఠంబును జడంబును, ఆకాశము నిర్వికారంబైనను బూర్ణంబైననుజడము నైనది. కావున నీచిత్తాకాశ భూతాకాశంబులకంటెఁ జిదాకాశము మిక్కిలి శూన్యమైనది అనగాఁ నిర్వికారంబని తాత్పర్యము. ఇట్టి నిరతిశయంబైన చిదాకాశంబు నెఱుంగు తెఱంగెఱుంగించెద నాకర్ణింపుము. చక్షురాదీంద్రియముల చేఁ దెలిసికొనదగినవస్తువులు విషయంబులనంబడు అందొకవిషయంబు నొందియున్న తెలివి దానిని విడిచి మఱియొక విషయమును బొందఁబోవు సమయంబున నే విషయంబును బొందకుండనున్న యా తెలివియొక్క రూపమేదిగలదో యదియే చిదాకాశమనంబడుచున్నది. అనఁగా మునుపటివస్తువును విడిచి మఱియొకవస్తువునొందక యీరెండువస్తువులమధ్యను దేనినియంటకుండనున్న తెలివియొక్క రూపమేదిగలదో నిర్విషయమనఁగా నేవస్తువును బొందకుండనున్న యా తెలివియే చిదాకాశమని తాత్పర్యము. ఇట్టిచిదాకాశము నెఱుంగఁదగినమార్గం బెఱింగించెద నాకర్ణింపుము. తెరవఁబడిన నేత్రంబులచేఁ బైనున్న వస్తువులను జూచుచుండఁగా నప్పటి త్వరితంబుగా నేత్రంబులు మూసివేసినప్పుడా తెలివికి పైనున్న వస్తువులకనుపడకుండనడ్డము వచ్చినందునను లోపలఁ జూడఁగోరినవస్తువొక్కటియు లేనందునను, తలుపువేసినయింటిలో వెలుఁగుచున్న దీపమువలె తెలివియొక్కటిమాత్రమే మిగిలి వెలుఁగుచుండునని యెఱుంగుము. అట్టినిర్విషయజ్ఞానస్వరూపమైన చిదాకాశంబు నిస్సంకల్పమైన స్థితివిశేషంబెడవేసితత్క్షణమే సర్వాత్మకంబును శాంతంబునగుపదంబు నొందెదవు. సందియంబు లేదు. ఇట్టిపదప్రాప్తియు భోక్తృగాజగత్తు లేదన్ననిశ్చయంబుచేతనే సంభవించుచున్నది. కానిమఱియొకవిధముచే సంభవించదు. కావున నీవట్లుంటివేని నావరంబు చేశీఘ్రంబుగా నట్టిపదంబు నొందఁగలవని సరస్వతీదేవి యానతిచ్చి దివ్యమైనతన మందిరంబునొందిన యనంతరంబున నాలీలాదేవియు లీల చే నిర్వికల్పసమాధినొందినదై చిత్తబుద్ధ్యాదులకుఁ బంజరమైనస్థూలశరీరంబును విడిచి గూడువిడిచిన పక్షివలె సూక్ష్మరూపమున నాకాశమున కెగసి స్వేచ్ఛఁగా సంచరించుచు నాకాశమందున్న మంటపమందు కేకిరాజులతోఁ గూడిన యాస్థానమందు రత్నఖచితసింహాసనంబునఁ గూర్చున్నట్టియు, జయజయశబ్దపూర్వకంబుగా స్తుతిచేయఁబడుచున్నట్టి

యు పూర్వద్వారమున ఋషుల చేతను, బ్రాహ్మణుల చేతను, దక్షిణద్వారంబున క్షత్రియులు గల రాజమండలము చేతను, పశ్చిమద్వారంబున నతిసుందరులగు సుందరుల బృందము చేతను, ఉత్తర ద్వారంబునఁ జతురంగ బలముల చేతను, సేవింపఁబడుచున్నట్టియు, పదాఱువత్సరంబులు గల వయస్సు గల్గినట్టియు, ముదిమి లేని పూర్వశరీరముతోఁ గూడియున్న తన భర్తను జూచి యా సభకు రగియుచ్చుటను న్న పండితులు మొదలగు సకలజనులను నమితంబులగు వైభవంబులను నానా దేశంబులను నానా సమారంభములను నపూర్వంబులైన సకలసమృద్ధులను నతని చేఁ బాలింపఁబడుచున్న ద్వీప, నదీ, శైలా, పుర, పట్టణాదులచే నొప్పుచున్న యా భూమిని, అలీలాదేవి చూచి యాశ్చర్యంబునొంది వేగముగా మరలి తన యంతఃపురము ప్రవేశించి భక్తిచే సరస్వతీదేవిని స్మరించఁగానే దివ్యసింహాసనాసీనయై తన యెదుట ప్రత్యక్షమైయున్న సరస్వతీదేవిని జూచి దోసిలి యొగ్గి యా మహాదేవి యెదుట నిలచియుండి యిట్లనియె: ఓ తల్లీ ! నేనిప్పుడు సమాధియందుండి చూచినట్టియు, నీ నా భర్త యొక్క యీ జన్మంబు కంటె వేఱైనట్టియు, స్థూలశరీరము లేనందున నితరులకదృశ్యమైనట్టియు, ముదిమి లేని మునుపటి దేహముతోఁ గూడి పదయాఱు వత్సరంబుల వయస్సు గల్గుట మొదలైన యసందర్భముల చే భ్రమాత్మకంబుగాఁ దోచుచున్న జన్మాంతరంబు నా భర్త యెట్లు పొందెనో యా వృత్తాంతంబంతయు జగద్భ్రాంతి నివృత్తికై నాకొఱకా నతియదయతో ననుగ్రహింపవలయునని లీలాదేవి ప్రార్థించఁగా దంతకాంతుల చే దిగంతములయందైన చీకటుల బోఁగొట్టుచు మందహాసము చేసి యా సరస్వతీదేవి పల్కనారంభిచె. ఓ లలనామణీ ! నీ పతి మృతిఁ బొందక మును పు పూర్వపు బ్రాహ్మణజన్మ సంస్కారమువలన భ్రమాత్మకంబైన యిప్పటి సంసారమెట్టుగా వచ్చినదో, ఈ పద్మభూపాలజన్మ సంస్కారమువలన భ్రమాత్మకంబైన రెండవ సంసారంబునట్టుగా నే వచ్చినది. దానికి నిపూర్వపు స్మృతియే కారణమని యభిప్రాయము. ఈ సర్వము నెట్టుగా వచ్చినదో యది తేట తెల్లముగాఁ జెప్పెద వినుము.

సంసారమంటప స్వరూపము.

సకలలోకంబులకు నధిష్ఠానంబైనట్టియు, నిర్మలజ్ఞానస్వరూపమైన పరమాత్మయందు సర్వజన సంఘంబులకును స్థానమైన సంసారమనే మంటపము గలదు. దాని స్వరూపమెట్టిదనిన నాకాశమనెడి నిర్మలమైన గాజు పెంకు పైకప్పుగా గల్గినట్టియు, మేరుపర్వతమే యాధారస్తంభముగాఁ గల్గినట్టియు, నందున్న యింద్రాదిలోకపాలకుల భార్యలే బొమ్మలుగాఁ గల్గినట్టియు, మూలలయందున్న భూతంబుల నెడి పుట్టలచే వ్యాప్తంబైన పర్వతంబులే మృత్పిండములుగాఁ గల్గినట్టియు, బహుపుత్రులు గల్గి వృద్ధులైన పులస్త్యపులహాదిబ్రహ్మల నెడి బ్రాహ్మణులకు నివాసస్థానమైనట్టియు, వాయుమార్గంబనఁగా నంతరిక్షంబనెడి గొప్ప వెదురు బొంగునందు విమానముల చే సంచరించుచున్న దేవసంఘంబులే కపోతాదిజంతువులుగాఁ గల్గినట్టియు, నాకాశమార్గంబునందిరుగుచున్న సిద్ధసంఘంబుల నెడి దోమల యొక్క ఘుంఘుమధ్వనులు గల్గినట్టియు, సురాసురుల నెడి కలహశీలుర గుదుష్టబాలకుల యొక్క వినాసార్థమైన కలహధ్వనిచే వ్యాప్తమైనట్టి సంసారమంటపమునందొకానొక మూలనున్న గర్భగృహమందు పర్వతమనెడి మృత్పిండము యొక్క ప్రాంతమందొక గ్రామము కలదు. అది శైలవహాదులచేఁ బ్రకాశించుచున్న యా గ్రామమునందు బహువేదశాస్త్రజ్ఞుఁడును, నిరోగియును, గోక్షీరవంతుండును, రాజభయము నెఱుఁగనివాఁడును, ధర్మాత్ముండును, నతిథిసత్కారపరుండునైన యొక బ్రాహ్మణుండు గలఁడు. అతఁడు విత్తము, వేషము, వయస్సు, విద్యలు, విభవము, వ్యాపారము, మొదల